ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

1-8-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 183 పేజీలు: 10+4 వెల: 6.50

అసెంబ్లీ ఎన్నికల్లోను మనదే విజయం: సోనియా

పూజా ఖేద్కర్‌పై యుపిఎస్‌సి వేటు

5లో

## వలంటీర్ వ్యవస్థ ఇక ప్రక్షాళన

### వేతనం రూ. 10 వేలకు పెంచే దిశలో చర్యలు

### స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రభుత్వం దృష్టి


**విజయవాడ, జులై31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వాలంటీర్ల వ్యవస్థను ప్రక్షాళను చేసే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. నూతన తరహాలో వాలంటీర్ల వ్యవస్థను తీసుకుని రావాలని సిఎం చంద్రబాబు అభిప్రాయపడుతున్నారు. ఈ వ్యవస్థను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని, వాలంటీర్లు వేతనాన్ని రూ.10వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంటామని చంద్రబాబు ఎన్నికల సమయంలో ప్రకటించారు.ఆ నిర్ణయాన్ని అమలు చేసే దిశలో ప్రభుత్వం చర్యలను ప్రారంభించింది.వాలంటీర్ల సేవలను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాలని చంద్రబాబు సర్కారు భావిస్తోంది. వాలంటీర్ల కెపాసిటీ బిల్డింగ్, స్కిల్ డెవలప్‌మెంట్ మీద ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. వాలంటీర్లలో పిజి చేసిన వాళ్లు 5 శాతం ఉండగా, డిగ్రీ చేసిన వాళ్లు 32 శాతం డిప్లొమా చేసిన వాళ్లు 2 శాతం ఇంటర్ పూర్తి చేసిన వాళ్లు 47 శాతం 10 వ తరగతి చదివిన వారు 13 శాతం ఉన్నట్టు గుర్తించారు. వయస్సుల వారీగా చూస్తే 20 నుంచి 25 మధ్యలో వయస్సు ఉన్నవారు 25శాతం 26 నుంచి 30 వయస్సు ఉన్నవారు 34 శాతం 31 నుంచి 35 ఏళ్ల మధ్య 28 శాతం మంది వాలంటీర్లు ఉన్నట్లు తెలిసింది. వాలంటీర్లకు స్కిల్ ట్రెనింగ్ ఇచ్చి సామర్థ్యాలను పెంచాలని కొత్త సర్కారు ప్రణాళికలను రచిస్తోంది. వాలంటీర్ల స్కిల్స్ పెంచి వీరి ద్వారానే >>2

## పారిశ్రామిక అభివృద్ధికి 5 పాలసీలు

### 4 ప్రాంతాల్లో కొత్త పారిశ్రామిక క్లస్టర్లు

### గత ప్రభుత్వ విధానాలతో పరిశ్రమలు తిరోగమనం

### ప్రోత్సాహకాలు పెంచే యోచన: సిఎం చంద్రబాబు



**విజయవాడ,జులై31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని పారిశ్రామీకరణ దిశలో బలపర్చేందుకు అయిదు నూతన పాలసీలకు రూపకల్పన చేస్తున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 4 ప్రాంత్రాలల్లో కొత్త ఇండస్ట్రీయల్ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.పరిశ్రమల శాఖపై సిఎం చంద్రనాయుడు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో గత పదేళ్లకాలంలో పెట్టుబడుల కోసం వివిధ సంస్థలతో ఒప్పందాలు చేసుకోన్నట్లు సమావేశంలో సిఎం చంద్రబాబు వెల్లడించారు.తెలుగుదేశం ప్రభుత్వం గతంలో అధికారంలో ఉన్న సమయంలో రూ.15లక్షల కోట్లు పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకున్నామన్నారు.తమ ప్రభుత్వం అనంతరం వచ్చిన ప్రభుత్వం అనుసరించి విధానాల కారణంగా పారిశ్రామికవేత్తలు వెనక్కి వెళ్లిపోయారన్నారు. పారిశ్రామిక వేత్తలను ఇబ్బందులు పెట్టడం,. రాజకీయ వేధింపులుకు గురి చేయడంతో చాలా కంపెనీలు పెట్టుబడుల ఒప్పందాలను రద్దు చేసుకున్నాయన్నారు. కొత్త కంపెనీలు కుడా రాలేదని సిఎం తెలిపారు. మళ్లీ పారిశ్రామిక వేత్తల్లో నమ్మకం కలిగించాల్సిన అవసరం ఉందన్నారు.పారిశ్రామిక అవసరాల కోసం తీసుకున్న భూములను కుడా ఇతర అవసరాలకు వినియోగించారని సిఎం చంద్రబాబుకు సమావేశంలో అధికారులు వివరించారు.

వివిధ ప్రాంతాల్లో పరిశ్రమల కోసం సేకరించిన భూముల్లో 1,382 ఎకరాలను ఇళ్ల స్థలాల కోసం అంటూ తీసుకున్నారన్నారు.పేదలకు ఇచ్చేందుకు అవసరమైన స్థలం సేకరించి ఇవ్వాల్సి ఉండగా, పరిశ్రమలకు ఇచ్చే స్థలాలు ఇచ్చారని వివరించారు. పరిశ్రమలకు ప్రోత్సాహకాల కోసం గత తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో 66శాతం ప్రోత్సాహకాలు ఇచ్చే అంశాన్ని పరిశీలిద్దామన్నారు.తద్వారా పెట్టుబడులకు ఆస్కారం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. 2014-19 కాలంలో 54 ఇండస్ట్రియల్ పార్కుల ద్వారా 14,125 ఎకరాలు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.2019-2024 మధ్య కేవలం 31 పార్కులు అందుబాటులోకి తెచ్చారన్నారు. ఇలాంటి పరిణామాలతో పారిశ్రామికవేత్తలు,పెట్టుబడిదారుల నమ్మకం కోల్పోయారని సిఎం అన్నారు. ఇప్పటికే పనులు ప్రారంభించిన ప్రాజెక్టులను వేగవంతం >>2

## రోడ్ల అభివృద్ధికి ప్రైవేటు భాగస్వామ్యం



### బిఒటి, పిపిపి పద్ధతిలో నిర్మాణానికి చర్యలు

### తొలుత రద్దీ అధికంగా ఉండే రోడ్ల అభివృద్ధి


### 12,592 కి.మీ మేర రోడ్ల పునరుద్ధరణ అవసరం: సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై31 ,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి అన్ని విధాలుగా చర్యలు చేట్టాలని నిర్ణయం తీసుకున్నామని సిఎం చంద్రబాబునాయుడుస్పష్టం చేసారు.ఈ దిశలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని తీసుకోవాలనుకుంటున్నామని, అంటే బివొటి , పిపిపి తదితర పద్ధతుల్లో రోడ్లు నిర్మించాలని భావిస్తున్నట్లు తెలిపారు. వాహన రద్దీ అధికంగా ఉన్న రాష్ట్ర రహదారుల విస్తరణ, పునరుద్ధరణపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య విధానంలో విస్తరించడంపై కసరత్తు చేస్తోందన్నారు. రహదారులు, భవనాల శాఖపై సిఎం చంద్రబాబు సమక్షంలో జరిగిన సమీక్షలో రాష్ట్ర రహదారుల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.

రాష్ట్రవ్యాప్తంగా 12,592 కి.మీ. మేర రాష్ట్ర రహదారులు ఉన్నాయి. వీటిలో ఏటా సగటున 2,500 కి.మీ మేర పునరుద్ధరణ చేయాలి. అంటే గత ఐదేళ్లలో కలిపి మొత్తం 12,592 కి.మీ, మేర పునరుద్ధరణ జరగాల్సి ఉంది. వైఎస్సార్సీ ప్రభుత్వం ఒక్క ఏడాది మాత్రమే 2,329 కి.మీ మేర పునరుద్ధరణ చేసి చేతులు దులిపేసుకుంది. ఇందుకు రూ.2 వేల కోట్ల బ్యాంకు రుణం తీసుకోగా దానిని చెల్లించేందుకు పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు రూపాయి చొప్పున రహదారి అభివృద్ధి సెస్ విధించింది. ఈ రూపంలో ఏటా రూ.600 కోట్ల చొప్పున 2021 నుంచి వాహనదారులపై భారం వేసింది. గత ప్రభుత్వంలా కాకుండా ఆయా రహదారులను క్రమం తప్పకుండా ఏటా రెన్యువల్ చేయాలని కూటమి ప్రభుత్వం >>2

## రాష్ట్రంలో తగ్గిన నిత్యావసరాల ధరలు

### - మంత్రి నాదెండ్ల మనోహర్



**విజయవాడ,జులై31,ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో తీసుకుని వచ్చేందుకు ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.బియ్యం, కందిపప్పు,స్టీమ్ బియ్యం ధరలను మరో దఫా తగ్గించాలని నిర్ణయించింది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక ప్రకటన చేసారు. బహిరంగ మార్కెట్లో కిలో కంది పప్పు రూ.160 ఉండగా, ఆ ధరను రూ.150కి తగ్గిస్తున్నట్లు మంత్రి స్పష్టం చేసారు.బియ్యం ధరను రూ.48 నుంచి రూ.47కి స్వల్పంగా తగ్గిస్తున్నట్లు తెలిపారు.తగ్గించిన ధరలను వెంటనే అమలులోకి వచ్చే విధంగా జిల్లాకలెక్టర్లు.జాయింట్ కలెక్టర్లు, >>2



బుధవారం పవన్ కల్యాణ్‌ను సన్మానిస్తున్న అటవీశాఖాధికారులు

## ఉపాధి హామీ పథకం పనిదినాలు పెంపు

### - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ, జులై31, ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధి పథకం పరిధిలో అదనపు పనిదినాలు అమలు చేసేందుకు కేంద్రం అంగీకరించిందని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిత్వశాఖలను నిర్వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదన మేరకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ లేబర్ బడ్జెట్‌ను 21.50 కోట్ల పనిదినాలకు పెంచడానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ అంగీకరించిందని తెలిపారు. పెరిగిన పని దినాలవల్ల ఉపాధి హామీ పథకంలో పనిచేసే 54 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరనుందని ఆయన చెప్పారు. లేబర్ మొదటి విడతగా 15 కోట్ల పని దినాలు మంజూరు చేయగా అవి జూన్ నెలాఖరుకే పూర్తయ్యినందున అదనపు పని దినాల కోసం ఈ ప్రతిపాదనలు పంపామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఢిల్లీలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ ప్రతిపాదనను అంగీకరించారని ఉపముఖ్యమంత్రి పవన్ తెలియజేస్తూ, ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా ఇప్పటి వరకు కూలీలకు చెల్లించాల్సిన బకాయిలను సత్వర విడుదలకు సమ్మతించారని ఉపముఖ్యమంత్రి పవన్ తెలిపారు. గ్రామీణాభివృద్ధిలో భాగంగా రోడ్లు అభివృద్ధికి ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు.పవన్ కల్యాణ్‌ను నేడు అటవీశాఖ అధికారుల సంఘం కలుసుకుంది. వారు ఆయనను ఘనంగా సత్కరించారు.

## ఓటాన్ బడ్జెట్‌ను ఆమోదించిన గవర్నర్

### వివిధ రంగాలకు రూ. 1.29 లక్షల కోట్ల పద్దు



**విజయవాడ, జులై31, ప్రభాతవార్తప్రతినిధి:** ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆమోదించారు. ఆ మేరకు రూ.1.29లక్షల కోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ గవర్నర్ ఆమోదం తెలిపారు. నాలుగు నెలల కాల పరమితితో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆర్డినెన్సు జారీ చేసారు.కొత్త ప్రభుత్వం వచ్చినందున పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టడానికి మరికొంత సమయం అవసరం అని గెజిట్‌లో పేర్కొన్నారు. ఆర్థికశాఖ,ఇతర శాఖలతో ఇంకా సమన్వయం చేసుకోవాల్సిన అవసరం ఉందని గెజిట్‌లో స్పష్టం చేసారు.40 విభాగాలకు సంబంధించి డిమాండ్లతో కూడిన బడ్జెట్ ఆర్డినెన్స్ జారీ చేసారు.మొత్తం 1.29లక్షల కోట్లు బడ్జెట్ ఆర్డినెన్సు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జారీ చేసారు.ఆర్థిక సంవత్సరంలో వరుసగా రెండు సార్లు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ఆర్డినెన్సు జారీ చేయడం విశేషం. 40 >>2

## కేబినెట్ భేటీ 7కు వాయిదా

**విజయవాడ, జులై31,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి మంత్రివర్గ సమావేశం ఆగస్టు7న నిర్వహించనున్నారు. మొదట ఈ సమావేశాన్ని ఈ నెల 2వ తేదీన నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.అయితే తప్పని పరిస్థితుల్లో వాయిదా వేసారు.అయితే రేపు పెన్షన్లు పంపిణీకి సిఎం చంద్రబాబు సత్యసాయి జిల్లాకు వెళ్తున్నారు. ఉదయం 11గంటలకు సిఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో ఈ సమావేశం జరుగుతుంది.ఈ సమావేశంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, కేంద్ర ఆర్థికప్రణాళికలో రూ.15 వేలకోట్లు నిధులకేటాయింపు, అమరావతి, పోలవరం, ఇసుక,మద్యం పాలసీలు ఇతరంశాలపై లోతుగాచర్చించి కీలక నిర్ణయాలుతీసుకునే అవకాశం ఉంది.మంత్రి మండలి సమావేశం దృష్ట్యా ఆయా శాఖలనుంచి కీలక సమాచార దస్త్రాలను పంపించాలని ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆదేశించినట్లు సమాచారం

## ఎటుచూసినా రోదనలే.. బాధితుల వేదనలే



### గుండె పగిలే గోడు.. బండల కింద పగిలిన గూడు..


### 200 దాటిన వయనాడ్ మృతులు

### మరో 225 మంది ఆచూకీ గల్లంతు

### సహాయక చర్యల్లో కేంద్ర, రాష్ట్ర బృందాలు

### త్రివిధ దళాల సిబ్బంది కూడా రంగంలోకి

**వయనాడు, జులై 31:** కొండచరియలు విరిగిపడిన వయనాడుజిల్లాలోని మూడు ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఒపక్క మరికొన్ని రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ హెచ్చరికలు ఉన్నప్పటికీ ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, వాయుసేన, ఆర్మీ, నావికాదళాలకు చెందిన సిబ్బంది రంగంలోకి దిగి సహాయక చర్యలను ముమ్మరంచేసారు. ఇప్పటివరకూ 190 మంది చనిపోయినట్లు ప్రభుత్వం అదికారికంగా ప్రకటించింది. మరో 225 మంది ఆచూకీ తెలియడంలేదని తేల్చింది. ఆర్మీ సిబ్బంది సహాయక చర్యల్లో ఇప్పటివరకూ వెయ్యి మందిని రక్షించి సురక్షిత స్థావరాలకు తరలించారని రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. 2018 వరదల తర్వాత ఇదే అత్యంత దారుణ మైన పరిస్థితి అని భారీ ప్రకృతి విలయం అని తేల్చి చెప్పింది. 2018 వరదల్లో >>2



## విజయనగరం జిల్లాలో హోంగార్డ్ ఘాతుకం

### ప్రేమికుల్ని బెదరించి ప్రియురాలిపై అత్యాచారం

### వన్ టౌన్ ఎస్ఐ నంటూ బెదరింపులు

### కేసు నమోదు చేసిన పోలీసులు

**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా) జులై 31 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండల పరిధిలో దారుణం జరిగింది.జిల్లాలోని బొండపల్లి పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న ఎం.సురేష్ ఒంటరిగా ఉన్న ప్రేమికులను బెదిరించి యువతిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన మంగళవారం మద్యాహ్నం జరగ్గా, సదరు బాధిత యువతి బుధవారం ఉదయం నెల్లిమర్ల పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు విజయనగరం డిఎస్‌పి ఆర్.గోవిందరావు దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాకు చెందిన ఓ యువతి (22) తన ప్రియుడితో కలిసి విజయనగరం రూరల్ మండల పరిధిలోని కొండకరకాం గ్రామ పొలిమేరల్లోనికి వెళ్లారు. గ్రామానికి దూరంగా జనసంచారం లేని ప్రాంతంలో వారు ఉండడాన్ని గమనించిన బొండపల్లి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న హోంగార్డు సురేష్ వారిని వెంబడించి దగ్గరకు వెళ్లి వారిని బెదిరించాడు. తాను విజయనగరం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐనని చెబుతూ వారిని బెంబేలెత్తి ంచినట్లు పోలీసులు తెలిపారు.ఆయన బెదిరింపులకు భయపడిన సదరు యువకుడు అక్కడి నుంచి వెళ్లిపోగా, ఆ యువతిని నమ్మించి తన >>2



శిథిలాలనుంచి మృతదేహాలను వెలికి తీస్తున్న దృశ్యం

# బాధితుల వేదనలే

>> ఆనాడు సుమారు 500 మందికిపైగా మృతిచెందారు. ఇప్పటికీ పలువురు బురదలోను, కూలిపడిన ఇళ్ల శిథిలాలకింద చిక్కుకుని ఉన్నట్లు తేలింది. విలయం జరిగిన రోజు బీకరకరణంగానూ, తీవ్రస్థాయి వాతావరణ ప్రతికూలతవల్ల నెమ్మదించినా బుధవారం ముమ్మరంగా గాలింపు చర్యలుచేపట్టారు. ఆదివేదంగా కేంద్ర మంత్రి కురియన్ దెబ్బతిన్న వాయనాడు జిల్లాలోని మూడు ప్రాంతాల్లోను పర్యటించారు. కూలిపోయిన ఇళ్లలో వివిధ రకాలుగా పడి ఉన్న మృతదేహాలు గాలింపు సిబ్బందిని వణికిస్తున్నాయి. ముండక్కై శివారు ప్రాంతంలో ఎక్కడ చూసినా ఇదే మృతదేహాల పరిస్థితి. ముండక్కయి, చూరల్‌మల, అట్టమల, నూల్‌పుజా ప్రాంతాల్లో ఇప్పటికీ దెబ్బతిన్న ప్రాంతాల్లోసహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో కొండచరియలు పడుతున్నట్లు అధికారులు చెపుతున్నారు. కూలిపోయిన చెట్లను తొలగిస్తూ పూర్తిగా శిథిలం అయిన గ్రామాల్లోని మృతదేహాలను వెలికితీసే పనిలో సిబ్బంది నిమగ్నం అయ్యారు. బాధితులు, మృతులు చనిపోవడానికి కారణం కొండచరియలు కూలిన సమయంలో ఎక్కువమంది గాఢనిద్రలో ఉన్నారు. అందువల్లనే ఎక్కువ మందిమరణానికి కారణం అయింది. చెట్లు కూలి పడ్డాయి. పెద్దపెద్ద బండరాళ్ళు కిందికి దొర్లుకుంటూ వచ్చి ఇళ్లపై పడినట్లు ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు. ఇదివరకెన్నడు నడిచే భారీ వరదలు సంభవించాయి. అనేక ఇళ్లల్లోనికి వరదనీరు చేరడం మరోవైపునుంచి చెట్టుకూలి ఇళ్లపై పడటం వంటి సంఘటనలతో అపారంగా మొత్తం స్మశానం మారిపోయింది. దైవమందిరాలు, మసీదులు అన్నీ కూడా నీటమునిగాయి. స్కూలుభవనం తీవ్రంగా దెబ్బతిన్నది.మొత్తం 45 సహాయక శిబిరాలు ఏర్పాటుచేసారు. వాయనాడులో ఉన్న శిబిరంలో 3069 మంది తలదాచుకుంటున్నారు. వాయనాడు, ఇడుక్కి, త్రిశూరు, పాలక్కాడ్, మాలప్పురం, కోజికోడ్, కన్నూరు, కాసర్‌గాడ్‌జిల్లాలకు ఒకమోస్తరునుంచి భారీ వర్షాలు కురుస్తాయని ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఉత్తర కేరళలోని నత్త హరితారణ్యాలతో అలరారే ఈ వాయనాడు జిల్లా ఇపుడు భారీ వర్షాలు వరదలకు అతలాకుతలం అయింది. మొత్తం 8.17 లక్షలమందికిపైగా ఉన్న ప్రజలకు ఇపుడు ఇళ్లులేక నిరాశ్రయులయ్యారు. దేశీయ గిరిజన కులాలకు చెందినప్రజలు ఎక్కువ ఉంటారు. తేయాకు, యాలకులు, రబ్బరుతోటల్లో పనిచేసే దినసర కూలీ కుటుంబాలు ఎక్కువమంది ఉంటారు. చూరల్‌మలలో జరిగిన కొండచరియలు విరిగిపడిన సంఘటనలో ఇపుడు సహాయక కార్యక్రమాలు మరింత ముమ్మరంచేసారు. బాధితులను కోజికోడ్, తలశ్శేరి ఆసుపత్రులకు తరలించారు. కేంద్రమంత్రి కురియన్‌తోపాటే రెవెన్యూ మంత్రి కె.రాజన్,మంత్రులు మహ్మద్ రియాస్, ఎకె శశీంద్రన్, వి అబ్దుల్‌రహిమాన్, కె.కృష్ణకుట్టి, జిఆర్ అనిల్, రామచంద్రన్ కదనప్పళ్లి, ఒఆర్ కెలు, ప్రత్యేక అధికారులు ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలకు మార్గనిర్దేశనంచేస్తున్నారు. ఈ మొత్తం పునరావాస సహాయక కార్యక్రమాలకు ప్రత్యేక అధికారిగా శిరం సాంబశివరావు నియమితులయ్యారు. చూరల్‌మల టెలిఫోన్ ఎక్ఛేంజి పరిధిలో నాలుగు కిలోమీటర్ల విద్యుత్ వైర్లు దెబ్బతిన్నట్లు అధికారులుప్రకటించారు. చూరల్‌మల, ముండక్కై ప్రాంతంలోప్రాథమిక అంచనాలకే మూడు కోట్ల విలువైన విద్యుత్‌వైర్లు దెబ్బతిన్నాయి. 3.5 కిలో మీటర్ల హైటెన్షన్ వైర్లు ఎనిమిది కిలోమీటర్లమేర లోటెన్షన్ వైర్లుదెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారు. వెయ్యి కుటుంబాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మెప్పాడి ప్రభుత్వ ఆసుపత్రికి మాత్రం అత్యవసర విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. పునరావాస శిబిరాల్లో ఇప్పటివరకూ 7093 మంది ఆశ్రయం పొందుతున్నారు. మొత్తం 1726 కుటుంబాలు దెబ్బతిన్నాయి.

# 5 పాలసీలు

>> చేయాలని సిఎం చంద్రబాబు అన్నారు. తద్వారా ఏడాది కాలంలో రూ.లక్షకోట్లు పెట్టుబడులకు సంబంధించిన ప్రాజెక్టులు పూర్తి చేసి 1,36,260 మందికి ఉపాధి కల్పించాలన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా మల్లవల్లి పారిశ్రామిక వాడలో భూములు రేట్లు తగ్గించి పెట్టుబడులకు ఊతం ఇవ్వాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. వైఎస్సార్సీ ప్రభుత్వం దీన్ని పూర్తిగా వివాదాల్లో నెట్టేసి నిర్వీర్యం చేసిందని సిఎం చంద్రబాబు అన్నారు.వచ్చే 100రోజుల్లో కొత్తగా 5 పాలసీలు తీసుకు రావాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. నూతన ఇండస్ట్రియల్ పాలసీ, ఎంఎస్ఎంఇ పాలసీ,ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎలక్ట్రానిక్ ఐటీ అండ్ క్లౌడ్ పాలసీ,టెక్స్‌టైల్ పాలసీలు తీసుకుని రావాలన్నారు.అత్యుత్తమ పాలసీల ద్వారా పెట్టుబడుల ఆకర్షణకు అనువైన వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్,గ్రీన్ ఎనర్జీ హబ్‌గా చేయాలనే లక్ష్యంతో పాలసీలు రూపొందించాలని అన్నారు.అదే విధంగా కొత్తగా నాలుగు పారిశ్రామిక కొత్తగా నాలుగు పారిశ్రామిక క్లస్టర్లపై ప్రతిపాదనలు సిద్ధంచేసి కేంద్ర అనుమతులు పొందాలన్నారు. కుప్పం,మూలపేట, చిలమత్తూరు,దొనకొండ లేదా పామూరులో కొత్త క్లస్టర్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ మేరకు ప్రక్రియ ప్రారంభించాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. ఆయా క్లస్టర్లలో ఎలక్ట్రానిక్స్, ఫార్మా, ఫుడ్ ప్రాసెసింగ్, హార్డ్‌వేర్ సంస్థల ఏర్పాటుకు కృషి చేయాలని సిఎం చంద్రబాబు అన్నారు. కృష్ణపట్టణం, నక్కపల్లి, ఒర్వకల్లు,కొప్పర్తి నోడ్స్ ప్రోగ్రెస్‌పై ముఖ్యమంత్రి చర్చించారు. నక్కపల్లిలో రూ.11,542 కోట్లతో ఏర్పాటు చేసే బల్క్ డ్రగ్ పార్క్,రూ.60వేల కోట్లతో ఏర్పాటు అయ్యే ఎన్‌టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్, ప్రస్తుతం పనులు జరుపుతున్న బీపీసీఎల్ ప్రాజెక్టుల స్థితిగతులపై అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్షించారు.

# హోంగార్డ్ ఘాతుకం

>> ద్విచక్ర వాహనం ఎక్కించుకుని నెల్లిమర్లలో దించుతానని చెప్పి నెల్లిమర్లలో దించకుండా నెల్లిమర్ల దాటుకుని రామతీర్థం రూట్‌లోని టొంపలపేట గ్రామ సమీపంలో తుప్పల్లోనికి తీసుకుని వెళ్లి అత్యాచారానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.అత్యాచారం తర్వాత తిరిగి సదరు బాధిత యువతిని నెల్లిమర్ల తీసుకుని వచ్చి ద్విచక్ర వాహనంలో దించేసి ఈ విషయాలు రహస్యంగా ఉంచాలని లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని మరో సారి హెచ్చరించాడు. దీంతో ఆమె తన స్వగ్రామానికి వెళ్లిపోయింది. బుధవారం ఉదయం ఈ సంఘటన వివరాలను తన ప్రియుడికి చెప్పడంతో వారిద్దరు కలిసి నెల్లిమర్ల పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న విజయనగరం డీఎస్పీ ఆర్.గోవిందరావుతో పాటు భోగాపురం రూరల్, దిశ పోలీస్ స్టేషన్ సిఐలు బివి వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు కేసు దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో నెల్లిమర్ల, పూసపాటిరేగ, డెంకాడ, దిశ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు బి.రామగణేష్, సన్యాసినాయుడు, శ్యామలాదేవి సహకరిస్తున్నారు. నిందితుడు సురేష్ స్వస్థలం నెల్లిమర్ల మండలం చంద్రంపేట గ్రామం.

**ఆ హోంగార్డును విధుల నుంచి శాశ్వతంగా తొలగిస్తాం: జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్**

మానభంగానికి పాల్పడిన హోంగార్డును విధుల నుంచి శాశ్వతంగా తొలగిస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ స్పష్టం చేశారు. నెల్లిమర్ల పీఎస్‌లో నమోదైన కేసుపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈమేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈకేసుకు సంబంధించి దర్యాప్తులో భాగంగా పోలీసు అధికారులు, క్లూస్ టీం సంఘటనా స్థలానికి వెళ్లి కొన్ని సాంకేతిక పరమైన ఆధారాలను సేకరించాయని తెలిపారు. ఈ కేసులో నిందితుడైన హోంగార్డును ఇప్పటికే అరెస్టు చేశామని, రిమాండుకు తరలిస్తున్నామని తెలిపారు. ఈ కేసును ప్రాధాన్యతాంశంగా తీసుకుని త్వరలోనే అభియోగ పత్రం దాఖలు చేయడంతో పాటు నిందితుడికి శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనైతిక చర్యలకు పాల్పడిన, బాధ్యతా రహితంగా వ్యవహరించినా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ వకుల్ జిందాల్ స్పష్టం చేశారు.

## ఆమోదించిన గవర్నర్

>> విభాగాలకు చెందిన డిమాండ్లు, గ్రాంట్లకు ఆమోదం వచ్చే విధంగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆర్డినెన్సు జీ.ఓ జారీ చేసింది.అన్న క్యాంటీన్ల నిర్వహణ, రోడ్ల మరమ్మతులు సహా కొన్ని అత్యవసర విభాగాలకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయనున్నారు. రోడ్ల మరమ్మత్తులకు రూ.1100 కోట్లు మేర ఖర్చు అవవుతుందని అధికారులు అంచనా వేసారు.ఆగస్టు 15 నుంచి అన్నా క్యాంటీన్లు ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుంది. కొన్ని కీలక పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్లకు నిధులు కేటాయించినట్లు సమాచారం.ఆర్థిక పరిస్థితిపై స్పష్టత వచ్చేందుకు మరో రెండు నెలల సమయం పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అందువలన సెప్టెంబరులో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం అభిప్రాయపడుతుంది.



మిజోరం గవర్నర్ హరిబాబు బుధవారం న్యూఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ దృశ్యం

# రాష్ట్రంలో ఒక్క రోజే 10వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ

**విజయవాడ.జులై31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 62 ఏళ్ళు నిండటతో బుధవారం ఒక్కరోజే 10వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు పదవి విరమణ చేసారు.గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులు పదవి విరమణ వయస్సును 60 నుంచి 62 కు పెంచింది.దీంతో జీవో రావడానికి రెండు,మూడు రోజుల్లో రిటైర్ అవుతారనుకున్న ఉద్యోగులకుమంచి ఊరట లభించింది.ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి జూన్ నెల వరకు లభించిన సమాచారాన్ని అనుసరించి 12వేల మంది రిటైర్ అయితే ఏకంగా జూలై నెలాఖరు అంటే నేడు 10వేల మంది రిటైరయ్యారు.వీరి సబ్ఆర్డినేట్ సిబ్బంది నుంచి రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులున్నారు. ఇక ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలు ఇతర ప్రభుత్వ విభాగాలు,కార్పొరేషన్‌ల్లో పదవి విరమణ వయస్సు 60గానే ఉంది.వారిలో అత్యధికంగా 2000 వరకు ఉద్యోగులు ఈ రోజు రిటైరైనట్లు సమాచారం.

# మైనింగ్‌లో దారుణాలు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జులై31,ప్రభాతవార్తప్రతినిధి:** మైనింగ్‌శాఖపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం అధికారులతో సమీక్షను నిర్వహించారు. ప్రతిరోజు ఆయా శాఖ అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఆయన ఇప్పటికే అధికారుల సమావేశంలో స్పష్టం చేసినట్లు ఒక్కోశాఖపై 40 నిమిషాలు దగ్గర దగ్గరగా సమీక్ష నిర్వహిస్తున్నారు.ఈ సమావేశాలో 20నిమిషాలకుపైగా అధికారుల సమాచారాన్ని తీసుకుంటున్నారు.ఈ రోజు పలు సమీక్షలో భాగంగా సీఎం చంద్రబాబు ఐదేళ్ళలో మైనింగ్ శాఖ కార్యకలపాలు,ఆదాయ వ్యవహారాలపై సమీక్షించారు.మైనింగ్ శాఖ ఆదాయం 2014-19 మధ్య 24 శాతం వృద్ధి సాధిస్తే, 2019-24 మధ్య 7శాతం మాత్రమే ఉందని అధికారులు నిర్ధారించారు.ఐదేళ్ళలో ఇసుక తవ్వకాల్లో ప్రైవేటు ఏజెన్సీతో ఒప్పందాలు, తద్వారా జరిగిన అక్రమాలు ,ప్రభుత్వానికి జరిగిన నష్టంపై సమీక్షలో ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది.

ఇసుక తవ్వకాల్లో ప్రైవేటు ఏజెన్సీలు ప్రభుత్వానికి రూ.1,025 కోట్లు చెల్లించలేదని అధికారులు తేల్చారు.దీనిపై కేసులు నమోదు చేసామని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. మైనింగ్ శాఖలో అస్తవ్యవస్త విధానాల వల్ల తలెత్తిన సమస్యలపై సీఎం చంద్రబాబు అధికారుల నుంచి వివరాలు తీసుకున్నారు.

# ఇక ప్రక్షాళన

>> మరిన్ని సేవలు ప్రజలకు అందించేలా ప్లాన్ చేస్తోంది. పరిమిత సంఖ్యతోనే వాలంటీర్ల వ్యవస్థ కొనసాగించాలని ఎన్డీఏ ప్రభుత్వ యోచిస్తున్నట్లు తెలుస్తోంది, వచ్చే క్యాబినెట్ సమావేశంలో దీనిపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రభుత్వ లెక్కల్లో 1,53,908 మంది వాలంటీర్లు ఉన్నటు తెలిసింది. ఈ ఏడాది మార్చి మే కాలంలో 1,09,192 మంది వాలంటీర్లు రాజీనామా/తొలగింపు జరిగింది. ప్రస్తుతమున్న వారితో నెలకు రూ.10 వేల గౌరవ వేతనం చెల్లించాలంటే ఎంత మేరకు ఖర్చు అవుతుందనే అంశంపై ప్రభుత్వం లెక్కలేస్తోంది. వాలంటీర్ల గౌరవ వేతనం నిమిత్తం ఏటా రూ.1848కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేసినట్లు సమాచారం. రాజకీయాల కతీతంగా ప్రతిభ ఆధారంగానే వాలంటీర్లను ఎంపిక చేయాలని చూస్తోంది.గతంలో ఉన్న వాలంటీర్లను వారి పనితీరుపై ఉన్న నివేదికల ఆధారంగా కొనసాగించాలనే దిశలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం.

THE GOVERNMENT OF BODOLAND
Results of 31/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 823094
2nd Prize Rs.7000/- 67870
3rd Prize Rs.3500/-
02162 05473 15557 32585 38644
40269 42027 43439 61950 72263
4th Prize Rs.200/-
0567 0947 1570 1694 5653
7777 8185 8936 9459 9581
5th Prize Rs.100/-
2362 2928 4311 4824 6006
6059 7737 7786 8944 9181
6th Prize Rs.50/-
0157 1283 3959 5596 7178 8532
0176 1342 4013 5643 7214 8577
0412 1464 4022 5663 7300 8802
0476 1530 4140 5743 7485 8819
0483 1603 4173 5957 7564 8848
0503 2165 4236 5965 7637 8885
0515 2224 4307 5968 7734 9006
0516 2385 4386 6139 7770 9134
0589 2906 4426 6488 7912 9475
0591 2950 4643 6532 7947 9521
0611 3126 4655 6584 7953 9567
0741 3391 4660 6670 8017 9644
0876 3460 4796 6693 8233 9670
0894 3513 4932 6736 8294 9672
0981 3582 5125 6796 8414 9695
1052 3588 5274 6800 8469
1131 3642 5321 6988 8523

KUIL SERIES Dr No:5
1st Prize Rs.100000/- 080665
2nd Prize Rs.7000/- 96240
3rd Prize Rs.3500/-
08080 16971 37110 50662 67564
71475 75347 76616 84932 85089
4th Prize Rs.200/-
0393 1230 1923 2648 5774
6684 8073 8116 9088 9235
5th Prize Rs.100/-
0025 3237 3825 4804 6496
6646 6796 6829 7201 9132
6th Prize Rs.50/-
0303 2244 3358 5304 7243 8599
0512 2314 3493 5376 7265 8608
0534 2438 3632 5507 7370 8618
0619 2526 3695 5529 7442 8651
0844 2684 3738 5544 7478 8677
0954 2740 4039 5628 7536 8773
1063 2754 4636 5700 7591 9044
1070 2781 4682 5811 7623 9107
1224 2784 4729 5918 7716 9391
1352 3033 4883 5938 8039 9450
1445 3072 4908 6477 8078 9454
1604 3094 4958 6591 8185 9525
1609 3131 5003 6725 8347 9691
1799 3167 5035 6915 8498 9927
1960 3177 5069 6937 8508 9948
2091 3241 5145 7069 8556
2124 3257 5228 7188 8596

ROSA SERIES Dr No:5
1st Prize Rs.100000/- 483422
2nd Prize Rs.7000/- 32757
3rd Prize Rs.3500/-
14489 34079 56152 57971 58306
59885 61655 72910 76636 95270
4th Prize Rs.200/-
0934 1432 1492 2732 3009
5431 6648 7083 8209 8294
5th Prize Rs.100/-
1534 1685 3275 3393 4264
4703 6302 7094 7159 7595
6th Prize Rs.50/-
0208 1538 3640 4926 7291 8720
0378 1576 3672 5254 7469 8797
0459 1788 3681 5494 7535 8906
0547 1945 3966 5773 7577 9198
0620 2025 4054 5835 7660 9324
0688 2355 4188 5878 7880 9327
0708 2375 4194 5986 7915 9521
0743 2455 4272 6104 7994 9658
0983 2954 4318 6201 8106 9694
0998 2968 4327 6335 8182 9742
1017 2995 4549 6365 8271 9795
1037 3035 4573 6509 8410 9827
1127 3251 4625 6813 8491 9854
1186 3270 4701 6866 8561 9877
1255 3392 4793 6978 8573 9881
1368 3447 4815 7088 8631
1448 3503 4890 7178 8638

DEAR SERIES Dr No:5
1st Prize Rs.100000/- 772616
2nd Prize Rs.7000/- 47093
3rd Prize Rs.3500/-
00096 12872 23493 30963 57558
58563 63787 74426 88378 90757
4th Prize Rs.200/-
1223 1808 1847 2901 3441
6768 8689 9158 9683 9798
5th Prize Rs.100/-
0653 2239 3671 3944 4529
6246 6819 6903 7154 7956
6th Prize Rs.50/-
0010 1792 3491 5047 6442 8050
0042 1814 3542 5055 6559 8085
0129 2079 3585 5109 7027 8227
0720 2095 3653 5170 7066 8311
0845 2157 3679 5196 7189 8354
0862 2163 3684 5280 7210 8672
1014 2228 3692 5324 7219 8676
1146 2398 3799 5388 7397 8761
1200 2407 3876 5432 7530 8849
1201 2769 3896 5485 7586 9031
1249 2856 3898 5580 7598 9076
1263 2918 4377 5598 7697 9175
1306 3030 4481 5905 7773 9180
1500 3243 4718 5980 7832 9301
1518 3303 4821 6049 7984 9666
1582 3317 4896 6328 7995
1678 3435 4908 6393 8046

THANGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 562340
2nd Prize Rs.7000/- 41903
3rd Prize Rs.3500/-
09475 13713 22600 32018 34452
38414 39302 61710 89187 98491
4th Prize Rs.200/-
0410 1246 1318 1412 1882
2402 4090 4556 8477 8795
5th Prize Rs.100/-
0267 0321 2225 4124 4663
5090 7142 8094 8662 9078

NALLANERAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 172918
2nd Prize Rs.7000/- 63358
3rd Prize Rs.3500/-
05856 06927 33264 38965 40089
43399 47526 79325 88353 98060
4th Prize Rs.200/-
0138 1664 2914 3751 3764
5000 5795 8271 8677 9556
5th Prize Rs.100/-
2377 3509 3777 4401 4899
7302 7577 8280 8654 9568

THE GOVERNMENT OF BODOLAND
Results of 31/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:5
1st Prize Rs.100000/- 975130
2nd Prize Rs.7000/- 32199
3rd Prize Rs.3500/-
00644 20520 24456 56998 57873
59378 60869 70851 80452 89332
4th Prize Rs.200/-
0710 1502 3273 6099 6356
7051 8278 9269 9445 9640
5th Prize Rs.100/-
0246 0494 0816 1550 2653
2994 5129 5140 5919 6901
6th Prize Rs.50/-
0122 1805 3618 4826 6296 8364
0163 1885 3838 5011 6372 8531
0410 1930 3954 5164 6739 8566
0553 2054 3982 5363 6766 8598
0640 2060 4104 5553 6923 8805
0735 2090 4113 5567 6941 8899
0833 2144 4143 5568 6999 9046
0892 2248 4242 5646 7075 9107
0901 2537 4248 5670 7089 9213
0943 2545 4290 5677 7288 9292
1092 2656 4328 5823 7386 9326
1290 2760 4382 5853 7395 9597
1328 3062 4420 5872 7565 9722
1415 3090 4471 5881 7694 9769
1476 3165 4496 5888 7933 9772
1653 3327 4684 5948 8062
1801 3458 4743 6210 8289

VISHNU SERIES Dr No:5
1st Prize Rs.100000/- 246219
2nd Prize Rs.7000/- 71755
3rd Prize Rs.3500/-
08842 36189 39275 43534 56979
66759 79688 83485 87279 90963
4th Prize Rs.200/-
1213 1232 3129 3286 4579
5707 7227 7520 9181 9759
5th Prize Rs.100/-
0962 2323 2744 4234 4326
5975 7197 7423 8451 9869
6th Prize Rs.50/-
0074 1554 3945 5549 6812 8222
0174 1565 4063 5669 6877 8641
0477 1799 4111 5681 6897 8673
0495 1888 4127 5734 6926 8870
0620 2117 4140 5912 7247 9029
0657 2125 4322 6005 7252 9261
0678 2306 4447 6079 7290 9277
0720 2500 4480 6167 7314 9541
0736 2504 4545 6220 7315 9549
0774 2587 4684 6266 7341 9556
0886 2975 4783 6272 7460 9618
0972 2978 4822 6293 7579 9638
1009 3134 4865 6334 7641 9761
1065 3171 4878 6469 7674 9812
1124 3672 5240 6488 7854 9905
1253 3847 5390 6513 8054
1354 3888 5431 6803 8059

SWARNALAXMI SERIES Dr No:5
1st Prize Rs.100000/- 169603
2nd Prize Rs.7000/- 93546
3rd Prize Rs.3500/-
14269 25118 25328 25553 36876
47362 58302 69177 71699 82819
4th Prize Rs.200/-
2062 2928 3398 4275 5758
6253 6615 6988 8244 9758
5th Prize Rs.100/-
1723 3290 4274 5587 6704
8114 8685 8894 8965 9238
6th Prize Rs.50/-
0048 1768 2775 4458 6242 8047
0174 1773 2803 4613 6279 8191
0323 1814 2867 4946 6330 8421
0374 1930 2968 5007 6382 8440
0418 1957 3049 5029 6418 8452
0450 1998 3107 5095 6502 8637
0643 2122 3176 5105 6554 8874
0687 2142 3185 5219 6579 8987
0708 2243 3194 5244 6680 9182
0710 2268 3218 5260 6685 9438
0725 2271 3234 5262 6820 9557
0795 2336 3749 5335 6925 9784
0881 2517 3920 5432 6950 9864
1415 2543 3957 5490 7466 9928
1493 2553 4092 5540 7637 9930
1579 2719 4215 5835 7786
1736 2760 4251 6019 7842

LION SERIES Dr No:5
1st Prize Rs.100000/- 292570
2nd Prize Rs.7000/- 81383
3rd Prize Rs.3500/-
13176 13930 24126 24610 35492
46321 57371 57851 68583 79697
4th Prize Rs.200/-
1934 3369 3636 4881 5461
5977 7581 8051 9727 9964
5th Prize Rs.100/-
2471 2820 5685 5687 5704
7026 7286 8540 9407 9662
6th Prize Rs.50/-
0167 2420 4187 5787 6749 8248
0408 2566 4194 5856 6838 8312
0451 2617 4202 5888 7034 8402
0603 2771 4470 5966 7308 8548
0835 2794 4495 6075 7386 8641
1331 2889 4675 6134 7450 8710
1394 2967 4685 6136 7488 9025
1473 3008 4777 6172 7571 9045
1522 3081 4785 6293 7599 9191
1553 3396 4827 6388 7749 9208
1556 3464 5064 6391 7791 9241
1688 3539 5082 6393 7903 9335
2064 3698 5084 6423 8022 9465
2157 3716 5340 6625 8061 9934
2222 3941 5444 6628 8094 9982
2307 4025 5485 6664 8108
2331 4082 5713 6686 8113

6th Prize Rs.50/-
0039 1437 2581 5602 7268 8919
0102 1453 2745 5784 7281 8975
0170 1556 2864 5913 7486 8982
0294 1580 3041 6025 7620 8985
0407 1703 3070 6162 7660 9211
0454 1716 3312 6220 7876 9215
0505 1754 3619 6232 7967 9223
0618 1798 3636 6424 7983 9335
0711 1861 3691 6751 8047 9387
0746 1913 4196 6892 8086 9523
0756 1990 4971 6909 8309 9560
0910 2056 5013 6923 8316 9673
1071 2084 5111 6925 8342 9678
1100 2354 5191 7028 8584 9737
1209 2371 5319 7083 8608 9901
1243 2534 5426 7225 8816
1435 2556 5454 7234 8880

6th Prize Rs.50/-
0057 2017 3657 5245 7194 8358
0165 2039 3769 5504 7364 8710
0232 2051 3803 5688 7369 8717
0482 2062 3882 5769 7372 8754
0522 2089 3895 5866 7384 8772
0668 2160 3946 5869 7470 8860
0803 2305 4082 6061 7515 9262
0920 2457 4390 6180 7590 9271
1110 2513 4435 6356 7605 9296
1326 2561 4530 6501 7798 9320
1343 2616 4565 6618 8065 9392
1501 2719 4876 6746 8068 9535
1634 2892 4878 6788 8124 9717
1953 3411 4898 6833 8181 9783
1955 3515 5031 6838 8278 9832
1980 3537 5140 6994 8288
1985 3580 5172 7033 8309

# ప్రైవేటు భాగస్వామ్యం

>> భావిస్తోంది.ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ గతంలో ఆర్అండ్‌బీ ముఖ్య కార్యదర్శిగా ఉన్నప్పుడు ఆయన నేతృత్వంలో రహదారుల అభివృద్ధికి ఓ నివేదిక రూపొందించారు. గనులు, రవాణాశాఖల ద్వారా ప్రభుత్వానికి వచ్చే రాబడిలో చెరో 10 శాతం చొప్పున రహదారుల అభివృద్ధికి కేటాయించాలని సూచించారు. అలాగైతే అన్ని రహదారులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయొచ్చని 2018-19 లో నివేదిక రూపొందించారు. ఇప్పుడీ నివేదిక అంశాన్ని కూడా త్వరలో సిఎం వద్ద జరిగే సమావేశంలో ప్రస్తావించే అవకాశం ఉందని తెలుస్తోంది. సిఎం చంద్రబాబు ఆదేశాలను అనుసరించి అధికారులు వీటిపై పలు ప్రతిపాదనలు సిద్ధంచేస్తున్నారు. ముఖ్యంగా వాహన రద్దీ ఎక్కువగా ఉన్న రోడ్లను ఎంపికచేసి, వాటిని 7-10 మీటర్ల మేర విస్తరించేందుకు ప్రతిపాదిస్తున్నారు. టెండర్లు పిలిచి, గుత్తేదారులకు ఆయా రహదారుల విస్తరణతోపాటు కొంతకాలం నిర్వహణ కూడా అప్పగించనున్నారు. ఇందుకయ్యే వ్యయాన్ని గుత్తేదారు టోల్ రూపంలో వసూలు చేసుకునేందుకు వీలుకల్పించే అవకాశాలను పరిశీలిస్తున్నారు. ఒక వేళ విస్తరణకు అయ్యే వ్యయం మేరకు టోల్ వచ్చే అవకాశం లేకపోతే ఆ మిగిలిన మొత్తాన్ని వయబులిటీగ్యాప్ ఫండ్ రూపంలో ప్రభుత్వం సర్దుబాటు చేసేలా చూడాలని భావిస్తున్నారు. రాష్ట్ర రాహదారుల్లో కొన్నింటి పునరుద్ధరణకు కూడా పిపిపి విధానం అమలుచేస్తే ఎలాఉంటుందనేది పరిశీలిస్తున్నారు. జాతీయ అనుసంధాన రహదారులు, ప్రధాన పట్టణాలు,నగరాలకు మధ్య రహదారుల విషయంలోను ప్రభుత్వం చర్యలు చేపట్టింది

**దళితులకు ఆర్థిక భద్రత కల్పించే కార్యక్రమాలు చేపట్టండి**

ఆర్థికంగా అత్యంత వెనుకబాటులో ఉండే దళిత వర్గాలకు ఆర్థిక భద్రత కల్పించే కార్యక్రమాలు రూపొందించాలని అధికారులకు సిఎం చంద్రబాబు నాయుడు సూచించారు. సోషల్ వెల్ఫేర్ శాఖపై ముఖ్యమంత్రి సచివాలయంలో రివ్యూ చేశారు. ఈ సందర్భంగా శాఖ పనితీరు, వివిధ పథకాల అమలుపై అడిగి తెలుసుకున్నారు. 2014 నుంచి 2019 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి, సివిల్ సర్వీస్ శిక్షణ కోసం ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం, బెస్ట్ అవెయిలబుల్ స్కూల్స్, చంద్రన్న పెళ్లికానుక వంటి పథకాల ద్వారా వేల కుటుంబాలకు లబ్ధి చేకూరిందని అయితే తరువాత వచ్చిన వైఎస్సార్సీ ప్రభుత్వం ఈ పథకాలను నీరుగార్చిందని సిఎం అన్నారు. బడుగు, బలహీన వర్గాలను ఆర్థికంగా నిలబెట్టేందుకు ఉపయోగపడే వారిని పేదరికం నుంచి బయటపడేసే పథకాలను రద్దు చేయడం వల్ల ఆ వర్గానికి తీరని నష్టం జరిగిందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సోషల్ వెల్ఫేర్ శాఖకు కేటాయించిన నిధుల్లో 83 శాతం ఖర్చు చేస్తే వైఎస్సార్సీ ప్రభుత్వంలో కేవలం 67 శాతం మాత్రమే నిధులు ఖర్చు చేశారని అధికారులు వివరించారు. రోజువారీ కష్టంపై బతికే, అత్యంత పేదరికంతో ఉండే ఈ వర్గానికి మళ్లీ ఊతంగా నిలవాల్సిన అవసరం ఉందని వారిని పేదరికం నుంచి బయల పడేసేందుకు అవసరమైన కార్యక్రమాలు రూపొందించాలని సిఎం అన్నారు. విద్య, ఉపాధి అవకాశాల ద్వారా వారి జీవితాల్లో మార్పులు తేవచ్చని సిఎం అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, అధికారులు పాల్గొన్నారు.

**ఇన్నర్‌రింగ్ రోడ్డు ప్రతిపాదనను పరిశీలిస్తున్న ప్రభుత్వం**

ఎపి రాజధాని అమరావతిపై దృష్టి సారించిన ప్రభుత్వం తాజాగా మరో కీలక ప్రతిపాదనలను పరిశీలిస్తోంది.ఆ దిశలో సిఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా అధికార యంత్రాంగం నగరానికి శోభను తీసుకుని వచ్చే రీతిలో ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం అంశంపై దృష్టి సారించింది. విజయవాడ తూర్పు బైపాస్‌కి ఎడంగా, కనీసం 20 కిలో మీటర్లు దూరం నుంచి ఇన్నర్ రింగ్ రోడ్డు వెళ్లే విధంగా ఎలైన్‌మెంట్ సిద్ధం చేయనుంది.ఇందుకు సంబంధించి భూసేకరణ విధానంలోను మార్పుల దిశగా యోచన చేస్తోంది.టిడిపి 2014-19 మధ్య అధికారంలో ఉన్న సమయంలో సుమారు 180 కిలో మీటర్లు అమరావతి రింగ్‌రోడ్డుతో పాటు సుమారు 97.5కిలో మీటర్లు పొడవైన ఇన్నర్‌రింగు రోడ్డు ప్రతిపాదనలు సిద్ధం చేసారు.అమరావతి, విజయవాడ చుట్టూ,తాడేపల్లి.,మంగళగిరిలతో పాటు,ఉమ్మడి కృష్ణా.గుంటూరు జిల్లాల పరిధిలోని పలు గ్రామాలు ఐఆర్‌ఆర్‌ఆర్ లోపలికి వచ్చేలా ప్లాన్స్ సిద్ధం చేసారు.తరువాత ఈ అంశాలకు అనంతరం వచ్చిన ప్రభుత్వం బ్రేక్ వేసింది.కొత్త ప్రభుత్వం తిరిగి ఐఆర్ఆర్‌పై దృష్టి పెట్టింది.

# నిత్యావసరాల ధరలు

>> ఆర్డీవోలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

స్థానికం ఉండే మిల్లర్లు, హాల్‌సెల్, రిటైల్ వ్యాపారులను సమన్వయం చేసుకుని ధరలను నియంత్రించే దిశలో చర్యలు చేపట్టాలన్నారు.ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యావసర వస్తువులను తగ్గించడం ఇది రెండవ పర్యాయం.ప్రస్తుతం బియ్యం,కందిపప్పు ధరలను అదుపులో చేసిన ప్రభుత్వం ఉల్లి, టమోటో,మంచినూనె చింతపండు ధరలను తగ్గించి విక్రయించే దిశలో చర్యలు తీసుకుంటుంది. ప్రజలు నిత్యావసర వస్తువుల కొనుగోలుకు ఇబ్బంది పడకుండా,వారికి ఆర్థిక భారం తగ్గించే దిశలో కార్యచరణ చేపట్టింది.

## వారం - వర్జ్యం

తేది : 01-08-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
ద్వాదశి మ.3.29
మృగశిర ఉ.10.23
వర్జ్యం రా.6.59-8.38
దు.ఉ.10.12-11.04,
2) మ.3.22-4.14
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** ఆరోగ్యం పట్ల మెలకువ చాలా అవసరం. మాటల చాతుర్యంతో వ్యవహరించి పనులు పూర్తి చేస్తారు.

**వృషభం :** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుండును.దీర్ఘకాలిక సమస్యలు కొంతవరకు తీరుతాయి.

**మిథునం:** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది

**కర్కాటకం :** సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

**సింహం :** జీవిత భాగస్వామి నుండి సహాయ సహకారాలు అందిస్తారు. తండ్రి నుండి ఆస్తి లాభం పొందుతారు.

**కన్య :** సన్నిహితుల నుండి ఆహ్వానాలు అందుతాయి. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**తుల :** చాకచక్యంగా మాట్లాడి ముందుకు సాగుతారు. చేపట్టిన పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. పెట్టుబడులకుతగిన లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** ఆర్థిక వ్యవహారాలలో లాభాలు పొందుతారు. నూతన పనులకు శ్రీకారం చుడతారు.

**మకరం:** రుణాలు తీరి ఊరట చెందుతారు. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కుంభం :** వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి చెందుతారు. ఉద్యోగాలలో ఇంక్రిమెంట్లు పొందుతారు.

**మీనం :** రాజకీయ, కళారంగాల వారికి యోగదాయకం వుంటాయి. బాకీలు వసూలవుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మచిలీపట్నం బీచ్‌కి జాతీయ స్థాయి గుర్తింపు

## గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర


మంగినపూడి బీచ్‌ను పరిశీలిస్తున్న గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,జూలై31,ప్రభాతవార్త ప్రతినిధి:** మచిలీపట్టణం(బందరు)కు మణిహారంలా నిలిచే మంగినపూడి తీరాన్ని దేశంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు పోటీగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ అథారిటీ ప్రతినిధి కిరణ్ తో కలిసి మంగినపూడి బీచ్ సందర్శించారు. వసతులు, రక్షణ చర్యలు గురించి పర్యాటకులను అడిగి తెలుసుకున్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బీచ్‌లో అనేక అభివృద్ధి పనులు చేయకపోగా ఉన్న వసతుల్ని కూడా నాశనం చేశారు. మట్టి అమ్ముకుని బీచ్ పరిసరాలను నాశనం చేశారు. తీర ప్రాంతంలో విధ్వంసం సృష్టించారు. కూటమి అధికారంలోకి వచ్చాక మంగినపూడి బీచ్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నాం అన్నారు. త్వరలోనే ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో బీచ్ పరిసరాల్లో సదుపాయాలు కల్పిస్తాం అన్నారు. అవసరమైన మేరకు హోటల్స్, రెస్టారెంట్స్, బీచ్ డెవలప్మెంట్ కార్యక్రమాలకు శ్రీకారం వడతాం, భద్రతతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.ఐదేళ్ల జగన్ పాలనలో పర్యాటకాన్ని పడకేయించారు.అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ అథారిటీతో కలిసి వసతులు కల్పిస్తాం దేశంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు పోటీగా మంగినపూడి బీచ్ అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.



# భక్తుల సౌకర్యార్థం డిజిటల్ సదుపాయం, పొదుపునకు సోలార్ విధానం

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో సమూల మార్పులు - శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,జూలై 31 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలో వెలసిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాబోవు రోజుల్లో భక్తుల సౌకర్యార్థం డిజిటల్ టిక్కెట్లు కొనుగోలుతో పాటు ఆన్ లైన్ సదుపాయం కల్పిస్తున్నామని అలాగే దేవస్థానానికి విద్యుత్ బిల్లు తడిసిమోపెడంత వస్తుందని పొదుపు దృష్ట్యా సోలార్ సిస్టంను అమలుకు చర్యలు తీసుకుంటున్నామని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఆలయ పరిపాలనా భవనంలో అధికారులతో సమీక్షించారు. వివిధ అంశాలకు సంబంధించి అభివృద్ధికి సంబంధించి సమీక్షించారు. మాస్టర్ ప్లాన్ అమలుకు సంబంధించిన అవరోధాలను అమలుకు సంబంధించిన అంశాలను ఇంజనీరింగ్ విభాగం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.దేశ విదేశాల్లో శ్రీకాళహస్తీశ్వరుని ప్రాశస్త్యం మెరుగుపడేలా అధికారులసిబ్బంది పని చేయాలని సూచించారు. ఇక్కడ పని చేసే వారిలో భక్తి భావం ఉండాలి తప్ప వ్యాపారధోరణి ఉండరాదన్నారు. భక్తుల్ని భగవంతునిలాగా చూసినపుడు ఆయనే మనకు సకల సంపదల వరాలిస్తాడని గుర్తించాలన్నారు. శ్రీకాళహస్తీ శ్వరుడు భోళాశంకరుడు మొక్కినిల్లిన వారికి వరాలిచ్చే దేవుడని గుర్తించుకోవాలని సునిశితంగా హెచ్చరించారు. శ్రీకాళహస్తీశ్వ రాలయానికి సంబంధించి కొందరు భక్తుల్ని మోసం చేస్తున్నట్లు ఆరోపణలు వెలుగు చూస్తున్నాయి. అయితే ఈ మోసాలను అరికట్టడానికి దేవస్థానం డిజిటల్ విధానాన్ని అమలు పరచుటకు నివేదికలు రూపొందిస్తున్నట్లు వివరించారు. టిక్కెట్లను కూడా డిజిటల్ విధానంలో అమలుకు సూచించామన్నారు. రేణిగుంట విమానాశ్రయం లోనే భక్తులు సేవా,పూజా టిక్కెట్లు కొనుగోలు చేసుకునేందుకు 'ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటుకు' చర్యలు తీసుకుంటున్నామని సుధీర్‌రెడ్డి వివరించారు. విమానం దిగుతూనే సేవల టిక్కెట్లు కొనుగోలు చేసి నేరుగా దేవస్థానంకు వచ్చి పూజలు జరుపుకునే విధంగా సమాచారాన్ని కల్పిస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం శ్రీకాళహస్తీశ్వ రాలయంలో రోజుకు రాహుకేతుదోష నివారణ పూజలు 5 నుంచి 10 వేల లోపల జరుగుతున్నాయని వాటిని 50వేలకు పెంచుటకు అవసరమైన వేదికను రూపొందిస్తున్నట్లు తెలిపారు.

# ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిసిన సుగాలీ ప్రీతి తల్లి పార్వతి


ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు తమ సమస్యను వివరిస్తున్న సుగాలీ ప్రీతి తల్లి పార్వతి కుటుంబసభ్యులు

**విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించి సుగాలీ ప్రీతిపై అత్యాచారం. దారుణ హత్య ఘటనల్లో తమకు న్యాయం జరుగలేదని ఆమె తల్లి పార్వతి ఆవేదన వ్యక్తం చేసింది.సీబీఐ ఎంక్వరీ జీవోకే పరిమితమైనట్లు తెలిపింది.పార్వతి ఈ విషయంపై ఉప ముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్‌ని కలిసి వినతి పత్రం అందించారు. తమ అమ్మాయి సుగాలీ ప్రీతిపై అఘాయిత్యానికి పాల్పడి హత్య చేసిన కేసును సీబీఐకి అప్పగిస్తూ గత ప్రభుత్వం జీవో ఇచ్చింది. అయితే సీబిఐ వరకూ కేసు వెళ్లలేదు అని సుగాలీ ప్రీతి పార్వతి కన్నీటి పర్యంతమవుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి వినతి పత్రం అందించారు.మంగళగిరిలో పవన్ కళ్యాణ్ ని తన కుటుంబంతో కలసి వినతి పత్రం ఇచ్చి ఆవేదన వ్యక్తం చేశారు. తమ బిడ్డకు జరిగిన అన్యాయం మరే ఆడ బిడ్డకు జరగకుండా చూడాలని కోరారు. సీబీఐ దర్యాప్తు ప్రారంభించేలా చర్యలు, తీసుకోవాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసినా స్పందన రాలేదన్నారు. ఈ కేసు విషయంలో తమకు న్యాయం చేయాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందిస్తూ సుగాలీ ప్రీతి కేసు విషయంలో ఆమె తల్లి పార్వతి పోరాటానికి అండగా నిలుస్తానని స్పష్టం చేసారు. ఈ విషయంపై పోలీసు అధికారులతో మాట్లాడతానని తెలిపారు. ఈ కేసుపై తన అవగాహన ఉందన్నారు, గత ప్రభుత్వ చిత్తశుద్ధిలోపానికి సుగాలీ ప్రీతి ఉదాంతం ఉదాహరణ అన్నారు.ఈ కేసును తాను చాలా సీరియస్ తీసుకుంటానన్నారు.తప్పకుండా సుగాలీ ప్రీతి కుటుంబానికి న్యాయం చేస్తానని ఆమె తల్లికి పవన్ తెలిపారు.

# నందిగాం గురుకులంలో విద్యార్థిని ఆత్మహత్య

**శ్రీకాకుళం, జూలై 31 ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా నందిగాం అంబేడ్కర్ గురుకులంలో ఇంటర్ విద్యార్థిని ఉరి వేసుకుని బుధవారం ఆత్మహత్యకు పాల్పడింది. కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం సీఈసీ చదువుతున్న అక్షిత (16) అనే విద్యార్థిని వసతి గృహం కిటికీకి చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది ఆమెది కొత్తూరు మండ లం పారాపురం కొత్తూరు సమీపంలో మహా సింగి గ్రామం కాగా వసతి గృహం మరుగు దొడ్ల సమీపంలో ఆత్మహత్య చేసుకుంది. వెం టనే పోలీసులకు సమాచారం అందించగా పోలీ సులు వచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇంటర్నేషనల్ స్టూడెంట్ సెల్ డైరెక్టర్‌గా పద్మావతి

## - ఉమెన్స్ స్టడీస్ డైరెక్టర్‌గా పద్మజ - కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌గా శివప్రసాదరావు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై 31,ప్రభాతవార్త :** వరి ్సటీలోని ఇంటర్నేషనల్ స్టూడెంట్ సెల్ (ఐఎస్‌సి) నూతన ఇన్‌చార్జ్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ పి.పదా ్మవతి (జువాలజీ), ఉమెన్స్ స్టడీస్ సెంటర్ ఇన్‌చార్జ్ డైరెక్టర్‌గా డాక్టర్ ఈ.వి.పద్మజ(హిస్టరీ)లు నియమితు లయ్యారు.ఈ మేరకు బుధవారం ఇన్‌చార్జ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె.గంగాధరరావు నియామక ఉత్తర్వులు అందజేశారు. అలాగే కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (సిఈ) గా ఆలపాటి శివప్రసాద ్రావును నియమించారు. తమపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించిన విసి ప్రొఫెసర్ గంగాధరరావుకు, రెక్టార్ ప్రొఫెసర్ కె. రత్న శీలామణి లకు ధన్యవాదాలు తెలిపారు. యూనివరి ్సటీ అభివృద్ధికి కృషిచేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో నూతన రైలు మార్గాలకు తుది భూ సేకరణ సర్వే

## - రైల్వే బోర్డుకు ప్రతిపాదనలు..


రైలు మార్గాల ఇమేజ్

**గుంతకల్లు రైల్వే, జులై 31 ప్రభాతవార్త** విభజిత తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ వివిధ ప్రాంతాలను కలుపుతూ నూతన రైలు మార్గాలను నిర్మించేందుకు శ్రీకారం చుట్టింది.

**పురోగతిలో ఉన్న రైలు మార్గాల సర్వేలు :** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో పురోగతిలో ఉన్న తుది భూ సేకరణ సర్వేపురోగతిలో ఉన్న రైలు మార్గాల వివరాలు ఇలా ఉన్నాయి. ముద్దనూరు-పులివెందుల-ముదిగుబ్బ-సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)ల మధ్య 110 కిలోమీటర్లు, కర్నూలు-అనంతపురం జిల్లాలోని ఎర్రగుడి-గుత్తియార్డ్‌ల మీదుగా 12 కి.మీల రైల్ ఓవర్ రైల్ (ఆర్ఓఆర్) నిర్మాణపు పనులు, ఓబుళవారిపల్లి-గుంతకల్లు మధ్య 256 కిలోమీటర్ల మేర మూడు,నాల్గవ రైలు మార్గాలను, గుంతకల్లు-వాడి మధ్య 230 కిలోమీటర్ల మర మూడవ, నాల్గవ రైలు మార్గాలను, గుంతకల్లు-బళ్లారిల మధ్య 50 కిలోమీటర్ల మూడవ, నాల్గవ రైలు మార్గాలను, సూలేహళ్లి-షాహాబాద్‌ల మధ్య 13 కిలోమీటర్లు, హద్దినగుడు-బళ్లారి కంటోన్మెంట్‌ల మధ్య 50 కిలోమీటర్లు, మల్లప్పగేట్ నుంచి (ముంబై-చెన్నై ప్రధాన రైలు మార్గాల మీదుగా ) పడమటి గుంతకల్లు మధ్య 10 కిలోమీటర్ల మేర ఫ్లైఓవర్ (రైలు ఓవర్ రైల్) నిర్మానానికి సంబంధించి సమగ్రసర్వేను నిర్వహించి రూ.204.55 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టేందుకు రైల్వే బోర్డుప్రతిపాదనలు పంపారు. ఓర్వకల్లు, హుస్సేనాపురం, బుగ్గానిపల్లి సిమెంట్ నగర్‌లను కలుపుతూ దూపాడు-బేతంచెర్ల మధ్య 47.61 కిలోమీటర్ల నూతన రైలు మార్గం నిర్మించేందుకు రైల్వే శాఖ సన్నాహాలు చేస్తోంది.

**రైల్వే బోర్డుకు సమర్పించిన సర్వే నివేదికలు : గద్వాల-మాచర్ల మధ్య 184.2 కి.మీ నూతన రైలు మార్గం :** విష్ణుపురం(మాచెర్ల)-వినుకొండ-65.98 కి.మీల మధ్య నూతన రైలు మార్గం, జగ్గయ్య పేట టౌన్(మాతంపల్లి)-మిర్యాలగూడల మధ్య 36.7 కి.మీల నూతన రైలు మార్గం, తెనాలి-రేపల్లె 33.85 డబ్లింగ్ లైన్ నిర్మాణానికి, నర్సాపూర్-మచిలీపట్నం మధ్య 73.99 కి.మీల నూతన రైలు మార్గానికి రూ.1540.62 కోట్ల రూపాయల వ్యయంతో, మహబూబ్‌నగర్-గుత్తి మధ్య 213.41కి.మీల డబుల్ లైన్ రైలు మార్గానికి, సింగరాయకొండ-కనిగిరి-66.53 కి.మీల నూతన రైలు మార్గానికి కడప బైపాస్ లైన్ 5,885, ధర్మవరం-బళ్లారిల మధ్య 124.70 కి.మీటర్ల నూతన రైలు మార్గానికి సంబంధించిన సర్వేలను పూర్తి చేసి, పనులు చేపట్టేందుకు రూ.3557.92 కోట్ల రూపాయల అంచనాలతో ఆమోదం నిమిత్తం రైల్వే బోర్డుకు పంపినట్లు రైల్వే మార్గాల సమాచారం.

# 96 మంది డీఎస్పీలు బదలీ, 57 మంది డిఎస్పీలకు పోస్టింగ్ నిల్

**విజయవాడ.జూలై31,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీగా డీఎస్పీలను బదిలీ చేసింది. మొత్తం 96 మంది డిఎస్పీలను ప్రభుత్వం ట్రాన్స్ ఫర్ చేసింది.గత ప్రభుత్వంలో పలు ఆరోపణలను ఎదుర్కొన్న 57మంది డిఎస్పీలను హెడ్ క్వార్టర్‌కు రిపోర్టు చేయాలని ఆదేశించింది. ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసారు.గత ప్రభుత్వహాయంలో ఆధికార పార్టీ నేతలతో చనువుగా వ్యవహరించడంతో పాటు,వారి చెప్పుచేతల్లో ఈ 57 మంది డిఎస్పీలు ఉండేవారనే అభియోగాలున్నాయి.అధికార పార్టీ నేతలు చెప్పినట్లు విపక్షాలు వేధింపులకు గురిచేసిన వారి జాబితాను స్థానచలనం నివేదికతో జతపర్చినట్లు చెబుతున్నారు.మొత్తంగా 96 మందిని స్థానం చలనం చేయగా వారిలో వివాద రహితమైన అధికారులకు డీఎస్పీలు,ఇతర పోలీసు విభాగాల అధికారులుగా ప్రభుత్వం నియమించింది.డీజీపీ బదిలీ చేసిన వారిలో సీఐడీ. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్‌తో పాటు ఇతర విభాగాల అధికారులు ఉన్నారు.ఏపీ ప్రభుత్వం ఇప్పటికే గత ప్రభుత్వంలో వివాద స్పదంగా వ్యవహరించిన ఐపీఎస్.ఐఎఎస్ అధికారులను బదిలీ చేసింది.దగ్గర,దగ్గర రెండు క్యాడర్‌లకు చెందిన 40 మందిని సాధారణ పరిపాలన విభాగ పరిధిలోకి తీసుకుంది.


BAJAJ FINSERV

## బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(10-08-24) అనకపల్లి - భార్గవి ప్లాజా; PBV8SGL7914455, 7942969, 7971401, 8016361, 8030286, 8057038, 8129374, 8171694. గుంటూర్ - అరుండేల్‌పేట్; PEK1SGL7762106, 7818833, 7818451, 7829572, 7971852, 8041897, 8090810. హిందూపూర్ - ధన లక్ష్మి రోడ్; PEG4SGL7760870, 7929146, 8135365, 8156711. నెల్లూరు; P468SGL7791402, 7791698, 7784147, 7791557, 7830129, 7857418, 7928946. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PW04SGL7792106, 7829450, 7844736, 7844574, 8023544, 8169749. రాజమండ్రి - దేవీ చౌక్; P467SGL7755968, 7829422, 7875537, 7957507, 8087983, 8149665. తిరుపతి - తిలక్ రోడ్; PMB9SGL7759505, 7820538, 7822867, 7835428. వైజాగ్ - హెచ్‌బీ కాలనీ; PI58SGL7775323, 7900956, 8063723, 8093721, 8130808, 8131845, 8147360. (12-08-24) భీమవరం - ప్రకాష్ చౌక్; PEG7SGL7775290, 7790299, 7819862, 7915553, 8094911, 8121896. గుంటూర్ - కొత్తపేట; P73FSGL7906828, 7932565, 7954603, 7956521, 7965452, 8106250, 8107132, 8107424. నెల్లూరు - నవాబ్‌పేట్; PXB4SGL7192148, 7376390, 7390338, 8014224, 8108679, 8117218, 8125847, 8136235. పీలేరు - కడప రోడ్; PEG3SGL7892548, 7936544, 7958128, 8106158, 8163575, 8171777. శ్రీకాకుళం - రామలక్ష్మణ జంక్షన్; P525SGL7761554, 7761374, 7768944, 8022262, 8069632. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PX96SGL7507502, 7627662, 7660772, 7847853, 7885790, 8000994, 8042375. తుణి - సినిమా రోడ్; P6I3SGL7762947, 7790657, 7791495, 7856849, 7953312, 8068783, 8158915, 8167893. విజయవాడ - గవర్నర్‌పేట్; PMB7SGL7837486, 7837906, 8064128, 8108468, 8119629. విజయవాడ - గురునానక్ కాలోనీ; PA76SGL7661317, 8080843, 8080698, 8080548, 8080151. (13-08-24) అమలాపురం - మైన్ రోడ్; P5T2SGL7770327, 7792638, 7787054, 7816163, 7835145, 7841904, 7971452, 8015960, 8022261. అనంతపూర్ - సుభాష్ రోడ్; P567SGL7806162, 7837264, 7917570, 7932664, 7932053, 7953970, 7952847, 7993263, 8000371, 8091069, 8104073, 8175052. కడప - భాగ్యనగర్ కాలనీ; P583SGL7842024, 7880753, 7887644, 7887874, 7939346, 8000241, 8025078, 8055458, 8055912. కాశీబుగ్గ - కేటీ రోడ్; P6X9SGL7783913, 7801240, 7956842, 7966307, 8091037, 8138994, 8138812, 8150849. నెల్లూరు - వేదయపాలెం; PXB5SGL7783964, 7808441, 7808804, 7808223, 7808637, 7941415, 7940854, 7941178, 7979603, 8001825, 8055148, 8054624, 8091920, 8094399, 8152446, 8176112. ఒంగోలె అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; P564SGL7775717, 7791828, 7875782, 7888221, 7888018, 7940205, 7936415, 7940060, 7939813, 8000415, 8160412. తిరుపతి - ఆర్‌సీ రోడ్; PNB2SGL7049713, 7902660, 7915452, 7956533, 7970361, 7992634, 8102256, 8149793. వైజాగ్ - మద్రిపాలెం; PI94SGL7756813, 7816613, 7943363, 7943208, 7973124, 7970096, 7996502, 7999316, 8006374, 7999648. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL7719278, 7758208, 7758402, 7757954, 7784795, 7878618, 7877903, 7989425, 7995796, 8107269, 8120223, 8122386, 8135254, 8169303. (14-08-24) ఏలూరు - వసంత్ మహల్ స్ట్రీట్; PEG8SGL7760146, 7812712, 7850005, 8041749, 8061537, 8091442, 8148870. కాకినాడ - జగన్నాయిక్‌పూర్; P469SGL7761304, 7814925, 7904726, 8024418, 8041532, 8083475, 8108116, 8108257, 8131614, 8142915. మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కిల్; P6Q8SGL7485109, 7495478, 7606016, 7744719, 7744878, 7760776, 7794248, 7835140, 7847935, 7894816, 7928819, 7954606, 7954337, 7995599, 7996129, 8035557, 8105797, 8122315, 8151989, 8152176, 8174434, 8174227. సూళ్లూర్‌పేట - పాండు రంగ స్ట్రీట్; PBW7SGL7776350, 7784161, 7814477, 7856365, 7860720, 7877864, 7940106, 7943663, 7938674, 7940387, 7937137, 7966589, 7996117, 7996376, 8006514, 8021649, 8022228, 8081758, 8144197, 8170906. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; P6F5SGL7812541, 7855383, 7855907, 7960148, 8003685, 8025049, 8028081, 8040667, 8050374, 8049795, 8104163, 8100258, 8107955, 8122005, 8120980, 8145919, 8143575. తెనాలి - గాంధీ చౌక్; P5L0SGL7807249, 7807521, 7807616, 7807146, 7800134, 7807339, 7816186, 7814197, 7848244, 7991352, 8080954. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL7468260, 7905777, 7918876, 7919232, 7919045, 7919361, 7918711, 7942531, 8000446, 8000659. విజయవాడ - భవానీపురం; PMB1SGL7843402, 7861870, 7860489, 7890324, 7893881, 7889417, 7891664, 7895226, 7942760, 8030285, 8053947, 8172636. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL7537033, 7770306, 7788963, 7799545, 7836685, 7913597, 7933392, 8000806, 8014283, 8024404, 8083054, 8132358, 8161606, 8175703, 8176517, 8170770. (16-08-24) చీరాల - సంత బజార్; P6R9SGL7759475, 7754833, 7774838, 7863305, 7880368, 7886178, 7902481, 7927563, 7927923, 7957784, 7994818, 7995928, 7996220, 7994492, 8133641. గుడివాడ; P563SGL6282590, 7872999, 7892426, 7917474, 7991193, 7991426, 8001300, 8055380, 8104208, 8117524, 8133952, 8148575. తణుకు - వేల్పూరు రోడ్; P6I4SGL7759306, 7755151, 7804023, 7819746, 7821696, 7813562, 7820596, 7816152, 7955342, 7953487, 8151251. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL7776125, 7793628, 7806264, 7837390, 7837100, 7837255, 7891168, 8014252, 8017598, 8017432, 8022280, 8120422. (17-08-24) విజయవాడ - సత్యనారాయణపురం; PMB4SGL7834837, 7918550, 7912525, 7918637, 7919008, 7918448, 7918800, 7912421, 8079944, 8082755, 8082597, 8082168, 8092574. వైజాగ్; P408SGL7760564, 7761253, 7757324, 7776456, 7774073, 7785799, 7785407, 7786699, 7786527, 7789906, 7791942, 7786265, 7819976, 7813895, 7820271, 7818837, 7814204, 7818219, 7819093, 7827816, 7829542, 7833017, 7846725, 7845820, 7846272, 7849877, 7848996, 7847234, 7847439, 7863394, 7861744, 7859420, 7864567, 7859554, 7861457, 7861399, 7861999, 7881283, 7878090, 7877478, 7881806, 7881509, 7876253, 7877815, 7887155, 7886786, 7887360, 7887530, 7888167, 7887893, 7887761, 7887658, 7887996, 7903478, 7916018, 7918553, 7918453, 7939925, 7939700, 7940679, 7936933, 7956129, 7956046, 7956355, 7956825, 7955869, 7981042, 7979746, 7978153, 7978003, 7990317, 8006522, 8011647, 8043467, 8038186, 8051104, 8050006, 8082371, 8082580, 8081052, 8091177, 8112592, 8111303, 8111041, 8106427, 8102737, 8111100, 8110348, 8124002, 8123865, 8123688, 8136711, 8132309, 8144570, 8148562, 8143517, 8146422, 8149264, 8173833, 8169799, 8173627, 8173415. విజియనగరం - పోర్ట్ ఏ జీ రోడ్; P470SGL7457343, 7481442, 7703955, 7770612, 7803099, 7829209, 7829960, 7851320, 7876965, 7895506, 7888100, 7904679, 7899851, 7973056, 7995233, 8031717, 8061716, 8117694, 8173332. (20-08-24) విజయవాడ - అజీత్ సింహ్ నగర్; PLB9SGL7757945, 7801930, 7830100, 8089232. విజయవాడ - ఎలూరు రోడ్; PMB2SGL7820814, 7838139, 7844525, 7889694, 8005480, 8174270. వైజాగ్ - పెందుర్తి; PI92SGL7763112, 7773292, 7837346, 7872069, 7886610, 7929613, 7959585, 7953438, 7966845, 7977787, 8002979, 8056035, 8048077, 8093037, 8092857, 8093856, 8102469, 8119331, 8119600, 8118773, 8129159, 8135638, 8136941, 8136033, 8149666, 8148423, 8161012, 8161837, 8161370, 8156202, 8172298, 8167836. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL7758407, 7754440, 7770120, 7806519, 7904532, 7991413, 8003145, 8010771, 8030849, 8038971, 8047999, 8047944, 8054223, 8065094, 8068683, 8123391, 8123687, 8169894, 8174208. (21-08-24) జంగారెడ్డిగూడెం - ఏలూరు మైన్ రోడ్; PU29SGL7774005, 7817559, 7818105, 7832107, 7834599, 7844995, 7880615, 7954778, 7966485, 7981899, 7989267, 8001683, 8077461, 8075452, 8119197, 8145455, 8149015, 8145271, 8143079, 8156869. మార్కాపూర్; PW03SGL7268576, 7438097, 7966954. నరసారావుపేట - అరుండేల్‌పేట్; P6W7SGL7193670, 7384429, 7411331, 7595431, 7608196, 7791180, 7851860, 7860493, 7932260, 7932507, 7940417, 7940742, 7941011, 7940907, 7995742, 8037871, 8037478, 8037294, 8041567, 8036970, 8081349, 8083477, 8089595, 8089071, 8101433, 8124984. రాయచోటి - బంగ్లో రోడ్; PBW4SGL7794348, 7799421, 7842002, 7842195, 7863001, 7861248, 7889877, 7899458, 7916829, 7928041, 7929124, 7925544, 7939405, 7939884, 7956878, 7969521, 7969316, 7976951, 7989273, 7993140, 8012803, 8029719, 8049178, 8064073, 8101897, 8109738, 8118556, 8129643, 8128945, 8135964, 8150307, 8149856, 8147152, 8164167, 8162127, 8157163, 8161469, 8173205. శృంగవరపు - కోట; P25WGOL7801372, 7800978, 8149965. విజయవాడ - మొఘల్‌రాజ్‌పురం; P409SGL7762022, 7783951, 8148675. విజయవాడ - రామవరపాడు; PMB5SGL7858808, 7941530. వైజాగ్ - డాబాగార్డెన్స్; PI55SGL7762520, 7969126, 8147014. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL7156803, 7464497, 7799446, 7799057, 7818069, 7821956, 7815037, 7821409, 7833367, 7881249, 7879122, 7880801, 7880605, 7881439, 7889507, 7905837, 7927739, 8006659, 8042128, 8050359, 8051760, 8050725, 8051558, 8051441, 8051677, 8050481, 8094492, 8136767, 8129959, 8133645. వైజాగ్ - పాత గాజువాక; PB47SGL7770280, 7772340, 7785129, 7786945, 7787039, 7804585, 7804812, 7815385, 7814761, 7832452, 7846526, 7844402, 7849439, 7879558, 7890414, 7890658, 7899354, 7915810, 7994457, 8009569, 8009688, 8022974, 8030349, 8048062, 8050368, 8056467, 8107545, 8117899, 8147637, 8162148, 8156044, 8155940, 8170400. (22-08-24) గూడూర్; P5N7SGL7928695, 7928406, 8027933. కర్నూల్ - గాంధీ నగర్; PBW2SGL7758907, 7758555, 7758824, 7759007, 7758275, 7758734, 7758096, 7758408, 7930929, 8011673, 8078477, 8159165. విజయవాడ - ఇబ్రాహింపట్నం; PMB6SGL7758289, 7787369, 7857925, 7877792, 7879544, 7879972, 7877703, 7878092, 7877966, 7879813, 7877887, 7877590, 7955318, 8027429, 8049938, 8080748, 8090394, 8087783, 8111205, 8121508, 8144646, 8164749, 8163739, 8164275, 8164662. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL7786420, 7958290, 7966006, 8020590, 8026631, 8063281, 8111410, 8159442, 8159582, 8173245, 8174158. వైజాగ్ - మధురవాడ; PI93SGL7759101, 7764504, 7775769, 7776986, 7775901, 7792714, 7793273, 7793015, 7793111, 7821862, 7864505, 7903273, 7914184, 7925805, 7926277, 7954652, 7958805, 7958429, 7958359, 7958908, 7960444, 7958219, 8022720, 8034903, 8054381, 8101070, 8119122, 8123406, 8136691, 8136429, 8136928, 8145206, 8171414. వైజాగ్ - పెద్దవాల్తైర్; PI56SGL7899836, 7929355, 7931963, 7928769, 7994604, 7994245, 7993393, 8002678, 8001966, 8002470, 8017647, 8016449, 8016137, 8017326, 8024355, 8095028, 8131137, 8151762, 8157823. (23-08-24) నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; P4J5SGL7774067, 7773547, 7877417, 7872172, 7902843, 7903109, 7980186, 7979816, 8009913, 8027270, 8035679, 8054104, 8079302, 8092505, 8119362, 8150052, 8147555, 8157348, 8157435. నెల్లూరు - కనకమహల్ సెంటర్; P19ISGL7470243, 7506907, 7759639, 7807714, 7808147, 7808492, 7822477, 7844772, 7859732, 7859411, 7855703, 7885769, 7899214, 7937887, 7954506, 7965770, 8010890, 8029786, 8026177, 8104376, 8135563, 8145860, 8155981, 8175522, 8173263. తిరుపతి; P442SGL7768219, 7771506, 7790888, 7814210, 7822677, 7813430, 7858177, 7889103, 7889865, 7889655, 7889439, 7890084, 7893127, 7892905, 7888776, 7893417, 7893572, 8000757, 8052595, 8088765, 8130505. వైజాగ్ - ద్వారకానగర్; PI52GOL7762418, 7793529, 7801451, 7805851, 7805362, 7806005, 7819071, 7836246, 7875167, 7889138, 7895576, 7900184, 7908346, 7931727, 7932209, 7932420, 7939466, 7938341, 7938191, 7958436, 7965984, 7982102, 7977662, 7981988, 7994713, 7999714, 8012398, 8010911, 8011197, 8038952, 8053035, 8071041, 8109567, 8106426, 8121551, 8122803. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL7771501, 7800369, 7800568, 7817838, 7818198, 7905577, 7904942, 7914411, 7919490, 7954754, 8016071, 8016168, 8038417, 8041398, 8043327, 8041596, 8053307, 8068870, 8062219, 8105486, 8106485, 8123030, 8136420, 8150211, 8142950, 8160016, 8156409, 8172853, 8169064.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

మహత్తర కార్యాలను సాధించలేగాని, వాటి మంచిచెడులను గురించి చర్చించరాదు.

-ఫిలిప్ మాసింగర్

# ఉన్మాదానికి అంతమెప్పుడు?

భారతదేశం సంస్కృతీ సంప్రదాయాలకు పుట్టినిల్లుగా పదేపదే ఎంతో గొప్పగా చెప్పుకుంటూనే ఉంటాం. కానీ సమాజంలో పూజ్యనీయులైన మహిళల రక్షణవిషయంలో చెప్పుకోదగ్గ గౌరవ మర్యాదలతో ప్రవర్తించలేకపోతున్నాం. చట్టం తన పని తాను చేసుకుపోతుందని పాలకులు ఎంతగా చెప్తున్నా చట్టాలు కానీ, అధికారులు కానీ తమను ఏమీ చేయలేవనే ధీమాతో మహిళలపై నేరాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వాస్తవంగా చదువు సంధ్యలు పెరిగేకొద్దీ విజ్ఞానం ఆర్జించే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పు రావాలి. సభ్యతా సంస్కారం మరింత పెరగాలి. దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. ఈరాష్ట్రం,ఆరాష్ట్రమని కాదు దేశవ్యాప్తంగా మహిళలపై అఘాయిత్యాలు, హత్యలు, వేధింపులు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. మొన్న మహారాష్ట్రలో జరిగిన సంఘటన పరిశీలిస్తే హృదయం ద్రవించకమానదు. మహారాష్ట్రలోని సింధుదుర్గ్ జిల్లాలో అమెరికాకు చెందిన యాభైయేళ్ల మహిళను గుర్తుతెలియని వ్యక్తులు నిర్మానుష అటవీ ప్రాంతంలో చెట్టుకు ఇనుప గొలుసుతో కట్టివేసివెళ్లిపోయిన సంఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఆమె ఎన్నో రోజులు తిండి, నీరు లేక నీరసించి ప్రాణం పోయే చివరి దశలో ఉండగా పశువుల కాపరులు చూడడంతో వారు పోలీసులకు సమాచారంఇచ్చారు. పోలీసులు రంగంలోకి దిగి మృత్యువుతో పోరాడుతున్న ఆమెను హుటావుటిగా గోవా వైద్యకళాశాల ఆస్పత్రికి తరలించి చికిత్సకు ఏర్పాట్లు చేశారు. రెండు రోజులైనా ఇంకా ఆమె మాట్లాడే పరిస్థితిలో లేదు. అయితే తన పేరు లలితా కయీకుమారి అని తనను తన మాజీ భర్తే ఇలా అడవిలోకి తీసుకొచ్చి చెట్టుకు కట్టివేసి వెళ్లాడని గత నలభైరోజులుగా ఆహారం తీసుకోలేదని,ఒక కాగితంపై రాసి చూపించినట్లు పోలీసులు పేర్కొన్నారు. మహిళ రాసిన నోట్ ఆధారంగా పోలీసులు ఆమె మాజీ భర్తపై కేసు నమోదు చేశారు. ఆమె బాగా నీరసించి ఉండడంతో వాగ్మూలం ఇచ్చే పరిస్థితిలో లేదని, ఆరోగ్యం మెరుగుపడిన తర్వాత వాగ్మూలాన్ని అధికారికంగా నమోదు చేస్తామని పోలీసులు చెప్పారు. ఏదిఏమైనా మరో, ఒకటి రెండు రోజులు ఆ పశువుల కాపరులకు ఆమె కన్పించకపోతే ఆమెప్రాణం అనంతవాయువుల్లో కలిసిపోయి ఉండేది. ఏవైన జంతువులు ఆమె శరీరాన్ని భక్షించి ఉంటే ఆధారాలు కూడా లేకుండాపోయేవి. అదృష్టవశాత్తు ఆ పశువుల కాపరులు అటు వెళ్లి చూడడంతో ఈసంఘటన వెలుగులోకి వచ్చింది. ఇక తెలంగాణలో మొన్న ఢిల్లీ నిర్భయ ఘటన తలపించేలా దారుణం జరిగింది. కదులుతున్న ఒకప్రైవేట్ బస్సులో మహిళపై ఆ వాహన డ్రైవర్లలో ఒకడు అత్యాచారానికి పాల్పడ్డాడు. సోమవారం రాత్రి ముప్పైఐదు మంది ప్రయాణికులతో ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ నుంచి హైదరాబాద్ మీదుగా ప్రకాశం జిల్లా పామూరుకు బయ ల్దేరిన బస్సులో తొమ్మిదేళ్ల కూతురు తోసహా ఇరవైఏడేళ్ల మహిళ బస్సుఎక్కింది. అర్థరాత్రి పన్నెండు గంటల ప్రాంతంలో ప్రయాణికులంతా గాఢనిద్రలో ఉన్న సమయంలో బాలికతో కలిసి నిద్రిస్తున్న మహిళపై డ్రైవర్ అత్యాచారానికి యత్నించాడు. నిద్రలో నుంచి లేచిన ఆమె షాక్‌లో నుంచి తేరుకునేలోపే నోట్లో బెడ్‌షీట్లు కుక్కి అరవకుండా చేసి అత్యాచారానికి పాల్పడ్డాడు. తనకు జరిగిన ఘోరాన్ని తోటి ప్రయాణికులతో చెప్పుకుని వారి సహాయంతో డైల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చింది. అప్రమత్తమైన పోలీ సులు ఆ బస్సును చేజ్ చేసి హైదరాబాద్‌లోని తార్నాక మెట్రో స్టేషన్ వద్ద పట్టుకున్నారు. కానీ అప్పటికే నిందితుడు మెట్టుగూడ చౌరస్తాలో బస్సులో నుంచి దూకి పారిపోయినట్లు ప్రయాణికులు చెప్పారు. బస్సును సీజ్ చేశారు. వైద్యపరీక్షల నిమిత్తం బాధితురాలిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. నిందితుడిని మంగళవారం అదుపు లోకి తీసుకున్నట్లు తెలుస్తున్నది. ఇక హైదరాబాద్‌లోని ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని సామూహిక అత్యాచారానికి గురైంది. బాల్యస్నేహితుడని నమ్మి వచ్చిన ఆమెను బలవంతంగా మద్యం తాగించి అపస్మారక స్థితిలో ఉండగా ఆ స్నేహితుడితోపాటు మరొకరిని పిలిపించి అత్యాచారం చేయించినట్లు ఆమె పోలీసు స్టేషన్‌లో సోమవారం రాత్రి ఫిర్యాదు చేసింది. ఇక నల్గొండ జిల్లాలో శాలిగౌరారం మండలం శాలి లింగోటం గ్రామంలో సోమవారం మానసిక దివ్యాంగురాలిపై ఒక దుండగుడు లైంగిక దాడికి పాల్పడిన సంఘటన చోటుచేసుకున్నది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో తెలిసిన యువకుడే ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు ఆ యువతి తల్లిదండ్రులతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇక ఒక యువతిని నమ్మించి లైంగిక దాడికి పాల్పడి విదేశాలకుపారిపోతున్న నిందితుడిని హైదరాబాద్ మహంకాళి పోలీసులు అరెస్టు చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించారు. ఇలాంటి సంఘటనలు ఎన్నో చోటుచేసుకుంటున్నాయి. కులాంతర ప్రేమ పెళ్లిళ్లపై జరుగుతున్న అమానుషత్వంలో ఎందరో యువతీ యువకులు తమకు తాముగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అలాగే ప్రేమ వివాహాల పేరుతో జరుగుతున్న మోసాలు అన్నీఇన్నీ కావు. వేధింపుల గూర్చి చెప్పక్కర్లేదు. ఈ విషసంస్కృతి పెరిగిపోతుందనేందుకు పోలీసుల రికార్డులే అద్దంపడుతున్నాయి. నిర్భయ చట్టం కూడా ఏమీ చేయలేకపోతున్నది. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర పాలకులు చట్టాలు చేసి చేతులు దులుపుకోకుండా ఆచరణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి.

> అధికారం నిలుపుకోలేనివారు వేరొకరిపై అధికారం చూపడం భావ్యంకాదు.



ఆస్కార్‌వైల్డ్

> ఓ మర్రిగింజ మహావృక్షమైనట్లే, చిత్తశుద్ధితో చేసే చిన్న సత్కార్యం మహా ఫలితాలను ఇస్తుంది.



కె. స్టాన్లీ

# ప్రమాదం అంచున సింగరేణి!

**రాష్ట్రంలో సింగరేణి ప్రధానమైన ప్రభుత్వరంగ సంస్థ, ఇది లక్షలాది కార్మికులతో లాభాలు ఆర్జిస్తూ ముందు కు నడుస్తుంది. ఈ సింగరేణి సమస్య కేవలం ఆ ప్రాంత ప్రజల అభివృద్ధితో మాత్రమే ముడిపడి లేదు. దానితోపాటు కొనుగోలు శక్తి పెంచేందుకు ఇది ఉపయోగకరంగా ఉంది. విద్య, ఉపాధి సంస్కృతిపరంగా పెనవేసుకొని అభివృద్ధికి దోహదపడే సంస్థ. ఇంత ప్రాముఖ్యత కలిగిన సింగరేణి సంస్థను వేలం పాటలను నిర్వహించడం ద్వారా ప్రైవేటీక రించడం ఎంత మాత్రం తగదు. ప్రైవేటీకరణ వల్ల ఆ సంస్థతోపాటు లక్షలాది కార్మిక కుటుంబాల మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది. వాస్తవంగా ప్రభుత్వమే పూను కొని సింగరేణి బొగ్గుతవ్వకాలు జరిపితే ఉత్పత్తి కారుచౌకగా లభిస్తుంది. విద్యుత్ ఉత్పత్తి కూడా ధారాళంగా, చౌవకగా లభిస్తుంది. దానితో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు అదనపు ఆదాయం మెండుగా సమకూరుతుంది.**

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

ఇప్పుడు కేంద్రంలో బిజెపి, తెలంగాణ రాష్ట్రంలో మొన్నటి దాకా బిఆర్‌ఎస్, నేడు కాంగ్రెస్ పార్టీల పేరు మాత్రమే వేరు. కానీ వారి లక్ష్యం కార్యాచరణ మాత్రం ఒకటే. ఇక్కడ అన్నిపార్టీల లక్ష్యం ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్మడం, కార్పొరేట్ సెక్టార్‌కు ఊడిగం చేసి వారికి లాభాలు సమకూర్చి తరించటం. గతంలో కార్మికుల సంక్షేమం, వారి భద్రత కోసం పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రభుత్వరంగ సంస్థలకు కొన్ని ఉత్పత్తులను రిజర్వు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక ఉపయోగకరమైన చట్టాలు చేసింది. కానీ 1990 తర్వాత ప్రభుత్వ విధానాల్లో మౌలికంగా మార్పు వచ్చింది. సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ, ఆర్థిక విధానాలతో, మార్కెట్ల అన్వేషణతో మొదలైంది. గాట్ ఒప్పంద నియమాలు, వరల్డ్ బ్యాంక్ ఆర్థిక నియమాల నియంత్రణ, ఇంటర్ నేషనల్ మానిటరీ ఫండ్ రుణాలు, వాటి అనువర్తిత నియమాలు, పివి నరసింహారావు, మన్మోహన్‌సింగ్ అమలు చేసిన ఆర్థికనియమ, నిబంధనలే ఆ తరువాత బిజెపి ప్రభుత్వం కూడా అనుసరిస్తూ వస్తుంది. పార్టీలు, సిద్ధాంతాలు, పార్టీ గుర్తులు మాత్రం వేరు. అనుసరించే ఆర్థిక విధానం ఒక్కటే. చంద్రబాబు ఈ ఆర్థిక విధానాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత వేగంగా అమలు చేశారు. వరల్డ్ బ్యాంకు, ఐఎంఎఫ్ సంస్థలకు దేశంలో బ్రాండ్ ఎంబాసిడర్‌గా సిఇఒ పేరు పొందారు. వీరి జెండాలు కేంద్రంలో కానీ, రాష్ట్రాలలో కానీ వేర్వేరు. కానీ అజెండా మాత్రం ఒక్కటే. ఈ నేపథ్యంలోనే సింగరేణి ప్రైవేటీకరణ సమస్యను చూడాలి. మొదటి కాప్టివ్ మైనింగ్ పేరుతో కోల్ ఇండియా, సింగరేణి నుంచి కోల్ కొనకుండా తానే ఉత్పత్తి చేసుకొనేందుకు అవకాశం కల్పించింది. ఆ తర్వాత నెమ్మదిగా సాధారణ బొగ్గు తవ్వకాల్లో కూడా ప్రైవేట్ సంస్థలకు చొరబాటుకు దారి చూపి ఆపై వెసులుబాటు కల్పించింది. లీజ్ ఒప్పంద విధానాల్లో సులభతరంగా మార్పులు చేసింది. కేంద్రంలో మోడీ ప్రభుత్వం గత పదేళ్లుగా దూకుడుగా ప్రైవేటీకరణ విధానాలను అమలు చేస్తుంది. అందులో భాగంగా సింగరేణిలో 2021లో మరో దుర్మార్గ చట్టాన్ని తీసుకొచ్చింది. బొగ్గువేలం పాటలో నెగ్గిన వారికి ఎలాంటి కండిషన్లు లేకుండా ఆ చట్టం పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. కార్మికుల భద్రత, సంక్షేమం, పర్యావరణ సంరక్షణ మొదలైన సమస్యను ఏమైనప్పటికీ ఇవేవీ ముఖ్యంకాదు. వారికి కేవలం లాభాలు దండుకోవటమే లక్ష్యం. రాష్ట్రంలో సింగరేణి ప్రధానమైన ప్రభుత్వరంగ సంస్థ, ఇది లక్షలాది కార్మికులతో లాభాలు ఆర్జిస్తూ ముందుకు నడుస్తుంది. ఈ సింగరేణి సమస్య కేవలం ఆ ప్రాంత ప్రజల అభివృద్ధితో మాత్రమే ముడిపడి లేదు. దానితోపాటు కొనుగోలు శక్తి పెంచేందుకు ఇది ఉపయోగకరంగా ఉంది. విద్య, ఉపాధి సంస్కృతిపరంగా పెనవేసుకొని అభివృద్ధికి దోహదపడే సంస్థ. ఇంత ప్రాముఖ్యత కలిగిన సింగరేణి సంస్థను వేలం పాటలను నిర్వహించడం ద్వారా ప్రైవేటీక



రించడం ఎంత మాత్రం తగదు. ప్రైవేటీకరణ వల్ల ఆ సంస్థతోపాటు లక్షలాది కార్మిక కుటుంబాల మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది. వాస్తవంగా ప్రభుత్వమే పూనుకొని సింగరేణి బొగ్గుతవ్వకాలు జరిపితే ఉత్పత్తి కారుచౌకగా లభిస్తుంది. విద్యుత్ ఉత్పత్తి కూడా ధారాళంగా, చౌవకగా లభిస్తుంది. దానితో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు అదనపు ఆదాయం మెండుగా సమకూరుతుంది. కార్మికుల, ప్రజల ప్రాధాన్యతను పక్కనపెట్టి బొగ్గుబ్లాకును వేలం వేయడం దారుణం. ఒకరి వ్యాపార ప్రయోజనాల కోసం, బడా కార్పొరేట్ల లాభాల కోసం లక్షలాది కార్మికుల, వారిపై ఆధారపడ్డ ఇతర ప్రజల పొట్టలు కొట్టడం దారుణం. ఈ దురాగతాన్ని వామపక్షాలతోపాటు ఇతర విపక్షాలు కూడా ఉమ్మడిగా అడ్డుకోవాలి. పాలకుల విధానాల వల్ల కోల్ ఇండియా, సింగరేణికి ఎలాంటి హక్కులు లేకుండా మిగతా వాటి లాగానే వేలం పాటలో పాల్గొనాలి. యూపిఎ ప్రభుత్వ కాలంలో కోల్ ఇండియా 10 శాతం వాటాలు అమ్మితే, కేంద్రప్రభుత్వం మరో 29 శాతం వాటాలను అమ్మింది. క్రమంగా వాటికున్న హక్కులను నిర్వీర్యం చేయడం, తెలంగాణ వరప్రదాయని సింగరేణిని కార్పొరేట్ల చేతుల్లో పెట్టడం దాని లక్ష్యంగా ఉంది. ఆ విధానాలకు వ్యతిరేకంగా 2003లో సింగరేణి 15 రోజులపాటు సమ్మె చేసింది. ఆ తర్వాత అనేక పోరాటాలు జరిగాయి. అయినా పాలకులు పెడచెవిన పెడుతున్నారు.మోడీ ప్రభుత్వం నగరీకరణ పేరుతో, ప్రైవేట్ వాళ్లకు విపరీత రాయితీలు ఇచ్చింది. బొగ్గు దిగుమతుల మీద సుంకం రద్దు చేసింది. వీటితోపాటు దేశంలో బొగ్గు వినియోగించే సంస్థలన్నీ 10 శాతం దిగుమతి చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిబంధనలు కూడా విధించింది. ఆ విధంగా దిగుమతుల రూపంలో బొగ్గు కొనేందుకు అవకాశం కల్పించింది. దీంతో టన్ను బొగ్గు రూ. 3,500 నుంచి రూ.4000కి ఇచ్చే సింగరేణి బొగ్గును కాదని అనివార్యంగా ఎపి ప్రభుత్వం గతంలో టన్నుకు రూ.18వేల రూపాయలు చొప్పున ఏడు లక్షల టన్నుల బొగ్గు దిగుమతి ఒప్పందం చేసుకుంది. అలాగే సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం జెన్‌కో, ఎన్‌టిపిసి, రూ.30వేల కోట్ల బకాయిపడ్డాయి. అయినా సింగరేణి లాభాల్లోనే ఉన్నదన్న విషయాన్ని మర్చిపోవద్దు. విద్యుత్ ఉత్పత్తిలోనూ ప్రైవేట్ శక్తుల ప్రయోజనాలనే ప్రభుత్వం చూస్తుంది. తద్వారా ఛార్జీలు పెరుగుతాయి. ప్రభుత్వ ఖజానా మీద కూడా ప్రభావం ఉంటుంది. గోదావరి నదీ పరివాహక ప్రాంతంలో సింగరేణి సంస్థ సొంత ఖర్చులతో అనేక ప్రాంతాల్లో సర్వే చేసి బొగ్గు బ్లాక్‌లను గుర్తించింది. ఆపై బొగ్గు ఉత్పత్తిని కూడా చేపట్టింది. 'శ్రావణ పల్లి'లో కూడా ఆ రకంగానే బొగ్గు తవ్వకాలు చేపట్టాలి. కానీ వేలం పాటల ద్వారా దక్కించుకోవాలని ప్రభుత్వం నిర్దేశిస్తుంది. గత ప్రభుత్వం కూడా ఇదే బాటలో నడిచి వేలం పాట ద్వారానే ప్రైవేట్ వారికి ఇచ్చేశారు. దీనివల్ల సింగరేణికి పని లేకుండాపోతుంది. క్రమంగా సింగరేణి నష్టాల్లోకి జారుకుంటుంది. వేలాన్ని రద్దు చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. సింగరేణిని ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరించబోమని ఒకవైపు కేంద్ర మంత్రి చెపుతూనే మరోపక్క వేలం పాటలు పెట్టడం ఎందుకు? ఇది ప్రజలను పక్కదారి పట్టించడం కాదా! రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి పరిరక్షణ కోసం కేంద్రప్రభుత్వంపై తీవ్రంగా ఒత్తిడి తేవాలి. ప్రస్తుత రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో ఏకగ్రీవ తీర్మానం చేయాలి. ●

# వానకాలం వ్యాధుల పట్ల జర జాగ్రత్త!

మోటె చిరంజీవి

ఎంతోకాలంగా ఎదురు చూసిన రుతుపవనాలు వచ్చాయి. వేసవితాపం నుండి ఉపశమనం పొందినప్పటికీ కురిసే వర్షం ఆహ్లాదకరంగా ఉన్నప్పటికీ రుతుపవనాల నుండి మనల్ని మనం జాగ్రత్తగా రక్షించుకోవడం చాలా ముఖ్యం. వర్షం మీకు మీ కుటుంబానికి తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలను కలిగించే వైరస్‌లు, అంటువ్యాధులను కూడా పుష్కలంగా తీసుకువస్తుంది. తేమతో కూడిన వాతావరణం, భారీవర్షాలు, గాలులతో కూడిన వాతావరణం అనేక అంటు వ్యాధులను వ్యాప్తి చేస్తాయి. వర్షాకాలంలో మన రోగనిరోధక వ్యవస్థలు బలహీనపడతాయి. ఇది నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు పెరగడానికి దారితీస్తుంది. వర్షాకాలంలో అనేక వైరస్‌లు,బ్యాక్టీరియా, ఇతర వ్యాధులు వచ్చే ప్రమాదం ఇతర సీజన్‌లతో పోలిస్తే రెట్టింపు అవుతుంది. పెరిగిన గాలితేమ, తేమబూజు, శిలీంధ్రాలు, బ్యాక్టీరియాతో సహా సూక్ష్మజీవుల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. అలాగే ప్రమాదకరమైన సూక్ష్మక్రిములు, అనేక రకాల వ్యాధుల వ్యాప్తికి దారితీస్తుంది. అనేక రుతుపవన వ్యాధులు ఆరోగ్యంపై గణనీయమైన ప్రతికూల ప్రభావాన్ని చూపే వరకు నిర్ధారణ చేయలేరు. ముందస్తుగా గుర్తించడం, కొన్ని ప్రాథమిక నివారణ, పరిశుభ్రత విధానాలు ఈకాలంలో సురక్షితంగా ఉంచుతాయి. కానీ ఈ సీజన్లో వ్యాధుల ప్రమాదం ఎక్కువ. వాస్తవానికి వర్షాకాలంలో తేమ చాలా ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల బ్యాక్టీరియా, వైరస్‌లు వేగంగా పెరగడం ప్రారంభిస్తాయి. అటువంటి పరిస్థితిలో నీరు, ఆహారం, దోమల నుండి వ్యాధుల సంక్రమణ పెరుగుతుంది. వర్షాకాలంలో వేగంగా వ్యాప్తిచెందే వ్యాధులు కొన్ని ఉన్నాయి. ముఖ్యంగా పిల్లలే కొన్ని ఇన్ఫెక్షన్ల బారిన త్వరగా పడుతుంటారు.



అందుకే పిల్లలను వానాకాలంలో చాలా జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉంది. వర్షాకాలంలో నీరు పేరుకుపోయి దోమలు ఎక్కువగా పెరుగుతాయి. దీనివల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. ఇవి దోమకాటు ద్వారా వ్యాపించే ప్రమాదకరమైన వ్యాధులు. వైరస్ ఇన్ఫెక్షన్లు, ఫంగల్ ఇన్ఫెక్షన్లు, బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు, పొట్ట ఇన్ఫెక్షన్లు, పాదాల ఇన్ఫెక్షన్లు వంటి వ్యాధులు కూడా ఈ కాలంలో చాలా సాధారణం. ఇవన్నీ వైరస్ సోకిన వ్యక్తి నుంచి మరొకరికి సులభంగా చేరే వైరల్ ఇన్ఫెక్షన్లు. ముఖ్యంగా పిల్లలకు ఇవి త్వరగా సోకుతాయి. జలుబు, ఫ్లూ, ఇన్ఫ్లుయేంజా, జ్వరం,గొంతునొప్పి, ఇతర గాలి ద్వారా వచ్చే ఇన్ఫెక్షన్లు కూడా వానాకాలంలో సీజన్లో పెరుగుతాయి. ఇవన్నీ అంటువ్యాధులు. నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు వర్షాకాలంలో డయేరియా, కామెర్లు, హైపటైటిస్ ఎ, టైఫాయిడ్, కలరా, పొట్ట సంబంధిత ఇన్ఫెక్షన్లు నీటి ద్వారా వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. మురికినీటి వల్ల పైన చెప్పిన వ్యాధులు త్వరగా వస్తాయి. వానాకాలంలో న్యూమోనియా వంటి వ్యాధులు వేగంగా పెరుగుతాయి. వాస్తవానికి న్యూమోనియా ఉన్న బ్యాక్టీరియా, వైరస్‌లు గాలిలో ఉంటాయి. ఇది శ్వాస సమయంలో శరీరంలోకి చేరిపోతాయి. అలా పిల్లలకు త్వరగా సోకుతుంది. దీనివల్ల ఊపిరితిత్తులు గాలితో నిండిపోయి వాపు సమస్య కూడా వస్తుంది. డెంగ్యూ తదితర వ్యాధులు సోకినప్పుడు ఈ సీజన్లో పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఇవ్వాలి. వర్షాకాలంలో వచ్చే జబ్బుల బారినపడి ఆస్పత్రుల చుట్టూ తిరగడం కంటే ముందే మేలుకొని జాగ్రత్తలు తీసుకోవడం మేలు. అన్ని విధాలుగా జాగ్రత్తలు పాటించినట్లయితే వివిధ వ్యాధుల నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు.

# ప్రజావాక్కు



## కులగణన చేపట్టాలి

ఫిబ్రవరి 16 తారీఖునాడు అసెంబ్లీ సమావేశంలో బిసి కులగణనపై బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించిన తీరు ఆయన మాటల్లోనే, పాలితులను పాలకులను చేయడమే మా ధ్యేయం, రాష్ట్రవ్యాప్తంగా సామాజిక ఆర్థిక,విద్యా,ఉపాధి రాజకీయ అవకాశాల కల్పన కోసం ఇంటింటి సర్వే నిర్వహిస్తామని, బిసి కులగణనకు అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు అవసరం లేదని, గతంలోనూ ప్రత్యేకబిల్లు లేకుండానే కులగణన చేశారని ముఖ్యమంత్రి చెప్పారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రతి పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో బిసిలకు రెండు చొప్పున 34 స్థానాలు కల్పిస్తామని పిసిసి అధ్యక్షుని హోదాలో ప్రగల్భాలు పలికి కేవలం 22 సీట్లు కేటాయించి ఆయనకు బిసిలపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు.

-బూర్గుపల్లి కృష్ణయాదవ్, హైదరాబాద్

## ఆక్సిడెండ్స్‌ను నివారించాలి

ఇటీవలకాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారివల్ల ఈఆక్సిడెంట్స్ జరుగుతున్నాయి. అలాగే మైనర్స్ వాహనాలు నడిపే తరుణంలో కూడా ఈ ఆక్సిడెంట్లు అధికంగా జరుగుతున్నాయి. వీటి నివారణకు ప్రభుత్వం ఎన్ని చర్యలుతీసుకున్నా ఫలితం కనిపించడం లేదు. మరిన్ని సిసి కెమరాలు ఏర్పాటు చేయాలి. ఉన్న వాటిని ఎప్పటికప్పుడు పరిశీలించాలి.ట్రాఫిక్ పోలీసుల ఉద్యోగాలు పెంచాలి. రాత్రి పగలు నిఘాపెట్టాలి. మరిన్ని నూతన చట్టాల్ని కూడా ప్రవేశపెట్టాలి.భారీజరిమానాలు విధించాలి.అప్పుడు ప్రమాదాల తీవ్ర తగ్గుతుంది. ప్రజల ప్రాణాలకు భద్రత కలుగుతుంది.

-శిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## ఓటర్ల జాబితా సక్రమంగా ఉండాలి

ఒకే కుటుంబంలోని ఓట్లన్ని ఒకేరాజీవ్ గృహకల్ప కాలనీలోని ఇంటి నెంబర్ క్రమసంఖ్య ఆధారంగా ఒకే వార్డులో ఓట్లు ఉండేలా చర్యలు తీసుకొని ఓటర్ల జాబితా సవరణ చేసి స్థానిక సంస్థలైన చింతకుంట పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనిగతంలో వినతిపత్రంఅందించారు. ఈసారి జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో ఒకే ఇంటి నెంబర్ ఒకే భూత్‌లోఒకే వార్డులో వచ్చేలా చర్యలు తీసుకోవాలి.

-సింగు. లక్ష్మీనారాయణ, కొత్తపల్లి, కరీంనగర్‌జిల్లా

## క్షేత్రస్థాయి తనిఖీ తప్పనిసరి

ఒక శాసనసభ్యుని ఆకస్మిక తనిఖీలో ఓ ఉద్యోగి విధి నిర్వహణను పక్కన పెట్టి సెల్‌ఫోన్‌లో పబ్జి ఆడుకుంటూ దొరికిపోయాడు. అలాగే హంద్రీ నివా ప్రాజెక్టు అధికారులను నీటిని విడుదల చేయమని వారం రోజుల క్రితం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినాస్పందించలేని జలవనరుల శాఖమంత్రి వాపోతున్నారు. ఇక పోలీసులైతే యధావిధిగా నేరగాళ్లకు, అరాచక శక్తులకు సహాయసహకారాలుఅందిస్తున్న వార్తలుపత్రికల్లో వస్తున్నాయి. కాలుష్య నియంత్రణ మండలి, గనుల శాఖ రెవెన్యూ కార్యాలయాల్లో ఫైళ్ల దగ్ధం వార్తలు విస్తు గొలుపుతున్నాయి. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ప్రభుత్వ యంత్రాంగంలో మార్పు కానరావడం లేదు. ప్రభుత్వ ఉద్యోగుల్లో అన్ని స్థాయిల్లో జవాబుదారీతనం లోపించింది. ఈ నేపథ్యంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు ఆదేశాలతో సరిపెట్టక, ప్రభుత్వ కార్యాలయాలను తరచూ తనిఖీ చేయాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## వ్యవసాయ శాఖ అప్రమత్తం కావాలి

ఎగువ రాష్ట్రాల్లో ,రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రంలోవ్యవసాయకార్యకలాపాలు ఊపందుకున్నాయి. అయితే వ్యవసాయశాఖ రైతులకు విత్తనాలు, ఎరువులు సరఫరాలో ఎటువంటి లోపాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా రాయలసీమ, ఉత్తరాంధ్ర, నాగార్జున సాగర్ ఆయకట్టులోరైతులకు విత్తనాలు,ఎరువులతోపాటు సాగునీటి సరఫరా,పంటల ఎంపికలో ప్రత్యేక శ్రద్ధ అసవరం. అదునులో విత్తనం,నీరు,ఎరువుపడకుంటే రైతుపడినకష్టం వృదా అవుతుంది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## క్రమశిక్షణ అవసరం


తరగతి నాలుగు గోడల మధ్య దేశ భవిష్యత్తు నిర్మాణం జరుగుతుంది అని అంటారు. ఇటీవల సస్పెన్షన్‌కు గురైన ఇంగ్లీష్ టీచర్ చర్య సరియైనదే అయినప్పటికీ ఒకరు చేయాల్సిన పని వేరేవాళ్లు చేసినట్లు ఉంది. చిత్రవిచిత్ర వేషధారణలతో ప్రభుత్వ పాఠశాలలకు నేటితరం విద్యార్థిని విద్యార్థులు వస్తూ ఉన్నారు. ఈ విద్యార్థి విద్యార్థులే పాఠశాలలకు లేదా కార్పొరేట్ పాఠశాలలకు వెళ్లేటప్పుడు ఆ పాఠశాలల నిబంధనలకు అనుగుణంగా దుస్తులు వేషభాషలు మార్చుకుంటూ క్రమశిక్షణతో మెలుగుతూ ఉన్నారు. లోపం ఎక్కడుందో ఇప్పటికైనా అర్థం చేసుకోవాలి..

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

# ఇన్సూరెన్స్ ప్రీమియంకు పన్నురాయితీ అవసరం

జి.కిషోర్‌కుమార్

కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన సందర్భంలో బీమా పరిశ్రమకు సంబంధించిన కీలకమైన వివిధ అంశాలను ప్రస్తావించడం గమనార్హం. అంతర్జాతీయ బీమా మార్కెట్ పోకడలు, రాబోయే దశాబ్ద కాలంలో భారతదేశ ఇన్సూరెన్స్ మార్కెట్ వేగవంతంగా వృద్ధి చెందేందుకు ఉన్న అవకాశాలు, సాధారణ బీమా, వ్యవసాయ బీమా, ఇన్సూరెన్స్ పరిశ్రమ నియంత్రణా సంస్థగా ఉన్న 'ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ' బీమారంగానికి సంబంధించి తీసుకువస్తున్న అనేక నియంత్రణా మార్పుల గురించి ఆర్థిక సర్వేలో నివేదించారు. అంతర్జాతీయంగా ఆర్థిక వృద్ధిరేటు మందగమనంలో ఉండటం, ప్రస్తుతం నెలకొని ఉన్న ద్రవ్యోల్బణ పరిస్థితులు బీమా రంగానికి పలు సవాళ్లుగా నిలిచాయి. అధిక ద్రవ్యోల్బణం, కొవిడ్ విపత్తు వంటికారణాలు అంతర్జాతీయంగా పలు ఇన్సూరెన్స్ కంపెనీలరిజర్వ్ నిధులపై ప్రతికూల ప్రభావాన్ని చూపాయి. వస్తు ఉత్పత్తుల ద్రవ్యోల్బణం సేవల రంగానికి విస్తరించడంతో పరిస్థితి మరింత జటిలమైంది. ప్రపంచ బీమా మార్కెట్‌కు సంబంధించి, స్విస్‌రీ సంస్థ నివేదిక 2023 ప్రకారం ప్రీమియం ఆదాయం వృద్ధిరేటు 2021లో3.4శాతం ఉండగా,2022లో 1.1 శాతంగా ఉంది.సాధారణ బీమా పరిశ్రమ మాత్రం ప్రీమియం ఆదాయంలో 0.5 శాతం వృద్ధి నమోదు చేసింది. 2023వ సంవత్సరంలో ఆర్థిక వృద్ధిరేటు,పెరుగుతున్న మధ్యతరగతి, నూతన ఆవిష్కరణలు, నియంత్రణా వ్యవస్థల మద్దతు వంటి కారణాలతో భారతదేశ బీమా మార్కెట్ వృద్ధిని నమోదు చేసిందని ఆర్థిక సర్వే పేర్కొంది. 2023 ఆర్థిక సంవత్సరంలో జీవిత బీమా వ్యాప్తి మూడు శాతంగా, సాధారణ బీమా వ్యాప్తి ఒకశాతానికి పరిమితమైనది. బీమా సాంద్రతకు సంబంధించి జీవిత బీమా రంగంలో 2023 నాటికి 92యూఎస్ డాలర్స్‌గా సాధారణ బీమాకు సంబంధించి 70 యూఎస్ డాలర్స్‌గా ఉంది. కొవిడ్ అనంతరం కొంతమేరకు స్థిమితపడిన సాధారణ బీమాపరిశ్రమ 2023 ఆర్థికసంవత్సరానికి 7.7శాతం వృద్ధిరేటుకు పరిమితమైంది. తక్కువ ఆదాయం ఉన్నవారు ఆదాయఖర్చులలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ పెరుగుతున్న మధ్యతరగతి, అవసరాలనుగుణంగా ఖర్చుపెట్టే పద్ధతులలో వస్తున్నమార్పులు, ఆయుష్మాన్ భారత్ వంటి ప్రభుత్వ పథకాల ద్వారా 34.2 కోట్ల మంది ప్రజానీకానికి హెల్త్‌కార్డులు జారీచేయడం వంటి వాటి వలన ఆరోగ్యబీమా ప్రీమియం వృద్ధిరేటు సాధ్యపడింది. సాధారణ బీమా మార్కెట్‌లో 12శాతం మేరకు ప్రీమియం ఆదాయం వ్యవసాయ బీమా మార్కెట్‌దే. 2024 నుండి సరాసరి 2.5శాతం మేరకు పెరుగుదల ఉంటుందని అంచనా. పంటల బీమాకు సంబంధించి వివిధరకాల పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, శాటిలైట్ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పంటల బీమాను విస్తృతంగా వర్తింపచేస్తామని కూడా ఆర్థిక సర్వేలో ప్రతిపాదించారు. 2047 నాటికి అందరికీ బీమా సౌకర్యం అనే నినాదంతో ప్రభుత్వం, ఐఆర్‌డిఎఐ అందరికీ బీమాసౌకర్యాన్ని వర్తింపచేసేందుకు అనేక చర్యలు తీసుకుంటోందని నివేదికలో ఉటంకించారు. దీనిలో భాగంగానే బీమా సుగమ్, బీమా వాహక్, బీమా విస్తార్ వంటి వివిధ పథకాలను గ్రామీణ,



పట్టణ ప్రజానీకానికి ఇన్సూరెన్స్‌సౌకర్యాన్ని అందించేందుకు ప్రత్యేకంగా రూపొందించామని పేర్కొన్నారు.అయితే పడిపోతున్న ప్రజల నిజఆదాయస్థాయి,క్షీణిస్తున్న ప్రజలకొనుగోలు శక్తి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోలేదు. భారతదేశ బీమా వ్యాపారాన్ని అంతర్జాతీయ విపణిలో విస్తరించేందుకు రీ ఇన్సూరెన్స్ రంగంలో అనేకమార్పులు చేపట్టారు. విదేశీ రీ ఇన్సూరెన్స్ బ్రాంచ్‌ల పెట్టుబడి మొత్తాన్ని 12.2 మిలియన్ డాలర్ల నుంచి 6.1మిలియన్ డాలర్లకు కుదించామని, అంతర్జాతీయ విపణిలో పోటీకితట్టుకుని నిలబడేలా అంతర్జాతీయ ఆర్థిక సేవలను అందించే ఇన్సూరెన్స్ కార్యాలయాల విధి విధానాలను సులభతరం చేశామని, దీనిలో భాగంగా 167 సర్క్యులర్‌లను రూపొందించడంతోపాటుగా 78నిబంధనలలో మార్పులుచేసి 28గా ఏకీకృతం చేశామని పేర్కొన్నారు. వివిధ ఇన్సూరెన్స్ కంపెనీలకు నిబంధనలను సులభతరం చేయడంలో భాగంగా నూతన పథకాలను ప్రవేశపెట్టేటప్పుడు ముందు అనుమతులు తీసుకుని తర్వాత ప్రవేశపెట్టే పద్ధతి నుండి ముందు ప్రవేశపెట్టి తర్వాత అనుమతులు తీసుకునే విధంగా మార్పులు చేశారు. ఫలితంగా మార్కెట్‌లో వస్తున్న మార్పులకనుగుణంగా వివిధ ఇన్సూరెన్స్ కంపెనీలు తమ పథకాలను త్వరితగతిన ప్రవేశపెట్టడానికి అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు.బీమా నియంత్రణా సంస్థ చేస్తున్న అనేక మార్పులు ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అనుకూలంగా ఉన్నాయనే విమర్శను తోసిపుచ్చలేం. ఆరోగ్యబీమా వంటి పథకాలలో ఉన్న కఠిన నిబంధనలను తొలగించి పాలసీదారులు తమ ప్రయోజనాలకి అనుగుణంగా పథకాలను ఎంపిక చేసుకునే విధంగా సులభతరం చేయడం జరిగిందని పేర్కొన్నప్పటికీ ఆరోగ్యబీమా ప్రీమియంపై 18శాతం జిఎస్టీని విధించడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యం. పట్టాదారుడు తాను చేసిన ఇన్సూరెన్స్ పాలసీ కవరేజికిసంబంధించిన వివరాలను తెలుసుకునేందుకు వీలుగా ఖాతాదారుల సమాచారపత్రం ఇచ్చేలా నూతన నిబంధనలు రూపొందించడమైనది. 2024 స్విస్‌రీ సంస్థ నివేదిక ప్రకారం 2024-2028 రాబోయే ఐదు సంవత్సరాలలో భారతదేశం మొత్తం ఇన్సూరెన్స్ ప్రీమియం ఆదాయం 7.1 శాతానికి పెరుగుతుందని, ఇది అంతర్జాతీయంగా చూసినప్పుడు 2.4శాతంగా ఉంటుందని ఆర్థికసర్వేలో పేర్కొన్నారు. జి-20 దేశాలుగా చూసినప్పుడు భారతదేశ బీమా పరిశ్రమ అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్నది. 2023 సంవత్సరం నాటికి భారతదేశ జిడిపిలో 3.8 శాతంగా ఉన్న బీమా వ్యాప్తి 2035 నాటికి 4.3 శాతానికి చేరుతుందని నివేదికలో పొందుపరిచారు. లైఫ్ ఇన్సూరెన్స్ వ్యాపార అభివృద్ధికి పెరుగుతున్న మధ్యతరగతి, యువతరం వారుతీసుకుంటున్న టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీలవంటివి ప్రధాన కారణంగా భావించవచ్చు.సాధారణ బీమాప్రీమియం ఆదాయం 2024-25 సంవత్సరాల మధ్యకాలంలో సరాసరి 8.3 శాతంగా పెరుగుతుందని,ఆర్థిక వృద్ధిరేటు, బీమా ఉత్పత్తులపంపిణీ విధానాలలో వచ్చినమెరుగుదలలు నియంత్రణా వ్యవస్థల అనుకూల ధోరణులు, ఇస్తున్న మద్దతు దీనికి దోహదం చేస్తుందని సర్వేపేర్కొంది.రాబోయే దశాబ్దానికి ప్రీమియం ఆదాయం రెట్టింపు అవుతుందని బీమా వ్యాప్తి 4.5 శాతానికి చేరుతుందని అంచనా. ఈ విధంగా ఇన్సూరెన్స్‌వ్యాప్తిలో మెరుగుదల జరగాలంటే బీమా పాలసీదారునికి అనువుగా, స్నేహపూర్వకంగా సేవలందించాలి. 2023లో ఐఆర్‌డిఎఐకు రెండులక్షల కంప్లయింట్స్ చేరాయి. వీటిలో 50శాతం మేర ఫిర్యాదులు పాలసీదారుల అవసరాలకు అనువైన పాలసీలను అమ్మకపోవడం, అనైతికవ్యాపార పద్ధతులకు సంబంధించినవే. సాధారణ బీమా రంగానికి సంబంధించి వచ్చిన ఫిర్యాదులలో 66 శాతం క్లయిమ్‌లు పరిష్కారానికి సంబంధించి జరుగుతున్న జాప్యం, క్లయిమ్స్‌ను నిరాకరించడం వంటివి. పాలసీదారుల ప్రయోజనాలకి భంగం కలిగిస్తున్న ఇన్సూరెన్స్ ప్రీమియంపై జిఎస్టీను రద్దు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఎంతైనా ఉంది. ఇన్సూ రెన్స్ పాలసీల ప్రీమియంకు ఇన్‌కమ్‌టాక్స్ రాయితీ ఇచ్చేలా ప్రత్యేక చట్టం చేయాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# అసెంబ్లీ ఎన్నికల్లోను మనదే విజయం



## అతివిశ్వాసానికి పోవద్దు.. ఎన్డీయే వైఫల్యాలు ఎండగడదాం

### పార్లమెంటరీ పార్టీ సమావేశంలో సోనియాగాంధీ

**న్యూఢిల్లీ,జులై 31:** ప్రధానమైన రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు వస్తున్నందునపార్టీ కేడర్‌ను క్షేత్రస్థాయినుంచి చైతన్యం చేసేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు అవసరమని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీచైర్‌పర్సన్‌సోనియా గాంధీ అభిప్రాయపడ్డారు. ప్రజల మద్దతు మనవైపే ఉందని, మనకు వాతావరణం సానుకూలంగా ఉందని అలా అని మితిమీరిన విశ్వాసం వద్దని ఆమె నాయకులకు సూచించారు. లోక్‌సభ ఎన్నికల్లోనే మనపట్ల ప్రజలకు ఉన్న అభిమానం ద్యోతమకమయందని అలాగని అతివిశ్వాసంతో వెళ్లవద్దన్నారు. క్షేత్రస్థాయినుంచి మళ్లీ పార్టీని బలోపేతం చేసుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెపుతూ అధికార పార్టీ వైఫల్యాలను కూడా ఆయా రాష్ట్రాల్లో ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. మనం కష్టపడి పనిచేస్తే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా విజయం మనదేనని ఆమె ధృఢంగా పలికారు. పార్టీఅనేక స్థానాల్లో ఓటమి చెందినప్పటికీ నరేంద్రమోడీ ప్రభుత్వం, ఆపార్టీ ఇప్పటికీ పాఠాలు నేర్చుకోలేదని లోక్‌సభ ఎన్నికల్లో వారి క్షీణత ఇందుకు నిదర్శనమని సోనియా అన్నారు. మతాలను విభజించి విద్వేషాలను రెచ్చగొట్టడం, విభిన్న మతాలను వేరుచేసి విద్వేషాలు రగిలించడం ఆపార్టీప్రధాన లక్ష్యం అన్నారు.

అదృష్టం కొద్దీ సుప్రీంకోర్టు సరైన సమయంలో జోక్యంచేసుకుందని ఆమె అన్నారు. ఉత్తరప్రదేశ్; ఉత్తరాఖండ్‌ప్రభుత్వాలు కన్వర్ యాత్రపరంగా జారీచేసి ఉత్తర్వులను సుప్రీం అడ్డుకోవడం కొంత ఊరటనిచ్చిందని అన్నారు. అయితే ఇది కేవలం తాత్కాలికం మాత్రమేనని ఇపుడు నిబంధనలు ఎలా ఆకస్మికంగా మారాయో చూడాలని ఆమె సూచించారు. ప్రభుత్వంలో పనిచేస్తున్న ఉద్యోగులుసైతం ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాల్లో పాల్గొనవచ్చున్న సరళీకృత ఉత్తర్వులు జారీ చేయడం వెనుక మతపరమైన ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే లక్ష్యంగా ఉందన్నారు. నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయని పార్టీ నాయకులు లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి లభించిన ప్రతిష్టను మరింత ఇనుమడింపచేస్తే కచ్చితంగా గెలుపు మనదేనన్నారు.

హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీలతో పాటు జమ్ముకాశ్మీర్‌లకు కూడా ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున రాష్ట్ర పార్టీ యూనిట్‌లను మరింతగా పటిష్టంచేయాలన్నారు. కేంద్ర బడ్జెట్‌ను ఆమె నిశితంగా విమర్శించారు. రైతులు, యువత డిమాండ్లను నిర్లక్ష్యంచేసిందని, వారి ఆశలనుపూర్తిగా నిరాశపరిచిందన్నారు. దేశం మొత్తం లక్షలాది మంది ప్రజలు నిరుద్యోగం,ధరల పెరుగుదలతో సతమతం అవుతుంటే ప్రధానిమోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌లు మాత్రం బడ్జెట్ భేషుగ్గా ఉందని, అన్నివర్గాలప్రజల సంక్షేమానికి రూపొందించామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటుగా ఉందన్నారు.



## కేరళకు కొండచరియల ముప్పు

# ముందే హెచ్చరించాం

### రాజ్యసభలో హోంశాఖ వివరణ

**న్యూఢిల్లీ,జులై 31:** భారీ వర్షాలు వరదల కారణంగా కేరళలో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని ఈనెల 23వ తేదీనే కేరళ ప్రభుత్వాన్ని హెచ్చరించామని రాజ్యసభలో కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా వెల్లడించారు. కేరళ ప్రభుత్వాన్ని వారం క్రితమే కేంద్రం హెచ్చరించిందని వాయనాడు వంటిప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ ముందస్తుహెచ్చరికలతోనే కేంద్రం ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలను కేరళకు పంపించిందని దక్షిణాది రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందన్న వాతావరణ హెచ్చరికలు కూడా తెలియజేసినట్లు తెలిపారు. కేరళకు ముందుగానే తొమ్మిది ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలను పంపించినట్లు తెలిపారు. కేరళ ప్రభుత్వం సకాలంలో అక్కడి జనావాసాలనుంచి ప్రజలను ఖాళీ చేయించడంలో విఫలం అయిందని అమిత్‌షా రాజ్యసభలో తెలిపారు. ప్రపంచంలో నాలుగు దేశాల్లోనే ఎప్పటికప్పుడు ప్రకృతి వైపరీత్యాల ముప్పును ముందుగానే గుర్తించే వ్యవస్థలున్నాయని, కనీసం వారం రోజులు ముందుగానే సమాచారం తెలుసుకునే వ్యవస్థలు మనకు ఉన్నాయని, ఆ నాలుగుదేశాల్లో భారత్‌కూడా ఒకటని కేంద్రమంత్రి వివరించారు. ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు వచ్చిన వెంటనే కేరళప్రభుత్వం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుని ఉండి ఉంటే భారీస్థాయి ప్రాణాపాయంనుంచి తప్పుకునే అవకాశం ఉండదని అమిత్‌షా వివరించారు. కేరళ ప్రభుత్వానికి నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని, వయనాడు ప్రమాదంనుంచి బయటపడేందుకు అన్ని విధాలుగా సహకరిస్తామని సాయం అందిస్తామని తెలిపారు. కేంద్ర మంత్రి జార్జికురియన్ ఇప్పటికే వాయనాడును సందర్శించారని, ప్రధానిమోడీ వాయనాడు పరిస్థితిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని హోంమంత్రి తెలిపారు.

ఉన్నతస్థాయిలో కేంద్ర ప్రభుత్వం పర్యవేక్షణ చేస్తోందని, ప్రధానిమోడీ స్వయంగా సమీక్షిస్తున్నారని, అంతేకాకుండా ముప్పు, ముంపు ప్రాంతాలకువెళ్లాలని ఆదేశం చారని హోంశాఖలో రెండు కంట్రోల్‌రూమ్‌లు కూడా ఏర్పాటు చేసామని, నిరంతరం పనిచేస్తుం టాయని ఆయన అన్నారు. ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ సహాయక చర్యల్లో నిమగ్నంఅయ్యాయని, ఆర్మీ సిబ్బంది ఎక్కువ సంఖ్యలోపంపించారని, రెండు ఎయిర్‌ఫోర్స్ హెలికాప్టర్లు కూడా అక్కడకు చేరుకుని సహాయ చర్యల్లో పాల్గొన్నట్లు తెలిపారు.



## వీధికుక్కల ఏరివేతకోసం

# టర్కీలో కొత్త చట్టం

### ప్రతిపక్షాలు, జంతుప్రేమికుల నిరసన

**అంకారా, జులై 31:** టర్కీ వీధుల్లో మిలియన్ల కొద్దీపెరిగిపోతున్న వీధి కుక్కలను తొలగించేందుకు టర్కీ ప్రభుత్వం కొత్త చట్టం అమలుకు తెచ్చింది. టర్కిష్ గ్రాండ్ నేషనల్ అసెంబ్లీ ఈ చట్టాన్ని యుద్ధప్రాతిపదికన ఆమోదించింది. వచ్చే వేసవిలోపే ఈ చట్టం అమలుకు తీసుకువచ్చే లక్ష్యంతో టర్కీ అధికార ప్రభుత్వం ఈ జాగిలాల తొలగింపు చట్టాన్ని ఆమోదించింది. దీనిపై జంతుప్రేమికులు, హక్కుల కార్యకర్తలు భారీ ఎత్తున నిరసన ప్రకటించారు. ఈ చట్టం అమలుకువస్తే వీధి శునకాలను తొలగించడం లేదా చంపడం నిర్మూలించడం వంటిపనులు విధిగాచేస్తారని అందుకు ప్రభుత్వం మూల్యం చెల్లించాల్సి ఉంటుందంటూ నిరసన తెలిపారు. ఈచట్టాన్ని వెంటనే రద్దుచేయాలని లేనిపక్షంలో ప్రభుత్వం అందుకు మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. అధ్యక్షుడు ఎర్డోగాన్ మాట్లాడుతూ దేశంలో పెచ్చుమీరుతున్న వీధి కుక్కల బెడదను నివారించేందుకు ఈ కొత్తచట్టం అనివార్యం అవుతున్నదని పేర్కొన్నారు. అయితే వీధి కుక్కల పెరుగుదల అంశం మాత్రం ఈ బిల్లులోప్రస్తావన చేయలేదు. ఇస్తాంబుల్‌లోని ఇసషేన్ స్క్వేర్‌లో వందలాదిమంది గుమికూడి ప్రభుత్వానికి నిరసన తెలిపారు. ఈ చట్టాన్ని మేం వీధుల్లో రాస్తామని, వీధి జాగిలాలపట్ల సానుభూతి ప్రజల్లో పెంచుతామని అన్నారు. అలాగే రాజధాని అంకారా నగరంలో జంతుప్రేమికులు మున్సిపల్ కార్యాలయాల ఎదుట భారీ స్థాయిలో నిరసన ప్రదర్శించారు.

# విషాదం జరిగిన తర్వాతనే రెడ్‌అలర్ట్



## అమిత్‌షా వ్యాఖ్యలపై కేరళ సిఎం విజయన్ కౌంటర్

**తిరువనంతపురం, జులై 31:** కేరళలో భారీ వర్షాలు కొండచరియలు విరిగిపడటం గురించి ముందుగానే రెడ్ అలర్ట్ పంపించామని ఆరాష్ట్రం పట్టించుకోలేదని కేంద్రహోంమంత్రి అమిత్‌షా ప్రకటించడంపై కేరళముఖ్యమంత్రి పినరయి విజయన్ ఖండించారు. వయనాడు దుర్ఘటన జరిగిన కొన్ని గంటల తర్వాత రెడ్ అలర్ట్‌లు వచ్చాయని తెలిపారు. అయితే రెస్క్యూవర్క్ కొనసాగుతున్న తరుణంలో ఇది నిందించుకునే సమయం కాదని ఆయన హితవు పలికారు. వయనాడులో 115 నుంచి 204 మిల్లీమీటర్ల వర్షాలు కురుస్తాయని కేంద్ర ప్రభుత్వ వాతావరణ శాఖ హెచ్చరిక జారీచేసిందని విజయన్ తెలిపారు.

తర్వాత 48 గంటల్లో 572 మిల్లీమీటర్ల వర్షం కురిసిందన్నారు. కొండచరి యలు విరిగిపడిన రోజు కేవలం ఆరెంజ్ అలర్ట్ మాత్రమే జారీచేసారన్నారు.విషాదం సంభవించే ముందు ఆప్రాంతంలో ఒక్కసారి కూడా రెడ్ అలర్ట్ ప్రకటించలేదని, కొండచరియలు విరిగి పడిన తర్వాత మాత్రమే ఉదయం ఆరు గంట లకు వారు రెడ్ అలర్ట్‌ప్రకటించారన్నారు. ఈనెల 30,31 తేదీల్లోనే గ్రీన్‌అలర్ట్‌ను జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఈనెల 29న జారీ చేసిందన్నారు. చిన్నపాటి కొండచరియలు విరిగిపడటం రాళ్లపేలుళ్లు సంభవించే అవకాశం ఉందని చెప్పిందన్నారు.

అయితే అప్పటికే భారీ వర్షం కురిసిందని, కొండచరియలు విరిగిపడ్డాయన్నారు. 23నుంచి 29వరకూ వరద హెచ్చరికలు జారీచేసే బాధ్యత ఉన్న కేంద్ర జలసంఘం, ఎలాంటి హెచ్చరికలు జారీచేయలేదని ఈ వాస్తవాలకు విరుద్ధంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పార్లమెంటుకు సమాచారం ఇచ్చారని విజయన్ విమర్శించారు. కాగా ఈప్రమాదంలో ఇప్పటివరకూ 144 మందిమృతదేహాలు వెలికితీసామని, 191 మంది ఆచూకీ లభించలేదని అన్నారు. 5500 మందిని రక్షించామన్నారు 8వేలమందికిపైగా బాధితులను 82 శిబిరాలకు తరలించినట్లు వెల్లడించారు.

# వయనాడులో పోర్టబుల్ వంతెనలు

### రెండో ప్రపంచ యుద్ధంలో వాడిన బెల్లీ బ్రిడ్జిలు

**న్యూఢిల్లీ, జులై 31:** భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడి భీభత్సం సృష్టించడంతో కేరళలోని వయనాడు అతలాకుతలం అయింది. కొండచరియలు విరిగిపడిన ప్రాంతాలనుంచి ప్రజలను రక్షించేందుకు సహాయక బృందం తాత్కాలిక వంతెనలను ఉపయోగిస్తోంది. రోడ్డు మార్గాలు ధ్వంసమై రాకపోకలకు వీలులేని ప్రాంతాల నుంచి వీటిద్వారా ప్రజలను తరలిస్తున్నారు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో ఉపయోగించిన వీటిని బేలీ వంతెనలు అని పిలిచేవారు. వయనాడులోని ప్రభావితప్రాంతాలకు ఈపోర్టబుల్ వంతెన నిర్మాణానికి కావాల్సిన పరికరాలను ఢిల్లీ, బెంగళూరులనుంచి రప్పించారు. ఆర్మీబృందం బ్రిడ్జల నిర్మాణంచయేపట్టిందని కేరళ మంత్రి కె రాజన్‌మీడియాకు తెలిపారు. సహాయక చర్యలకు ఇవి ఎంతో కీలకమన్నారు. కొండచరియలు విరిగిపడటంతో రోడ్డుమార్గాలు ధ్వంసమైన ప్రాంతాల్లో చిక్కుకున్న ప్రజలను తరలించేందుకు పోర్టబుల్‌బ్రిడ్జలను వాడిన దృశ్యాలు కూడా ఆర్మీ ఇపుడు సోషల్ మీడియాలో పోస్టుచేసింది. రెండోప్రపంచ యుద్ధంలో బ్రిటిషన్లు ఈ పోర్టబుల్ వంతెనలను అభివృద్ధిచేసారు. వీటిలో ఉపయోగించే పరికరాలను ఒక ప్రాంతంనుంచి మరొక ప్రాంతానికి సులువగా సరఫరాచేయవచ్చు. వాటిని



అసెంబుల్‌చేసేందుకు ప్రత్యేక టూల్స్ అవసరం ఉండదు. ప్రకృతి విపత్తు సమయంలో తాత్కాలిక నడక మార్గాలుగా ఉపయోగిస్తున్నారు. యుద్ధం సమయంలో ఈ వంతెనలను రూపొందించడంలో కీలకంగా వ్యవహరించిన బ్రిటిష్ వార్ ఆఫీస్‌లోని సివిల్ షర్వెంట్ డొనాల్డ్ బెలీపేరుమీదుగా వాటిని అలా పిలుస్తున్నారు. అప్పుడు నిర్మించిన ఈ వంతెనలు ట్యాంకుల బరువును కూడా మోయగలిగే సామర్థ్యంతో ఉన్నాయని అవిలేకపోతే మనంయుద్ధం గెలిచే వారమే కాదని బ్రిటన్ ఫీల్డ్ మార్షల్ విస్కౌంట్ బెర్నార్డ్ మోంటహ్‌గొమెరీ అభిప్రాయం వ్యక్తంచేసారు.

# ఇరాన్‌లో హమాస్ ఛీఫ్ హనియా హత్య!



**టెహ్రాన్, జులై 31 :** హమాస్‌కు భారీ ఎదురు దెబ్బ తలింది. ఆ సంస్థ ఇస్మాయిల్ హనియా ఇరాన్ టెహ్రాన్‌లో జరిగిన దాడిలో మరణించాడు. గత కొన్ని నెలలుగా ఇజ్రాయెల్‌తో పోరాటం చేస్తున్న హమాస్‌కు భారీ ఎదురు దెబ్బ తగిలింది. ఈ సంస్థ చీఫ్ ఇస్మాయిల్ హనియా ఇరాన్‌లో హత్యకు గురయ్యాడు. ఈ విషయాన్ని ఇరాన్ ప్రభుత్వం మీడియా సంస్థ ప్రెస్ టీవీ బుధవారం ప్రకటించింది. ఇస్లామిక్ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. దీనిని ఇజ్రాయెల్ దాడిగా అభివర్ణించింది. టెహ్రాన్‌లోని ఇంటి వద్ద జరిగిన దాడిలో హనియా, ఆయన బాడీగార్డ్ మృతి చెందినట్లు పేర్కొంది. ఆయన ఇరాన్ నూతన అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్ ప్రమాన స్వీకార కార్యక్రమానికి హాజరై ఇంటికి వచ్చిన తర్వాత దాడి జరిగినట్లు చెబుతున్నారు. ఈ ఘటనపై దర్యాప్తు మొదలైంది. హనియా మరణంపై హమాస్ పొలిటికల్ బ్యూరో సభ్యుడు ముసా అబు మర్జుక్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'ఇది కుట్రపూరితమైన చర్య. దీనికి బదులు తప్పదు' అంటూ ఇజ్రాయెల్‌పై ప్రతీకార హెచ్చరికలు చేశాడు.

ఇజ్రాయెల్ వైమానిక దాడిలో తమ చీఫ్ మృతి చెందాడని హమాస్ ఆరోపించింది. అటు ఈ హత్య ఘటనను పాలస్తీనా అధ్యక్షుడు అబ్బాస్ తీవ్రంగా ఖండించారు. హనియా మృతి వార్తల కథనాలను అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్ తెలుసుకుంది. అయితే వాటిపై స్పందించేందుకు మాత్రం శ్వేతసౌధం అధికారి ప్రతినిధి నిరాకరించారు. మరోవైపు ఇజ్రాయెల్ మాత్రం ఈ ఘటనపై ఎటువంటి ప్రకటన చేయలేదు. హనియా 1963లో గాజా సిటీకి సమీపంలో ఓ శరణార్థి శిబిరంలో జన్మించాడు. 1980ల చివర్లో తొలి ఇంతిఫాదా సమయంలో హమాస్‌లో చేరాడు. 1990 తొలిసారి హనియా పేరు వెలుగులోకి వచ్చింది. హమాస్ వ్యవస్థాపకుడు అహ్మద్ యాసిన్‌కు ఇతడు అత్యంత సన్నిహితుడు. రాజకీయ పరమైన సలహాలిస్తూ ఆయనకు కుడిభుజంగా మారాడు. అంచెలంచెలుగా ఎదుగుతూ సంస్థలో అనేక ర్యాంక్‌లు చేపట్టాడు. 2004లో ఇజ్రాయెల్ దాడుల్లో అహ్మద్ యాసిన్ హతమైన తర్వాత హమాస్‌లో కీలక పాత్ర పోషించాడు. 2006లో పాలస్తీనాస్టేట్ ప్రధానిగా ఎంపికైన గాజా పట్టిని పాలించాడు. అయితే, 2007 జూన్ పాలస్తీనా నేషనల్ అథారిటీ అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ అతడిని పదవి నుంచి తొలగించారు.



## బీరుట్‌పై ఇజ్రాయెల్ దాడి!

**టెల్‌అవీవ్, జులై 31 :** హెచ్‌బొల్లాపై ప్రతీకార దాడులు తప్పవని మూడురోజులుగా హెచ్చరిస్తున్న ఇజ్రాయెల్ లెబనాన్ రాజధాని బీరుట్‌పై క్షిపణులు ప్రయోగించింది. తమ దేశంపై ఇటీవల రాకెట్ దాడికి పాల్పడి 12 మంది చిన్నారులు, యువత మృతికి కారణమైన హెజ్‌బొల్లా ఉగ్రవాద సంస్థ కమాండర్ ఫాద్ షుక్ర్ లక్ష్యంగా ఈ దాడి జరిపింది. ఈ దాడిలో పలు భవనాలు ధ్వంసమయ్యాయి.

ఓ గుర్తు తెలియని వ్యక్తి మరణించారని, షుక్ర్‌కు ఎలాంటి ప్రాణహాని జరగలేదని హెజ్‌బొల్లా వర్గాలు పేర్కొన్నట్లు సమాచారం. ఫాద్‌ను అంతమొందించడానికి ఇజ్రాయెల్ చేసిన ప్రయత్నం విఫలమైందని అతడు ప్రాణాలతో బయటపడ్డాని లెబనాన్ పలు వార్తసంస్థలు పేర్కొంటున్నాయి. ఓ డ్రోన్ ద్వారా ఇజ్రాయెల్ లక్ష మూడు మిస్సైళ్లను ప్రయోగించిందని లెబనాన్ ఆధ్వర్యంలోని వార్తా సంస్థ ఎన్‌ఎన్‌ఏ వెల్లడించింది. రాజధాని దక్షిణ ప్రాంతంలో శక్తిమంతమైన పేలుడు శబ్దాలు వినిపించాయంది.

ఇరాన్ మద్దతుగల ఉగ్రవాదులకు అది గట్టి పట్టున్న ప్రదేశం. అయితే ఇజ్రాయెల్ అక్రమిత గోలన్ హైట్స్‌లో దాడితో తమకు ఎటువంటి సంబంధం లేదని లెబనాన్ హెజ్‌బొల్లా ఉగ్రవాద సంస్థలో దీర్ఘకాలికంగా ఫాద్ షుక్ర్ పనిచేస్తున్నాడు. సంస్థ ప్రధాన కార్యదర్శి హసన్ నస్రల్లాకు సలహాదారుగా వ్యవహరిస్తున్నాడు. 1983లో బీరుట్‌లోని అమెరికా మెరైన్ కార్ప్స్ బ్యారక్స్‌పై దాడిలో కీలక పాత్ర పోషించాడు. అనాటి ఘటనలో 24 మంది అమెరికా సైనిక సిబ్బంది మృతి చెందారు. షుక్ర్ గురించి సమాచారం అందించిన వారికి అయిదు మిలియన్ల రివార్డు అందిస్తామని అమెరికా ప్రకటించింది.

# పూజా ఖేద్కర్‌పై యుపిఎస్‌సి వేటు



## పరీక్షలకు హాజరుకాకుండా జీవితకాలం నిషేధం

**న్యూఢిల్లీ,జులై 31:** మహారాష్ట్ర పూణెకు చెందిన పూజా ఖేద్కర్‌ను ఐఎఎస్‌గా ఎంపికచేయడాన్ని కేంద్రయూనియన్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్ రద్దుచేసింది. అంతేకాకుండా జీవిత కాలం పాటు ఆమె యుపిఎస్‌సి పరీక్షలు రాయకుండా నిషేధం విధించింది. ఇప్పటికే ఆమె అనేకసార్లు బోగస్ గుర్తింపుతో పరీక్షలురాయడంతో యుపిఎస్‌సి తీవ్రంగా పరిగణించింది. యుపిఎస్‌సి ఇందుకు సంబంధించి ఒక ప్రకటన విడుదలచేసింది. సివిల్ సర్వీస్ పరీక్షల నియమనిబంధనలను పూజా ఉల్లంఘించిందని ఇందుకు సంబంధించి షోకాజ్ నోటీసును కూడా జారీచేసామని యుపిఎస్‌సి వెల్లడించింది. పూజా మనోరమా, దిలీప్ ఖేద్కర్‌లు సివిల్‌సర్వీస్‌పరీక్షలు 2022లో ఈ అభ్యర్థిని సిఫారసుచేసారని ఇందుకు సంబంధించి ఆమె అక్రమమార్గాల్లోనే లబ్ధిపొందినట్లు విచారణలో రుజువయిందని అన్నారు. బోగస్ గుర్తింపు ధృవీకరణను జతచేసినట్లు విచారణలో తేలిందని యుపిఎస్‌సి వెల్లడించింది. 34 ఏళ్ల పూజాఖేద్కర్ ఈనెల 25వ తేదీ నోటీసుకు వివరణ పంపించారని అయితే ఆగస్టు 4వ తేదీవరకూ తనకు గడువు కోరారని యుపిఎస్‌సి ఇందుకు సంబంధించి ఆమెకు ఈనెల 30వ తేదీవరకూ మాత్రమే గడువు ఇచ్చినట్లు కూడా వెల్లడించింది. ఇదే చివరి అవకాశమని,ఎలాంటి గడువు పొడిగింపు ఉండదని కూడా స్పష్టంచేసినట్లు తెలిపారు. గడువులోపు స్పందన రానిపక్షంలో యుపిఎస్‌సి చర్యలు తీసుకుంటుందని కూడా తెలిపింది. గడువులోపు ఆమె తన సంజాయిషీ ఇవ్వడంలో విఫలం అయ్యారని ఇందుకు సంబంధించి నియమించిన ప్యానెల్ వివరించింది. యుపిఎస్‌సి వద్ద అందుబాటులో ఉన్న రికార్డులను జాగ్రత్తగా పరీక్షించిందని, సిఎస్‌ఇ 2022 నిబంధనలు పూర్తిగా ఉల్లంఘించారని యుపిఎస్‌సి వెల్లడించింది. అన్ని అంశాలను పరిశీలించిన తర్వాత సిఎస్‌ఇ2022లో ఆమె అభ్యర్థిత్వాన్ని రద్దుచేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే యుపిఎస్‌సి పరీక్షలకు హాజరుకాకుండా ఆమెను శాశ్వతంగా డీబార్‌చేసినట్లు ప్రకటించింది.

పూజాఖేద్కర్ వ్యవహారంతో మొత్తం 15వేల మంది అభ్యర్థుల డేటాను పరిశలించింది. 2009 నుంచి 2023వరకూ ఎంపికయిన ఐఎఎస్ అభ్యర్థుల డేటాను మొత్తం పరిశీలించారు. పూజా మనోరమ దిలీప్ ఖేద్కర్ తప్ప మరే ఇతర అభ్యర్థులు కూడా సిఎస్‌ఇ నిబంధనలప్రకారం అనేకసార్లు పరీక్షలకు హాజరుకాలేదని అన్నారు. పూజా మనోరమ దిలీప్ ఖేద్కర్ వ్యవహారంలో యుపిఎస్‌సి వద్ద ఉన్న ప్రామాణిక విధానం ప్రకారం ఆమె అనేకసార్లు పరీక్షలకు వచ్చినట్లు గుర్తించలేక పోయిందని ఆమె పేరును మార్చుకోవడమే కాకుండా ఆమె తల్లితండ్రుల పేర్లుకూడా మార్చివేసిందని యుపిఎస్‌సి గుర్తించింది. ఈ ప్రామాణిక స్క్రీనింగ్ వ్యవస్థను పరీక్షించేందుకు మరింత కట్టుదిట్టం చేసినట్లు తేలింది. ప్రతి ఏటా అభ్యర్థులు సమర్పించే వేలాది సర్టిఫికేట్లు సమగ్ర తనిఖీ చేయడం కూడా కష్టమేనని వాటి సహేతుకతను నిర్ధారించడం కూడా సంక్లిష్ట వ్యవహారమని వెల్లడించింది.

# హారిస్‌తో చర్చిస్తానో.. లేదో



### అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్

**న్యూయార్క్, జులై 31:** అధ్యక్ష ఎన్నికల బరిలో ప్రత్యర్థి కమలా హారిస్‌తో చర్చిస్తానో లేనో చెప్పలేనని రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక వార్త ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఈ భేటీకి ఉన్న విలువెంత అని ఆయన ప్రశ్నించారు. 'చర్చిస్తే చర్చిస్తాను. లేదంటే అలా చేయకుండా ఉండటానికి కారణాన్ని చెబుతాను' అని అన్నారు. విలేకరి పదే పదే నొక్కి అడిగినప్పుడు ఆయన ఈ మేరకు స్పందించారు. తానెవరో, హారిస్ ఏమిటో అందరికీ తెలుసునన్నారు. రాష్ట్రాల్లో ఓటింగ్ మొదలయ్యేందుకు ముందే ఎలాంటి ముఖాముఖి అయినా జరగాల్సిన అవసరం ఉందని చెప్పారు. కమలా ముఖాముఖి చర్చకు ట్రంప్ భయపడుతున్నారని ఆమె ఎద్దేవా చేస్తోంది. ఈ సారి తాను ఎన్నికైన తర్వాత క్రైస్తవులు ఇకపై ఎంతమాత్రం ఓటు వేయడానికి వెళ్లాల్సిన అవసరం ఉండదని ఒక కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలపై ట్రంప్ సమాధానం చెప్పాల్సి రావడం కూడా మరో కారణమని పేర్కొంటోంది. తనపై జరిగిన హత్యాయత్నాన్ని టీవీలో ప్రత్యక్ష ప్రసారంలోచూపితన సతీమణి మెలనియా ఆందోళనక గురయ్యారని, కాసేపు ఏమీ మాట్లాడలేకపోయారని ట్రంప్ చెప్పారు. ఆ ఘటన తర్వాత కూడా తాను బహిరంగ ర్యాలీల విషయంలో వెనకడుగు వేయనని స్పష్టం చేశారు.పౌరహక్కుల కోసం ఉద్యమించడంలో అగ్రగణ్యురాలైన ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ స్ఫూర్తిదాయక నేత అని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పేర్కొన్నారు.

# కేరళ సిఎం సహాయ నిధికి అదానీ, విక్రమ్ భారీ విరాళాలు

**తిరువనంతపురం, జులై 31:** వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో దాదాపు 180 మందికిపైగా మృతిచెందినఘటన యావత్ దేశాన్ని కలిచి వేస్తోంది. ఈ క్రమంలో బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వంతో పాటు దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు ముందుకు వస్తున్నారు. వయనాడ్ విషాదంపై అదానీ గ్రూప్ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఇలాంటి సమయంలో కేరళ ప్రజలకు అదానీ గ్రూప్ అండగా నిలబడుతుందని అన్నారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు రూ.5 కోట్ల విరాళం ప్రకటించారు. అదానీ గ్రూప్‌తో పాటు, ఆర్పీ గ్రూప్ రవి పిళ్లై, లూలు గ్రూప్ ఇంటర్నేషనల్ చైర్మన్ ఎంఎయూసఫ్, అలీ, కల్యాణ్ జువెలర్స్ ఛైర్మన్ ఎండి టిఎస్ కల్యాణ రామన్‌లు కూడా ఒక్కొక్కరూ రూ.5 కోట్ల విరాళాన్ని సిఎం సహాయనిధికి అందిస్తున్నట్లు ప్రకటించారు. వయనాడ్ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను ఆదుకునేందుకు సిఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.20లక్షలు విరాళంగా ఇస్తున్నట్లు నటుడు విక్రమ్ ప్రకటించారు.

# పాలస్తీనాను పోలియో మహమ్మారి ప్రాంతంగా ప్రకటించిన గాజా!

**గాజా, జులై31:** పాలస్తీనా ప్రాంతలో పోలియో మహమ్మారి కలకలం రేపుతోంది. పాలస్తీనా ప్రాంతాన్ని పోలియో మహమ్మారి ప్రాంతంగా గాజా ఆరోగ్యశాఖ ప్రకటించింది. ఇజ్రాయెల్ సైనిక చర్య వల్ల ఇక్కడ ఆరోగ్య మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయని.. ఈ పరిస్థితులు వైరస్ పునరుజ్జీవానికి దారి తీశాయిని ఆరోపించింది. దక్షిణ ఖాన్ యూనిస్ ప్రాంతంలో సేకరించిన మురుగు నీటి నమూనాల్లో సిపివి2 రకం కనిపించిందని ఆరోగ్యశాఖ ప్రకటించింది. ఏవైనా పోలియో కేసులు నమోదయ్యాయా అనే వివరాలను వెల్లడించలేదు. అయితే వైరస్ ఉనికి, గాజా స్ట్రిప్ సహా పొరుగు దేశాల్లోని నివాసితులకు ఆరోగ్యముప్పు. ప్రపంచ పోలియో నిర్మూలన కార్యక్రమానికి ఎదురుదెబ్బ అని పేర్కొంది.

# దొంగలు బాబోయ్ దొంగలు సీసీ కెమెరాలు ఉన్నా... నో ఫియర్




ప్రభాతవార్త తణుకు రూరల్ : 30 సీసీ కెమెరాలు, 30 మంది కానిస్టేబుళ్లు, ఇద్దరు సబ్ ఇన్స్ పెక్టర్లు, అయినా ఇవేమీ తణుకు పట్టణంలో దొంగతనాలు జరగకుండా ఆపలేకపోతున్నాయి. ఐ లవ్ మై తణుకు అంటూ యువత సగం రాత్రి వరకూ రోడ్లమీద తిరుగుతున్నారు. అయినా మోటార్ బైక్ దొంగతనాలు చైన్ స్నాచింగ్ లూ, తాళాలు వేసిన ఇళ్లల్లో దొంగతనాలు వంటివి యదేచ్ఛగా జరుగుతున్నాయి. ఎవడ్రా మనల్ని ఆపేది అంటూ దొంగలు రెచ్చిపోతున్నారు. పట్టణ సి ఐ నాగరాజు తెలిపిన అధికార గణాంకాల ప్రకారం గత సంవత్సరం 12 నెలల్లో ఈ దొంగతనాల కేసులు 60 నమోదు కాగా వాటిలో 39 కేసులను పరిష్కరించి రికవరీ చేశారు ఈ సంవత్సరం ఇప్పటివరకు 13 కేసులు నమోదు కాక వాటిలో ఐదు రికవరీ చేసారు. గత నెల రెండు చైన్ స్నాచింగ్లు జరగగా తక్కువ సమయంలోనే వారిని పట్టుకుని కోర్టుకు అప్పగించారు. గతంలో రెండుసార్లు అంతరాష్ట్ర దొంగలను పట్టుకున్న ఘనత తణుకు పోలీసులకే దక్కగా స్థానిక దొంగలను అరికట్టలేకపోతున్నారు అనే అపవాదు కూడా ఉంది. ఇటీవల కాలంలో పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఇంటి బయట పార్కింగ్ చేసిన వాహనాలను ఎత్తుకుపోతున్నారు. తాజాగా పట్టణంలో ఎనిమిదో వార్డు కొండాలమ్మ గుడి ఎదురుగా నివాసం ఉంటున్న సాయిరాం అనే వ్యక్తికి చెందిన బైకును బుధవారం తెల్లవారుజామున ఇతర వ్యక్తులు చోరీ చేశారు. దుండగులు రెండు





వైర్లను కలిపి బైక్ ను స్టార్ట్ చేయడం చూసి బైక్ యజమానులు ఆశ్చర్యపోతున్నారు. ఈ దృశ్యాలు సిసి కెమెరాలో నమోదయ్యాయి. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సిఐ నాగరాజు ను ప్రభాతవార్త సంప్రదించగా బైక్ దొంగతనాలు తమ దృష్టికి వచ్చాయని సీసీ కెమెరాలు ఫుటేజ్ లో పరిశీలించి వెంటనే దొంగలను పట్టుకుని బైకులను స్వాధీనం చేసుకుంటామని చెప్పారు. ప్రజలు కూడా తమ వాహనాల పట్ల జాగ్రత్త వహించాలని ఫోర్క్ లాక్ తో పాటు గొలుసులతో కూడా తాళాలు వేసుకోవాలని సూచించారు. ఊరికి చివర నివసిస్తున్న ప్రజలను అప్రమత్తం చేయడమే కాకుండా వారి నివాసాల దగ్గర సొంతంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోమని చెప్పడం తో పాటు వారు దూర ప్రాంతం వెళ్ళినప్పుడు వారి నివాస వివరాలను పోలీస్ స్టేషన్లో రిపోర్ట్ చేసి వెళ్ళమనీ ప్రతీ అపార్ట్మెంట్ కు నోటీసులు జారీ చేశామన్నారు. అయినా ప్రజలు కూడా ఈ విషయంలో అజాగ్రత్తగా వ్యవహరిస్తూ దొంగతనం జరిగిన అనంతరం లబోదిబోమంటున్నారనీ సిఐ ఎం నాగరాజు వివరించారు. ఈ దొంగతనాల పట్ల స్పందించిన ఎస్ ఐ లు శ్రీనివాస్, అప్పారావులు సిఐ సూచనల మేరకు పట్టణంలో మరిన్ని కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటామని భరోసానిచ్చారు.

## పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి కళ్యాణం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆషాడ బహుళ ఏకాదశి సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని ఉత్సవమూర్తులకు కల్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు నల్లూరు రవికుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. జంగారెడ్డిగూడెం కు చెందిన చలమచర్ల సత్యనారాయణ దంపతులు ఈ కళ్యాణోత్సవమునకు ఉభయదారులుగా వ్యవహరించారు. కళ్యాణం అనంతరం అర్చకులు ఉభయదారులకు శేష వస్త్రములు ప్రసాదములు అందజేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమ ఏర్పాట్లను కార్యనిర్వహణ అధికారి మానీకల రాంబాబు పర్యవేక్షించారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### జిల్లా వైద్యాధికారి డా: డి మహేశ్వరావు




నరసాపురం ప్రభాతవార్త :బుధవారం జిల్లా వైద్యా శాఖ అధికారి డాక్టర్ డి.మహేశ్వర రావు నరసాపురం అర్బన్ హెల్త్ సెంటర్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలు భాగంగా పట్టణంలో ఎన్టీఆర్ కాలనీ, మునిసిఫ్ స్ట్రీట్ ,అర్బన్ సెంటర్లు పరిశీలించారు. హెల్త్ నేషనల్ ప్రోగ్రామ్స్ అధికారిని పలు ప్రశ్నలు అడిగారు సిబ్బంది విధులలో ఎటువంటి నిర్లక్ష్యం వహించ కుండా సక్రమంగా నిర్వహించాలని కోరారు. వరద ముంపు ప్రాంతమైన పొన్న పల్లి లో ఏర్పాటు చేసిన ప్రథమ వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు . భారీ వర్షాలు వరదలు కారణంగా ప్రజలకు ఎటువంటి అంటువ్యాధులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని వైద్యాధికారి డాక్టర్ డి. మహేశ్వరరావు సిబ్బందికి ఆదేశించారు. ఆయన వెంట నరసాపురం డివిజన్. ఉప వైద్యాధికారి డాక్టర్ వి.ప్రసాద్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వనిత క్లబ్ కు అవార్డులు



ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం యునైటెడ్ కాపు వనిత క్లబ్ అవార్డుల పంట అడబాల గార్డెన్స్ లో యూకే సి అవార్డుల ప్రధానోత్సవం లో నరసాపురం వనితా క్లబ్ బెస్ట్ ప్రెసిడెంట్ గా పుప్పాల ఉమామహేశ్వరి బెస్ట్ సెక్రెటరీగా బండి నాగ వెంకట స్వర్ణలత బెస్ట్ క్లబ్ అవార్డు బెస్ట్ హైయెస్ట్ ప్రోగ్రామ్స్ బెస్ట్ కమ్యూనిటీ సర్వీస్ అవార్డ్ బెస్ట్ సపోర్ట్ పూర్ అండ్ నీడి బెస్ట్ పబ్లిక్ ఇమేజ్ అవార్డ్ బెస్ట్ ఎడ్యుకేషన్ అవార్డ్స్ ని కైవసం చేసుకుంది ఈ సందర్భంగా వనిత క్లబ్ రీజనల్ చైర్పర్సన్ పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు డాక్టర్ సిరిగినీడి రాజ్యలక్ష్మి అభినందించారు ఈ సందర్భంగా వనితా క్లబ్ కార్యక్రమానికి తన సహాయ సహకారాలు అందించిన పుప్పాల ఉషా కమల నీ డాక్టర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా పేద మహిళలకు నిత్య అవసర సరుకులు అందజేశారు ఈ కార్యక్రమంలో రంగినీడి భరణి పుప్పాల శశికళ సుంకర రాజకుమారి పుప్పాల లక్ష్మి పద్మ కంబాల వెంకటలక్ష్మి తోట అరుణ ఝాన్సీ చంటి మానే నాగమణి తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీల లో నాణ్యమైన ఆహారం ఇవ్వాలి

## - విద్యార్థులను ఆరా తీసిన కలెక్టర్ కలెక్టర్ సహపంక్తి భోజనం




ప్రభాతవార్త ఏలూరు : ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీలలో మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. చింతలపూడి మండలంలో పర్యటనలో భాగంగా బుధవారం జిల్లా వెట్రిసెల్వి స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని మధ్యాహ్నం భోజన పథకాన్ని కలెక్టర్ కె. వెట్రిసెల్వి పరిశీలించి విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీలలో నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. నిర్దేశించిన మెనూ ను తప్పనిసరిగా పాటించాలన్నారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న దుర్గాప్రసాద్ ను భోజనం యొక్క నాణ్యతను మెనూప్రకారం అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా బాలికలతో కొంతసేపు కలెక్టర్ ముచ్చటిస్తూ చిక్కిలు పెడుతున్నారా లేదా అని అడిగారు. దానిని తినడంవల్ల వచ్చే ప్రయోజనాలు ఏమిటని ప్రశ్నించి, ఐరన్ ట్యాబిలెట్లు ప్రతివారం వేసుకుంటున్నారా లేదా అని అడిగారు. దీనివల్ల క్యాలిషియం పెరిగి ఎముకలు ధృఢంగా ఉండి మంచి ఆరోగ్యాన్ని పొందుతారని విద్యార్థులకు కలెక్టర్ తెలియజేశారు.

పాఠశాలలో లైబ్రరీ, ప్లేగ్రౌండ్ గురించి ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్ధులకు పుస్తక పఠనంద్వారా నాలెడ్జిని పెంచుకోవచ్చని అలాగే ఆటల్లో పాల్గొని అంతర్జాతీయ స్థాయిలో మీకు, మీ పాఠశాలకు గుర్తింపు తేవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమానికి ముందు రోజువారీ పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్నం భోజన పథకం మెనూ బోర్డును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం స్థానిక గాంధీనగర్ లోని అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి అక్కడవున్న బాలింతలకు బాలామృతం ప్యాకెట్లను కలెక్టర్ అందజేశారు. అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలతో కలెక్టర్ వెట్రిసెల్వి కాసేపు ముచ్చటించి వారికి అందిస్తున్న పోషక ఆహారం వివరాలను తెలుసుకొని పిల్లలతో కలిసి ఆహారాన్ని తీసుకున్నారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా వారికి నేర్పిస్తున్న విద్యాభోదనలు, రైమ్స్ కలెక్టర్ ఆలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు, ఆయాలను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలకు ప్రభుత్వ అందజేస్తున్న పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ మీ సొంత బిడ్డలలాగా ఆదరించాలని కలెక్టర్ వారికి సూచించారు. నూజివీడు ఆర్డిఓ వై. భవానీశంకరి, జిల్లా పంచాయితీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాధ్, చింతలపూడి నగర పంచాయితీ కమీషనరు రాజు, డిఇఓ ఎస్. అబ్రహాం, ఐసిడిఎస్ పిడి పద్మావతి, డిఎల్ పివోలు, ఈవోపిఆర్డిలు, తహశీల్దార్లు తదితరులు పాల్గొనరు.



# వరద బాధితులకు పరిహారం పంపిణీ



పెనుమంట్ర, జూలై 31, ప్రభాతవార్త: ఆచంట మండలం భీమలాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ గుబ్బల మాధవ్, వైస్ ఎంపీపీ నాగరాజు గ్రామంలో నీటి మునిగిన ఇండ్లకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన రూ.3000/-, వరద బాధితులకు 25 కిలోల బియ్యం, కేజీ ఉల్లిపాయలు, కేజీ ఆలుగడ్డలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుబ్బల మాధవ్ మాట్లాడుతూ ప్రజలు వరదలు బారిన పడటంబాధాకరమని అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న నిత్యవసరాలు, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ బాధితులందరికీ అండగా ఉంటున్నారని అన్నారు.

## బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం..



ఉండి. జులై31. ప్రభాతవార్త.: బాల్య వివాహాలు చట్ట రీత్య నేరమని ఐసిడిఎస్ సిడిపిఓ వాణి విజయరత్నం అన్నారు. ఆకివీడు ప్రాజెక్టు కోలమూరు సెక్టర్ పరిధిలో పాములపర్రు అంగన్వాడి కేంద్రం నందు బాల్యవివాహాలు నేరమని, గృహ హింస వరకట్న వేధింపులు లైంగిక వేధింపులు వంటి చట్టాలపై అవగాహన కార్యక్రమం అంగన్వాడి సూపర్వైజర్ వెంకట నాగలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాణి విజయ్ రత్నం, వెంకట నాగలక్ష్మి హాజరై మాట్లాడారు. బాలికలను కిషోర్ బాలికలను చుట్టూ పరిసరాలకు అనుగుణంగా పెంచాలన్నారు. బాలికలకు చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. సమాజంలో బాలికలు, మహిళలు అనేక వేధింపులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పుట్టినరోజు పత్రాలు, ఆధార్ నమోదు పై అవగాహన కల్పించారు . పీఎం మిషన్ శక్తి 100 రోజులు అవగాహన కార్యక్రమంలో భాగంగా గ్రామ పురవీధుల అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ మంగిన వెంకటలక్ష్మి, బుద్ధన నాగమణి, దువ్వాని జ్యోతి, వైద్య సిబ్బంది జయ మనీ, ఏసు మణి, బి .రాము గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## వరిగేడు లో నేడు పెన్షన్లు పంపిణి చేయనున్న ఎమ్మెల్యే.

అత్తిలి – జులై 31 ( ప్రభాత వార్త ):తణుకు శాసన సభ్యుడు ఆరిమిల్లి రాధాకృష్ణ నియోజకవర్గం లోని 4 గ్రామాల్లో గురువారం జరిగే పెన్షన్ పంపిణీ కార్యక్రమాలలో పాల్గొంటారని అత్తిలి ఎంపిడిఓ సి హెచ్. శ్రీనివాస బాబు తెలిపారు .ఉదయం 6 గంటలకు అత్తిలి మండలం వరిఘేడు గ్రామంలో పెన్షన్ పంపిణీ చేస్తారు. 6.30 గంటలకు తణుకు మండలం ఎర్రనీలిగుంట గ్రామం లో ను, 7.15 గంటలకు తణుకు పట్టణంలోని 28వ వార్డ్ లోను, 8.30 గంటలకు ఇరగవరం మండలం ఇరగవరం గ్రామంలో ను పెన్షన్ పంపిణీ చేస్తారని తెలిపారు.


**ప్రభాతవార్తకు విలేకరులు కావలెను**

తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో విలేకరులుగా పని చేయుటకు ఈదిగువ సెంటర్లలో అనుభవం ఆసక్తి ఉన్నవారు ప్రభాతవార్త విలేకరిగా పనిచేయుటకు కావలెను. ఏలూరు తాడేపల్లిగూడెం ఆచంట పెనుగొండ పెదవేగి భీమడోలు గణపవరం ఆకివీడు పోలవరం చింతలపూడి లింగపాలెం మొగల్తూరు బుట్టాయిగూడెం దెందులూరు పెంటపాడు మండలాలుకు పట్టణాలకు. ఖాళీగా ఉన్న సెంటర్లలో పనిచేయుటకు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కాంటాక్ట్ నెంబర్: 9440374577

# ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రంపా పుల్లాజీ - బార్ అధ్యక్షునిగా బాలాజీ సెక్రటరీగా పుల్లాజీ







నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం న్యాయవాదుల సంఘం అద్యక్షులు గా చేగొండి మోహన బాలాజీ, ప్రధాన కార్యదర్శిగా రంపా పుల్లాజీ ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి, సీనియర్ న్యాయవాది నల్లమిల్లి జోసెఫ్ తెలిపారు.. నరసాపురం న్యాయవాదుల సంఘం కార్యవర్గ ఎన్నికలు బుధవారం నాడు కోర్టు ప్రాంగణంలో నిర్వహించారు.. అలాగే బుధవారం నాటి ఎన్నికల్లో గ్రంధాలయం కార్యదర్శిగా నారిన శ్రీనివాసరావు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల కార్యదర్శిగా మేడిది శ్రీమంత్, మహిళా ప్రతినిధి గా బొడ్డు ప్రగతి ఎన్నికయ్యారని ఆయన వివరించారు.. న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షునిగా కొత్తపల్లి రమేష్, కోశాధికారి గా పూరిళ్ళ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గా కురెళ్ళ సోమ శేఖర్, కార్యవర్గ సభ్యులు గా ఓసూరి జ్యోతి మాంగళ్య, తోట రాజ్య సూర్య లక్ష్మీ, కుంచే దుర్గా భవాని, గోపిరెడ్డి మణి,కురెళ్ళ అన్నపూర్ణ, కె.ఎల్.ఎస్. ఎస్. నాగ శిరీష, ఎం.కాశీనాధ్ లు గతంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని జోసెఫ్ తెలిపారు... ఎన్నికల నిర్వహణ లో న్యాయవాది గొట్టుముక్కల అశీష్ వర్మ కూడా తోడ్పడ్డారని తెలిపారు.



# వైకాపా పాలకులు నిర్లక్ష్యం వల్లే మురుగు కాలువలు అధ్వాన్నం - ఆచంట ఎమ్మెల్యే పితాని

పెనుమంట్ర, జూలై–31, ప్రభాతవార్త: వైకాపా పాలకులు నిర్లక్ష్యం కారణంగానే మురుగు కాలువలు అధ్వాన్నంగా తయారయ్యాయని మాజీమంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మండిపడ్డారు. బుధవారం పోడూరు మండలం మినిమించిలిపాడు, తూర్పు పాలెం, ఆచంట మండలం ఆచంట వేమవరం, పెనుమంచిలి గ్రామాల్లో ముంపి బారిన పడిన పొలాలను పరిశీలించారు. నక్కల కాలువ ఉధృతికి ముంపు గురైన ప్రాంతాలను ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పరిశీలించి రైతులకు ధైర్యాన్ని నింపారు. అధిక వర్షాలు వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణం ఆదుకునే ఉద్దేశంతో మంత్రుల బృందం జిల్లాలోని ముంపు ప్రాంతాలను సందర్శించిందని చెప్పారు. మళ్లీ నారు ముళ్ళు పోసేందుకు 125 రోజుల స్వల్పకాలిక రకాలైన వరి వంగడాలను రైతులకు అందించేందుకు సిద్ధం చేస్తున్నారని అన్నారు. ఎం టి యు 11 53 ఎం టి యు 11 56 పి ఆర్ 126 వంటి రకాలు అనువైన రకాలుగా వ్యవసాయ అధికారులు సూచనల మేరకు రైతులకు విత్తనాల అందించేందుకు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా దాల్వా పంటకు రైతులకు బకాయి రూ.660 కోట్ల రూపాయలు మరో పది రోజుల్లో రైతుల ఖాతాలో జమ చేస్తామని చెప్పారు. ఆచంట నియోజకవర్గంలోని నక్కల డ్రైన్ గొంతేరు మురుగు కాలవలు గత ఐదేళ్ల వైసిపి పాలనలో తూడు చెత్తాచెదారం తొలగించక పోవడంతో ముంపు ఏర్పడిందని అన్నారు. డిసెంబర్ నెలలో కాలువలు మురుగు కాలువలు ఆధునీకరణ పనులు చేపడతామని చెప్పారు నక్కల మురుగు కాలువ శివారు ప్రాంతమైన లక్ష్యం పాలెం లో పురాతనమైన లాగులు శిథిలావస్థకు చేరాయని దీంతో ముంపు సమస్య ఏర్పడుతుందని గుర్తించామని అవసరమైతే ముంపు సమస్య తొలగించేందుకు ఆరు బోర్ల ద్వారా లిఫ్టును ఏర్పాటు చేసి శాశ్వతం ముంపు సమస్య పరిష్కరిస్తామని పితాని సత్యనారాయణ చెప్పారు. రైతులకు నష్టపరిహారం అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టాన్ని అంచిన వేయాలని ఆదేశించారు. పొడూరు మండలం మినిమించిలిపాడు వద్ద శిధిలావస్థకు చేరిన వంతెన ప్రాంతంలో వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డ్రైనేజీ అధికారులను ఆదేశించారు.



# తోటివారికి చేయుత సామాజిక బాధ్యత

## - ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా పిల్లల చదువు నిమిత్తం రూ 5 వేలు సహకారం

భీమవరం జులై 31 ప్రభతవార్త : తోటివారికి ఆపదలో ఉన్నవారికి చేయుత అందించడం సామాజిక బాధ్యత అని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ( అంజిబాబు )అన్నారు. కృష్ణ బలిజ సేవా సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి, టిడిపి బిసి సాధికారిత కమిటీ డైరెక్టర్ గంటా త్రిమూర్తులు పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 38వ వార్డుకు చెందిన అద్దంకి చంద్రగుప్తా వారి పిల్లల చదువు నిమిత్తం రూ 5 వేలు త్రిమూర్తులు సహకారంతో ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా అందించారు. సమాజసేవ భగవత్ సేవతో సమానమని, త్రిమూర్తులు తన పుట్టినరోజు సందర్భంగా ఇటువంటి సహకారం చేయడం అద్వితీయమని అన్నారు. అనంతరం అద్దంకి చంద్రగుప్తా కు రూ 5 వేలు అందించారు. కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, ఇందుకూరి సుబ్రమణ్యంరాజు, గంటా త్రిమూర్తులు, మద్దుల రాము, బదరాల పుల్లేశ్వరరావు, రాట్నాల శ్రీనివాసరావు, యలమంచిలి శ్రీను, వినకొండ వినాయక్, మరపట్ల శ్యామ్, అప్పల బాబు, దుర్గారాజు, రాంబాబు, కోటిపల్లి బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.



# తణుకులో 15.46 కోట్ల పెన్షన్ల పంపిణీకి సిద్ధం

## - తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి



ప్రభాతవార్త తణుకు రూరల్: సెప్టెంబర్ 1వ తేదీన పంపిణీ చేయనున్న వివిధ పెన్షన్ల నిమిత్తం రూ. 15 కోట్ల 46 లక్షల 11 వేల 500 రూపాయల నగదును సంబంధిత అధికారులకు తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా అధికారులతోనూ సచివాలయ సిబ్బందితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరిమిల్లి మాట్లాడుతూ పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఒక మహోత్సవంలా చేయాలని కోరారు. పెన్షన్ ల పంపిణీ మహోత్సవం లో తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ గారు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు (కలవపూడి రాంబాబు), తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారన్నారు. తాను స్వయంగా తణుకు నియోజకవర్గంలో వరిఘేడు , వెల్దరిగుంట, తణుకు పట్టణం మరియు ఇరగవరం గ్రామాల్లో ఫించను పంచాలని నిర్ణయించుకున్నారు. తణుకు నియోజకవర్గం లోని మొత్తం 36,678 పెన్షన్ లకు గాను మొత్తం 15 కోట్ల 46 లక్షల 11 వేల 500 రూపాయల నగదు ను ఆగస్టు 1 తేదీన ఉదయం 6 గంటల నుండి అధికారులు, సచివాలయ సిబ్బంది, కూటమి పార్టీల నాయకులు కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని వివరించారు. తణుకు టౌన్ 8582 పెన్షన్ లకు గాను 3 కోట్ల 71 లక్షల 42 వేల రూపాయలు, తణుకు మండలం 8979 పెన్షన్ లకు గాను 3 కోట్ల 74 లక్షల 89 వేల రూపాయలు,అత్తిలి మండలం 9618 పెన్షన్ లకు గాను 4 కోట్ల 1 లక్ష 74 వేల 500 రూపాయలు, ఇరగవరం మండలం 9499 పెన్షన్ లకు గాను 3 కోట్ల 98 లక్షల 6 వేల రూపాయలను పంపిణీ చేస్తారు.

# శ్రీ శ్యామలాంబ అమ్మవారి హుండీ ఆదాయం రూ 2,66,808లు



కైకలూరు జూలై 31 (ప్రభాతవార్త) కైకలూరు పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ శ్యామలాంబ అమ్మవారికి భక్తులు సమర్పించిన కానుకలను హుండీ తెరిచి లెక్కింపగా 4 నెలల 22 రోజులకు గాను రూ 2లక్షల 66 వేల 808లు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి వి ఎస్ కె శేఖర్ తెలిపారు. మంగళవారం తనిఖీ అధికారి దేవాదాయ ధర్మదాయ శాఖ గుడివాడ వారి పర్యవేక్షణలో ముందుగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపుగా రూ 1,35,558 లు, శ్రీ రామలింగేశ్వర స్వామి హుండీ ఆదాయం లెక్కింపుగా రూ 23,744లు వచ్చినట్లు ఈవో తెలిపారు. ఈ లెక్కింపులో శ్రీమన్నారాయణ గోష్టి సభ్యులు, భక్తులు, ఆలయ సిబ్బంది, అర్చక స్వాములు పాల్గొన్నారు. అదేవిధంగా ఆషాడ మాసం సందర్భంగా కైకలూరు పట్టణంలోని వేలంపేట కమల బృందం, సింహాచలం బృందం అమ్మవారికి ఆషాడ సారె సమర్పించారు. వారికి ఆలయ సిబ్బంది స్వాగతం పలికి పూజా కార్యక్రమాలు జరిపించారు.

# లైంగిక వేధింపులకు కఠిన శిక్షలు.



అత్తిలి – జులై 31 ( ప్రభాత వార్త ): మహిళల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు విధిస్తారని ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు ఎం. శ్రీదేవి తెలిపారు. అత్తిలి మండలం వరిగేడు గ్రా మం లో 100 రోజులు మిషన్ శక్తి కార్యక్రమం క్రింద భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల్య వివాహాలవల్ల కలిగే నష్టాలను వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని వి. రాధిక, ఎంఎస్ కె వై .సత్యశ్రీ , ఆశా వర్కర్ ఎం. మల్లికుమారి , అంగన్వాడీ కార్యకర్తలు కె. మీనా కుమారి ,సి హెచ్ బేబీ , వై. శ్రీదేవి , యూ. సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# అష్టమ పీఠాధిపతి మొహిద్దీన్ భాషా వర్ధంతి.




.అత్తిలి – జులై 31 ( ప్రభాత వార్త ) అత్తిలి విశ్వవిద్యానా విద్యా ఆధ్యాత్మిక పీఠం ఆశ్రమ భవనం లో పీఠం అష్టమ పీఠాధిపతి మొహిద్దీన్ భాషా 35 వ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అష్టమ పీఠాధిపతి గా మొహిద్దీన్ భాషా పలు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శప్రాయులయ్యారని పీఠం ప్రతినిధి నందం తాతయ్య అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని నవమ పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా విభిన్న రంగాలలో సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భం గా వెలగల సుదర్శనరెడ్డి , మాధవి దంపతుల కుమారులు సాయి కాంత రెడ్డి , కృష్ణ కాంత రెడ్డి జ్ఞాపకార్థం పేదలకు దుప్పట్లు పంపిణి చేసారు. పీఠం సభ్యుడు నందం తాతయ్య మనుమరాలు నమశ్రీ అద్వర్యం లో అన్నదానం జరిపారు. పీఠం ప్రతినిధి బొండపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# లంకల్లో కలెక్టరమ్మ

## - ఇంటింటికి వెళ్లి యోగక్షేమాలపై ఆరా..
## - నిత్యవసర వస్తువులు, పశువుల దాణా అందాయా...



గోదావరి వరద తాకిడికి గురైన యలమంచిలి మండలంలోని కనగాయలంక, పెదలంక గ్రామాలలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బుధవారం పర్యటించి, స్థానిక ప్రజలతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తొలుత తూర్పుగోదావరి జిల్లా సఖినేటిపల్లి మండలం చాకలి పాలెం రేవు నుండి పడవలో ప్రయాణించి పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి లంక చేరుకున్నారు. లంక ప్రాంతంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణించి, స్థానికంగా ఉన్న పరిస్థితులను, పంట నష్టంపై ఆరా తీశారు. ప్రభుత్వం అందిస్తున్న 25 కేజీల బియ్యం, ఇతర నిత్యవసర వస్తువులు అందరికీ అందాయా? పశుగ్రాసంకు ఇబ్బంది లేకుండా పశువులు దాణా అందిందా? ఇక్కడ ప్రధానంగా ఏమి పంటలు పండిస్తారు, ఎంత మేర నష్టం జరిగింది తదితర వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. నిత్యవసర వస్తువులు అందరికీ అందాయని, పశువుల దాణాకు ఇబ్బంది లేదని స్థానిక ప్రజలు తెలిపారు. కనగాయలంకలో సుమారు 750 ఎకరాలలో కొబ్బరి తోటలు, తమలపాకులు, కూరగాయలు సాగు చేయడం జరుగుతుందన్నారు. 40 ఎకరాల్లో తమలపాకులు సాగు చేయగా 30 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని, అలాగే 10 ఎకరాల్లో కూరగాయల పంటలు దెబ్బతిన్నాయని, సుమారు 43 మంది రైతుల వరకు నష్టపోయారని సచివాలయం వ్యవసాయ కార్యదర్శి జిల్లా కలెక్టర్ కు వివరాలను అందించారు. పంట నష్టం వివరాలు పక్కగా లెక్కించాలని విఆర్ఓ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కనగాయలంక తుఫాన్ షెల్టర్ భవనం నందు ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపును సందర్శించి గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎవరినైనా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారా, పాము, తేలు, కుక్క కాటుకు సంబంధించిన మందులన్నీ అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. అందరూ ఆరోగ్యంగా ఉన్నారని, ఎవరిని తరలించలేదని, మందులన్నీ అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ కు తెలిపారు. పెదలంక కాజ్ వే, గ్రామంలోని పరిస్థితులను పరిశీలించారు. ఈ పర్యటనలో నరసాపురం ఆర్డీవో యం.అచ్యుత్ అంబరీష్, యలమంచిలి తాహసిల్దార్ సి. హెచ్ విజయశ్రీ, ఎంపీడీవో పి శ్రీనివాసరావు, డిప్యూటీ తాహసిల్దార్ పూడి దేవిడ్ సన్, వీఆర్వో ఎస్.లక్ష్మి, గ్రామ సర్పంచ్ టీ.నాగరాజు, సచివాలయం సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# నేడే విద్యాకమిటి ఎన్నికలకు నోటిఫికేషన్



చాట్రాయి, జులై31,ప్రభాతవార్త : పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ పునర్నిమిచేందుకు అన్ని పాఠశాలలలో ఎన్నికలు నిర్వహించేందుకు షెడ్యూల్ విడుదల చేస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి వి.బ్రహ్మాచారి చెప్పారు. ఆగస్టు ఒకటో తారీకున స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ల పునర్వ్యవస్థీకరణ కోసం ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు అదేరోజు నోటీసు బోర్డులో వాటర్ జాబితా ప్రదర్శన జరుగుతుందని ఆగస్టు 5న వాటర్ జాబితా పై అభ్యంతరాలు వాటిని పరిష్కరించడం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు జరుగుతుందని చెప్పారు. మధ్యాహ్నం మూడు గంటల నుండి నాలుగు గంటల వరకు ఎన్నికల నిర్వహణ కోసం తుది వాటర్ జాబితా ఖరారు చేయడం నోటీసు బోర్డులో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. 8వ తేదీన ఎన్నికల నిర్వహణ పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యుల పునర్వ్యవస్థీకరణ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ముగించటం, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులతో చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నిక మధ్యాహ్నం 1.30 లకు రెండు గంటలకు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు చైర్మన్ వైస్ చైర్మన్ చేత ప్రమాణ స్వీకారం మధ్యాహ్నం మూడు గంటల నుండి 3:30 గంటల వరకు మొదటి స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఇందుకోసం అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని ఆయన చెప్పారు.

# రైతులకు మద్దతుగా సంఘీభావం తెలిపిన మొడియం శ్రీనివాస్



కొయ్యలగూడెం ప్రభాతవార్త జూలై 31: దళారుల చేతిలో మోసపోయిన పోలవరం పాత పట్టిసీమ, కొత్త పట్టిసీమ బంగారమ్మపేట చుట్టుప్రక్కల గ్రామాల రైతులు కష్టపడి పండించినటువంటి మొక్కజొన్నను కొనుగోలు చేసి కోటి 93 లక్షలు రూపాయల సొమ్ము ఇవ్వకుండా గత మూడు నెలలుగా కాలయాపన చేస్తూ న్న దళారి. రైతుల నుండే కొనుగోలు చేసిన మొక్కజొన్నను కొయ్యలగూడెం మండలం గవరవరం పాత టొబాకో బోర్డు గోడౌన్ వద్ద దాచి ఉంచారు అనే సమాచారం తో గత మూడు రోజులుగా 137 మంది రైతులు కలిసి ధర్నాన్ని నిర్వహించారు. విషయం తెలుసుకున్న పోలవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ముడియం శ్రీనివాస్ బాధిత రైతులతో సంఘీభావం తెలిపి, వివరాలు అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు అధైర్యపడవద్దని తమకు అందవలసిన సొమ్ము ను త్వరలో అందేలా కృషి చేస్తానని చారవాణి ద్వారా సమస్యను. వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు శ్రీ అచ్చెన్నాయుడు గారి దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 9(1)తో చదువుకోవలసిన రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు, తేది: 07-03-2024

ఋణగ్రహీతల చిరునామా: మెస్సర్స్ శ్రీనివాస ఆక్వా ఫార్మ్స్, మేనేజింగ్ పార్ట్నర్ : తిరుమారెడ్డి ధర్మరాజు, తండ్రి : సుబ్బారాజు, డి.నెం.7-2-39, మావుళ్ళమ్మపేట, పాలకొల్లు, పశ్చిమ గోదావరి జిల్లా - 534260. శ్రీ కటికిరెడ్డి రామకృష్ణ, తండ్రి : పల్లాలు, డి.నెం.38-19-61/2, పడమర వీధి, శనగపప్పు బజారు, ఏలూరు - 534001, పశ్చిమ గోదావరి జిల్లా. వేరొక చిరునామా : శ్రీ కటికిరెడ్డి రామకృష్ణ, తండ్రి: పల్లాలు, డి.నెం.32-2-21/ఏ, వార్డు నెం.25, పాలిశెట్టి వారి వీధి, సుబ్బరాయుడు గుడి వీధి, పాలకొల్లు - 534260, పశ్చిమ గోదావరి జిల్లా. శ్రీ బంటుపల్లి మల్లిఖార్జునరావు, తండ్రి : సూర్య భాస్కరరావు, డి.నెం.8-75/1, చింతల తోట, వేలివెన్ను గ్రామం, ఉండ్రాజవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా - 534329. శ్రీమతి బంటుపల్లి సుబ్బలక్ష్మి, భర్త : మల్లిఖార్జునరావు, డి.నెం.8-75/1, చింతల తోట, వేలివెన్ను గ్రామం, ఉండ్రాజవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా - 534329.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.06-07-2021న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.06-07-2021 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.2,32,54,519/- (అక్షరాల రెండు కోట్ల ముప్పై రెండు లక్షల యాభై నాలుగు వేల ఐదు వందల పంతొమ్మిది రూపాయలు మాత్రమే) + తేది.07.07.2021 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.05.01.2022న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.11-01-2022న (ఆంధ్రజ్యోతి : పశ్చిమ గోదావరి జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు హన్స్ ఇండియా : విజయవాడ ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.06-07-2021న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

ఆస్తి-1: బంటుపల్లి మల్లిఖార్జునరావు, తండ్రి : సూర్య భాస్కరరావు మరియు బంటుపల్లి సుబ్బలక్ష్మి, భర్త : మల్లిఖార్జునరావు గార్లు తనఖా పెట్టిన స్థిరాస్తి: పశ్చిమ గోదావరి జిల్లా, తణుకు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, తణుకు, ముళ్ళపూడి వారి వీధి వద్ద, ఆర్.ఎస్.నెం.158/8 లోని 298 చ॥గ॥లు లేదా 249.15 చ॥మీ॥లు విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి శ్రీ బంటుపల్లి మల్లిఖార్జునరావు, తండ్రి : సూర్య భాస్కరరావు & శ్రీమతి బంటుపల్లి సుబ్బలక్ష్మి, భర్త : బంటుపల్లి మల్లిఖార్జునరావు గార్లకు చెందినది. (రిజిష్టర్డ్ పార్టిషన్ డీడ్ డాక్యుమెంట్ నెం.6456/2016, తేది.17-10-2016 ప్రకారం). హద్దులు: తూర్పు: మున్సిపాలిటీ రోడ్డు, దక్షిణం: యన్నమని పెద్ద ముత్యన్న మరియు చిట్టూరి సుబ్బారావు గార్ల ఇల్లు, పడమర: దారి, ఉత్తరం: యన్నమని శ్రీనివాసరావు గారి ఇల్లు కొంతమేర మరియు చిట్టూరి భాస్కరరావు గారి స్థలం కొంతమేర.

ఆస్తి-2: శ్రీ కటికిరెడ్డి రామకృష్ణ, తండ్రి : పల్లాలు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి:పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, పాలకొల్లు, పాలిశెట్టివారి వీధి వద్ద డి.నెం.32-2-21/ఏ, ఆర్.ఎస్.నెం.210 లోని 105.15 చ॥గ॥లు లేదా 87.92 చ॥మీ॥లు విస్తీర్ణం గల భూమి అందు క్రింది మరియు మొదటి అంతస్తులతో సహా గల భవనం యావత్తు ఆస్తి శ్రీ కటికిరెడ్డి రామకృష్ణ, తండ్రి : పల్లాలు గారికి చెందినది. (రిజిష్టర్డ్ గిఫ్ట్/సెటిల్‌మెంట్ డీడ్ నెం.5789/2010, తేది.18-09-2010 ప్రకారం). హద్దులు: తూర్పు: మున్సిపల్ లేన్, దక్షిణం: రావూరి నాగేశ్వరరావు గారి ఆస్తి, పడమర : శీల్ల ధర్మ గారి ఆస్తి, ఉత్తరం: రోడ్డు.

తేది: 31-07-2024
ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# మంత్రి అనగానిని కలిసిన చిట్టి బొమ్మ సతీష్ గౌడ్



జీలుగుమిల్లి–ప్రభాతవార్త :ఏజెన్సీ ప్రాంతంలో గౌడులు పడుతున్న ఇబ్బందులపై పోలవరం నియోజవర్గం నుండి జీలుగుమిల్లి మండలం గౌడ సంఘ అధ్యక్షులు చిట్టి బొమ్మ సతీష్ మంత్రి అనగాని సత్య ప్రసాద్ వద్ద చర్చించారు. గత ప్రభుత్వంలో గౌడలకు ప్రజాప్రతినిధులు హామీ ఇవ్వడమే తప్ప నెరవేర్చడం లేదని అన్నారు. అలాగే ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గౌడ జాతిని ప్రభుత్వాలు గుర్తించడంలో నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు.. మంగళవారం అమరావతిలోని మంత్రి అనగాని సత్యప్రసాద్ క్యాంప్ కార్యాలయంలో చిట్టి బొమ్మ సతీష్ గౌడ్ కలిసి సత్కరించి ఏజెన్సీ ప్రాంతంలో గౌడ జాతికి సంబంధించిన గౌడ్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు విన్నవించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఏజెన్సీ ప్రాంతానికి సంబంధించి పర్యటన త్వరలో ఖరారు చేసుకుని సమస్యకు సంబంధించి విషయాలను పరిశీలించి తగు న్యాయం చేసే విధంగా అధిష్టానానికి సిఫారసు చేస్తానని హామీ ఇచ్చినట్లు చిట్టి బొమ్మ సతీష్ గౌడ్ తెలిపారు.

# మిషన్ శక్తి-100 రోజులు కార్యక్రమం



పెనుమంట్ర, జూలై-31, ప్రభాతవార్త: మండల కేంద్రం పెనుమంట్ర పెద్ద చెరువు గట్టు అంగన్వాడీ కేంద్రం-05 నందు మిషన్ శక్తి-100 రోజుల కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మహిళా చట్టాలు, గృహహింస, వన్-స్టాప్ సెంటర్, లైంగిక వేధింపులు, మహిళలపై జరిగే అఘాయిత్యాలు గురించి తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పి వరలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్త కే మంగాయమ్మ, అంగన్వాడి హెల్పర్ కుసుమ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# కాపు సంక్షేమ చింతలపూడి అసెంబ్లీ అధ్యక్షుడిగా 'చీదరాల'



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : కాపు సంక్షేమ సంఘం చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షునిగా చీదరాల మల్లిఖార్జునరావు నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షుడు పూజారి నిరంజన్ సూచనల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీరాములు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. సంస్థ సిద్ధాంతాల ప్రకారం కాపుల ఐక్యత, సంక్షేమానికి కృషి చేయాలన్నారు. పులి శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో త్వరలోనే కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# కేరళ రాష్ట్రంలోని క్షతగాత్రులకు సహకారం అందించండి

## - ఆంధ్రప్రదేశ్ లోని బ్లాండ్ బ్యాంక్స్, రక్తదాతలు ముందుకు వచ్చి ప్రాణాలను కాపాడాలి



భీమవరం జులై 31ప్రభాతవార్త : కేరళ రాష్ట్రంలో జరిగిన వరద ప్రమాద కొండ చర్యల కూలిన బాధితులకు మానవత్వంతో ప్రతి ఒక్కరూ సహాయం చేయాలని పలువురు వక్తలు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరం వెంకట్రామ ధియేటర్ కన్వరెన్స్ హాల్లో కేరళ విపత్తు మరణాలకు సంతాపం చెలుపుతూ క్షతగాత్రులకు సహకారం అందించాలని సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ముఖ్యంగా క్షతగాత్రులకు రక్తం అవసరమని, ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ లోని బ్లాండ్ బ్యాంక్స్, రక్తదాతలు ముందుకు వచ్చి ప్రాణాలను కాపాడాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఈ విషయంలో వరివంతు వారి సహాయ సహకారాలను అందించాలని కోరుతున్నామని అన్నారు. కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, చిరు పవన్ తేజం సేవా సమితి అధ్యక్షులు ఉండపల్లి రమేష్ నాయుడు, యూత్ హాస్టల్స్ జిల్లా కార్యదర్శి మాట్లపూడి సత్యనారాయణ, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ, భట్టిప్రోలు శ్రీనివాసరావు, కొండ్రు శ్రీనివాస్, పులపర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇది జాతీయ విపత్తుగా భావించి ప్రభుత్వాలు ఇచ్చే సహకారాలు ఎంతా ఉన్నా మానవులుగా మనమంతా ప్రాంతీయ భేదం లేకుండా మనవంతు సహకారం అందిద్దామని పిలుపునిచ్చారు. 1979, 1986లో అతి భారీ వరదలు వచ్చాయని, అప్పుడు అనేక రాష్ట్రాల నుంచి ఎంతో మంది సహకారాలు అందించారని గుర్తు చేశారు. భీమవరంలో ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు సహకారంతో రక్త దాతలను సమీకరించి కేరళకు పంపించడానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.

# సెప్టెంబర్ 14 న మెగా లోక్ అదాలత్ - రాజీ మార్గమే రాజమార్గం

## - 4వ అదనపు జిల్లాజడ్జి డి సత్యవతి



తణుకు రూరల్ ( ప్రభాత వార్త) :సెప్టెంబర్ 14 వ తేదీ ఉమ్మడి జిల్లాలోని కోర్టులో ఉన్న ప్రతి చోట జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు చైర్మన్ అండ్ 4వ అదనపు జిల్లా జడ్జి డి సత్యవతి తెలిపారు. రాజీమార్గమే రాజమార్గమనే అంశం ప్రధాన ఎజెండాగా పెండింగ్ లో ఉన్న అన్ని రకాల సివిల్ కేసులను, క్రిమినల్ కేసులను సత్వర రాజీ చేసుకొని ఇరువర్గాలు ప్రయోజనం పొందాలని ఆమె సూచించారు. ఈ అదాలత్ రోజు రాజీపడు క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంక్ బకాయి కేసులు, ఎమ్వీఓపీ ఆక్సిడెంట్ కేసులు, కుటుంబ సభ్యులతో తగాదా కేసులు అనగా ఎంసీ మైంటెనెన్స్, డీవీసి గృహహింస కేసులు, సివిల్ కేసులు, ప్రామిసరి నోటు బకాయి కేసులు, ప్రి లిటిగేషన్ కేసులు గా టెలిఫోన్ బకాయి కేసులు, బ్యాంక్ బకాయి కేసులు రాజీ చేసుకోవచ్చుని, రాజీ యే రాజా మార్గమని, కేసులు జాతీయ లోక్ అదాలత్ లో రాజీ చేసుకొనుట వల్ల విలువైన సమయము, డబ్బు ఆదా అవుతుంది అని చెప్పారు. ప్రతి రోజూ కోర్టులలో ప్రి లోక్ అదాలత్ సిట్టింగ్స్ నిర్వహిస్తున్నారని ఆరోజు కూడా కేసులు రాజీ చేసుకుని అదేరోజు అవార్డు పొందవచ్చుని, భార్య భర్తల కేసులలో ప్రతిరోజూ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భార్య భర్తల కు కౌన్సెలింగ్ పర్మనెంట్ లోక్ అదాలత్ జడ్జి, ఏలూరు నుంచి నిర్వహిస్తున్నారని అందులో కూడా కేసులు రాజీ చేసుకోవచ్చుని, చిన్న చిన్న తగాదాలను రాజీ చేసుకుని గ్రామాలలో ప్రశాంతంగా జీవించాలని, జాతీయ లోక్ అదాలత్ లో సివిల్ కేసులు రాజీ చేసుకోవడంవల్ల కోర్టుకు కట్టిన కోర్టు ఫీజు తిరిగి తీసుకునే అవకాశం ఉందని ఈ అవకాశం కోర్టులలో కేసులు వున్నవారు సద్వినియోగం చేసుకోవాలని అలాగే జాతీయ లోక్ అదాలత్ ల గురించి తెలియని వారికి తెలియ చెప్పాలని కోరారు.

# సొసైటీకి ఉపయోగపడే పరిశ్రమల స్థాపించి దేశానికి ఆదర్శంగా నిలవాలి!

భీమవరం జులై 31ప్రభతవార్త : సొసైటీకి ఉపయోగపడే విధంగా ఇంజనీర్లుగా తయారై మంచి పరిశ్రమల స్థాపించి దేశానికి ఆదర్శంగా నిలవాలని జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ కాకినాడ ఇంచార్జ్ వైస్ ఛాన్సర్ డాక్టర్ కె వి ఎస్ జి మురళీకృష్ణ కాబోయే ఇంజనీర్లకు సూచన చేశారు. భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు నిర్వహించిన ఓరియంటేషన్ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ ఇన్చార్జి వైస్ ఛాన్సర్ డాక్టర్ కె వి ఎస్ జి మురళీకృష్ణ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచే ఫార్మా కంపెనీని ప్రారంభించిన ఒక మహోన్నత వ్యక్తి ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ చేశారని అదేవిధంగా, ఎందరో మేధావులు తమ పరిశోధనలతో సొసైటీ కి ఉపయోగపడే విధంగా చేసిన సేవలను ఆయన వివరించారు. ప్రతి విద్యార్థి తను పలానా సబ్జెక్ట్ అయితేనే విజయాలు సాధించగలనని ఆలోచన చేయటం సరైన పద్ధతి కాదన్నారు. మహనీయులు సాధించిన విజయాలు స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన సూచన చేశారు. విద్యార్థి తన దైనందిన జీవితంలో స్పష్టంగా మాట్లాడటం ,తన అభిప్రాయాలను స్పష్టంగా చెప్పటం, సబ్జెక్టు పై పూర్తి అవగాహన ఏర్పరచుకోవడం, సమయపాలన అన్నిటికీ ప్రాధాన్య ఇస్తేనే ఉన్నత శిఖరాల అందుకోగలరని నొక్కి చెప్పారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ మాట్లాడుతూ తన తాత నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాంట్రాక్టర్లు ఒకరైన సాగి రామకృష్ణంరాజు గ్రామీణ ప్రాంతంలో ఒక ఇంజనీరింగ్ కళాశాల స్థాపించి ప్రపంచానికి వేలాది ఇంజనీర్లను అందిస్తున్న ఘనత ఆ మహోన్నత వ్యక్తికి దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో కళాశాలను మరింతగా ప్రగతి పథంలో నడిపేలా చేస్తామని పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ డా. ఎం జగపతి రాజు, ప్రిన్సిపల్ డా. కె.వి మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ విద్యార్థులకు అధునాతనమైన లేబరేటరీస్తోను, నూతన టెక్నాలజీని అందిస్తూ అన్ని వసతులతో కళాశాల తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్లేస్మెంట్స్ లో కూడా తమ విద్యార్థులు ఎన్నో విజయాలు అందుకుంటున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షులు ఎస్వి రంగరాజు ,వివిధ విభాగాల హెడ్స్ పాల్గొన్నారు. దేశంలోనే ప్రతిష్టాకరమైన కాకినాడ జేఎన్టీయూ ఇన్చార్జి వైస్ ఛాన్సర్గా నియమితులైన డాక్టర్ కె వి ఎస్ జి మురళీకృష్ణ ను కళాశాల యాజమాన్యం తరపున ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థి, సీనియర్ ఐపీఎస్ అధికారి ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ పి హెచ్ డి రామకృష్ణ ఆన్లైన్లో వర్చువల్ గా విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ ఎస్ ఆర్ కే ఆర్ లో నేర్పిన క్రమశిక్షణ వలనే తాను ఉన్నత శిఖరాలను అందుకోగలిగాను అని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఇతవు చెప్పారు.



# వామ్మో ఈ అధికారి తీరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు

కొయ్యలగూడెం ప్రభాతవార్త జూలై 31: మండలం లో బోడిగూడెం గ్రామపంచాయతీ, గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న( వీఆర్వో ) రాజేశ్వరరావు చేతివాటం ఎక్కువ అయిందని, ఇటువంటి లంచగొండి అధికారి మాకు వద్దు అంటూ బోడిగూడెం గ్రామపంచాయతీ అంకాల గూడెం గ్రామ ప్రజలు బుధవారంఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామానికి చెందిన జానపర్తి. నాగమణి మాట్లాడుతూ ఫ్యామిలీ నెంబర్ సర్టిఫికెట్ కోసం ఏడాది కాలం నుంచి తిరుగుతుండగా ఆమె వద్ద నుండి 4వేల రూపాయలు లంచం తీసుకొనగా, మరొక ఆరు వేల రూపాయలు ఇవ్వాలని, నేను ఫోన్ చేసిన చోటికి రమ్మని అంటున్నారని, మహిళ అని కూడా చూడకుండా వీఆర్వో నేను ఫోన్ చేసిన చోటికి నువ్వు రా అని అంటున్నారని నాగమణి తెలిపింది. అంకాల గూడెం గ్రామానికి చెందిన చాపల రమణ అనే మహిళ వద్ద నుంచి పొజిషన్ సర్టిఫికేట్ కోసం 4000 రూపాయలు తీసుకున్నారని, నీకు సర్టిఫికెట్ కావాలంటే మరొక మూడు వేల రూపాయలు ఇవ్వమని వీఆర్వో ఆమెతో తెలుపగా, 3000 రూపాయలు ఇచ్చినా సరే తనకు సర్టిఫికెట్ ఇవ్వలేదని రమణ అనే మహిళ తెలిపింది. బోడిగూడెం గ్రామపంచాయతీ ఒకటో వార్డు మెంబర్ గంట సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ క్యాస్ట్ సర్టిఫికెట్ కోసం



వెళితే నేను చెయ్యను అని చెప్పారని, వీఆర్వో రాజేశ్వరరావు , సచివాలయానికి కూడా రావడం లేదని, ఎందుకు రావడం లేదని అడుగగా, ఇంతకుముందు ఒక గిరిజన కులానికి చెందిన వ్యక్తి వీఆర్వో గా పనిచేసి ఆ సీట్లో కూర్చున్నందున, నేను రావడం లేదని పసుపు నీళ్లు చల్లుకొని ఆ సీట్లో కూర్చోవాలని, ప్రతిరోజు విధులకు హాజరైతే రిజిస్టర్ లో సంతకం చేయాలని, ఆ సంతకం కూడా చేయడం లేదని సుబ్రమణ్యం పేర్కొన్నారు. అదే గ్రామానికి చెందిన దిద్దే సురేష్ మాట్లాడుతూ ఎస్సీ కులానికి చెందిన నాకు క్యాస్ట్ సర్టిఫికెట్ ఇవ్వమని అడగగా ఒక వెయ్యి రూపాయలు లంచం ఇవ్వమని అడిగారని, నా దగ్గర డబ్బులు లేవు అని అన్నందున, నాకు ఇచ్చే క్యాస్ట్ సర్టిఫికేట్ లో బీసీ అని రాశారని, అందువల్ల నేను చాలా ఇబ్బందులు పడుతున్నానని సురేష్ అన్నారు. మాజీ ఎంపీటీసీ కూనపాము రాజారత్నం మాట్లాడుతూ బోడిగూడెం పంచాయతీ పరిధిలో గ్రామ రెవెన్యూ అధికారిగా పని చేసే రాజేశ్వరరావు లంచగొండి అవతారం ఎత్తి బోడిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాల ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, క్యాస్ట్ సర్టిఫికెట్ కావాలన్నా, ఇన్కమ్ సర్టిఫికెట్ కావాలన్నా, పొజిషన్ సర్టిఫికెట్ కావాలన్నా, వేలాది రూపాయలు సామాన్య ప్రజల నుంచి గుంజుకుంటున్నారని, అంతేకాకుండా పొలం పాస్ పుస్తకాలు ఇవ్వాలన్న లక్షలాది రూపాయలు లంచంగా తీసుకుంటున్నారని, ఇటువంటి అవినీతి అధికారి గ్రామంలో పనిచేయడం వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని, వెంటనే విధుల నుంచి తొలగించాలని రాజారత్నం కోరారు. ఈ కార్యక్రమంలో కోమటికుంట. సిద్దయ్య, తాళ్లూరి. శ్యాంబాబు, పులి పోయిన. వీర్రాజు, అద్దేపల్లి. సురేష్, చవ్వాకుల. నాగేశ్వరరావు, సొంగ. వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గౌడ సంఘం నూతన అధ్యక్షులుగా శ్రీవాకారామ్ గోపాల్ గౌడ్

టి.నరసాపురం, జూలై-31, ప్రభాతవార్త: రాష్ట్ర గౌడ సంఘం నూతన అధ్యక్షులుగా శ్రీవాకారామ్ గోపాల్ గౌడ్ పేరును రాష్ట్ర గౌడ సంఘం ప్రస్తుత అధ్యక్షులు అశోక్ గౌడ్ ప్రతి పాదించినట్లు తెలిపారు. మంగళవారం గుంటూరులో రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ అనగాని సత్య ప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిసిన సందర్భంగా వివిధ జిల్లాలనుంచి వచ్చినటువంటి అధ్యక్షులు కార్యదర్శులు , రాష్ట్ర గౌడనాయకులు ఈ నిర్ణయాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో రెవెన్యూ మంత్రి గారు నూతన అధ్యక్షులు శ్రీ వాకారాం గోపాల్ గౌడ్ గారిని శాలువాతో సన్మానించి సత్కరించారు. అదేవిధంగా రాష్ట్ర గౌడ సంఘం గౌరవ చైర్మన్ గా రెవెన్యూ మంత్రి శ్రీసత్య ప్రసాద్ గారిని ఉండాల్సిందిగా శ్రీ అశోక్ గౌడ్ గారు మరియు రాష్ట్రగౌడ నాయకులు కోరగా వారు ఆమోదించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ అశోక్ గౌడ్ గారుమాట్లాడుతూ.. మన గౌడులకు రెవెన్యూ మంత్రి పదవి ఇవ్వడం మనకు గర్వకారణం అన్నారు . గౌడుల సంక్షేమానికి సత్య ప్రసాద్ గారు ఎప్పుడూ ముందు0టారనివారిని అభినందించారు. రాష్ట్ర గౌడ సంఘం



అధ్యక్ష పదవిఈసారి గుంటూరు జిల్లా వారికి ఇవ్వాలనే ఉద్దేశంతో శ్రీ వాకారామ్ గోపాల్ గౌడ్ గారిని రాష్ట్ర అధ్యక్షులుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరు గౌడ సంఘఅభివృద్ధికి బాగా కృషి జేస్తారనిభావించిస్తున్నట్లు తెలిపారు . తన పదవి కాలంఇంకో సంవత్సరం ఉన్నప్పటికిని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.త్వరలోనే నూతన అధ్యక్షులు వారి ఆధ్వర్యంలో జిల్లా రాష్ట్రస్థాయిగౌడ నాయకులతో ఓ సమావేశం ఏర్పాటుజేసి నూతన కార్యవర్గాన్ని నిర్ణయిస్తామన్నారు.

## సెప్టెంబరు 14న జాతీయ లోక్ అదాలత్

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సెప్టెంబరు 14వ తేదీ శనివారం జంగారెడ్డిగూడెం కోర్టు నందు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జంగారెడ్డిగూడెం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కిషోర్ కుమార్ తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం కోర్టు నందు జరిగే జాతీయ లోక్ అదాలత్ లో అన్ని రకాల రాజీ పడదగ్గ సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు , చెక్ బౌన్స్ కేసులు , కుటుంబ తగాదా కేసులు మరియు ఫ్రీ లిటిగేషన్ (బ్యాంకు మరియు బి.ఎస్.ఎన్.ఎల్) కేసులు పరిష్కరించుకోవచ్చు అని ఆయన తెలిపారు . అంతే కాకుండా ఈ జాతీయ లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడం ద్వారా సమయాన్ని , డబ్బుని ఆదా చేసుకోవచ్చని ఆయన తెలిపారు కాబట్టి కక్షి దారులందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకుని కోర్టులో పెండింగు లో ఉన్న తమ కేసులను ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవాల్సిందిగా,



అదేవిధంగా న్యాయవాదులు పోలీసు అధికారులు కక్షీదారులకు జాతీయ లోక్ అదాలత్ పై అవగాహన కల్పించి ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా కృషి చేయాలని ఆయన కోరారు.

## ఎం.ఎం. స్కూల్ విద్యార్థి సంఘం.

అత్తిలి – జులై 31 ( ప్రభాత వార్త ):అత్తిలి మదర్ మర్సెల్లా స్కూలు లో విద్యార్థి నాయకులు ఎన్నికైన సందర్భముగా ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. అత్తిలి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు ముఖ్యఅతిధిగా పాల్గొని విద్యార్థి నాయకులకులచే ప్రమాణ స్వీకారం చేయించారు. వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే క్రమ శిక్షణతో కూడిన నాయకత్వ లక్షణాలను , సేవభావం అలవరుచుకోవాలని అన్నారు. . ఈ కార్యక్రమంలో స్కూలు కరస్పాండెట్ సిస్టర్ జ్యోతి, ప్రిన్సిపాల్ సిస్టర్ ఫిలి కురియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## చలమయ్య ఆర్థిక సహాయంతో 43వ రోజు అన్నా క్యాంటీన్లో అన్నదానం

కైకలూరు జూలై 31 (ప్రభాతవార్త): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ సూచనలతో (యన్.డి.ఏ కూటమి) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటిన్ 43 వ రోజు తెలుగుదేశం పార్టీ నాయకులు బొర్రా చలమయ్య ఆర్థిక సహకారంతో 400 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు పరసా ఏడుకొండలు మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన రోజు నుండి కైకలూరు శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశాలు మేరకు దాతల సహాయంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ 43 రోజుకు చేరుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్(బాబి),రాష్ట్ర తెలుగు



యువత కార్యనిర్వహక కార్యదర్శి పూల రామచంద్రరావు (రాజీ), తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,జిల్లా టిడిపి రజక పాధికారిక డైరెక్టర్ కంచర్ల రామకృష్ణ,తులసి పూర్ణ, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


## ఒలింపిక్స్ లో బోణీ కొట్టిన భారత్ కు అభినందనలు




భీమవరం జులై 31 ప్రభతవార్త : భారత క్రీడా రంగం వర్ధిల్లాలి .. జై భారత్ జై జై భారత్ అంటూ భీమవరం పట్టణంలో ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులతో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో అభినందలు తెలుపుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన రెండో పట్టణ సిఐ జి శ్రీనివాస్ మాట్లాడుతూ పారిస్ లో జరుగుతున్న ఒలంపిక్స్ లో మానుబాకేర్ భారత్ తరుపున మొదటి బోణీ కొట్టడం గొప్ప విజయమని, భారతదేశం గర్వించదగ్గ విషయమని అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు యేలేటి న్యూటన్, కళాశాల ప్రిన్సిపాల్ ఏ అనురాధ మాట్లాడుతూ మిగిలిన విభాగాల్లో అనేక విజయాలు సాధించాలని కోట్లాది మంది భారతదేశ అభిమానులు కోరుకుంటున్నారని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ భారతదేశంలో క్రీడా రంగానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ సహకారం అందిస్తే మరిన్ని విజయాలు సాధిస్తారని అన్నారు. అనంతరం అభిరుచి నుంచి బొంబే స్వీట్స్ సెంటర్ లోని గాంధీజీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ సతీష్, ఏవో సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవుల్లో బీజేపీకి ప్రాధాన్యత కల్పించాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలో ఎన్డీయే కూటమి తరపున నామినేటెడ్ పదవుల భర్తీలో బీజేపీ వారికి ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్‌కు బుధవారం పట్టణ బీజేపీ అధ్యక్షుడు కొప్పాక శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేశారు. జంగారెడ్డిగూడెం పర్యటనకు బుధవారంవిచ్చేసిన ఎమ్మెల్యే రోషన్‌కుమార్‌ను బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నామినేటెడ్ పదవులు దేవాదాయ, ధర్మాదాక శాఖ, గ్రంథాలయ, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటి, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం, అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ పోస్టుల భర్తీలో ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఈ నెల 25న పట్టణ బీజేపీ కార్యవర్గ సమావేశంలో తీర్మానించిన కాపీని, ఎమ్మెల్యే రోషన్‌కుమార్‌కు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణకు అందించారు. 19వ వార్డు ఉప్పలమెట్ట బీజేపీ నాయకురాలు ఘంటా అనూరాధ పప్పుల మిల్లు వెనుక నుంచి ఉప్పలమెట్ట వరకు వెళ్ళే రహదారి అత్యంత దారుణంగా ఉందని, వీధి లైట్లు లేవని, ఆకతాయిలు, మందుబాబులు సాయంత్రం ఐదు దాటాక హంగామా సృష్టిస్తూ



మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్నారని తెలిపారు. అలాగే, బయనేరు బ్రిడ్జి నిర్మాణం వేగవంతంగా పూర్తయ్యేటట్లు, దృష్టి పెట్టాలని, శివాయలం దగ్గరున్న డంపింగ్ యార్డు వల్ల ప్రజలు, భక్తులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డంపింగ్ యార్డును అక్కడ నుంచి తరలించే ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి బ్రహ్మాజీ, తాటికొండ సుధాకర్, వేమూరి శ్రీనివాస్, మాడా రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో సౌకర్యాల కల్పనకు దాతలు ముందుకు రావాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు మెరుగైన ఐద్య సౌకర్యాలను అందించడానికి ప్రభుత్వానికి దాతలు సహకరించాలని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ అన్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో బుధవారం రోగులకు బెడ్స్‌పై బెడ్ షీట్లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బేబి కమల ఇటీవల ఎమ్మెల్యే రోషన్‌కుమార్ దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో స్పందించిన ఆయన టీడీపీ, ఎన్డీయే కూటమి నాయకులకు బెడ్ షీట్లు సమకూర్చాలని కోరారు. ఏడుగురు నాయకులు 450 బెడ్ షీట్లు అందజేశారు. వీటిని బుధవారం ఎమ్మెల్యే రోషన్‌కుమార్ ఆసుపత్రి సీఎస్ఆర్ఎంవో డాక్టర్ వి.రాంబాబుకు అందజేశారు. కౌన్సిలర్ కరుటూరి దేవి 100, బాదరాల నరేష్‌బాబు (జనసేన) 100,



రావూరి కృష్ణ 50, గుమ్మడి చినప్రసాద్ 50, జ్యోత్స్న బిందు 50 బెడ్ షీట్లు అందజేశారు. దాతలను ఎమ్మెల్యే రోషన్‌కుమార్ అభినందించారు. పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ముప్పిడి రాజు హత్యపై సమగ్ర దర్యాప్తు చేయాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో 2021 ఆగస్టు 13వ తేదిన హత్యకు గురైన ముప్పిడి రాజు హత్యపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని బుధవారం జంగారెడ్డిగూడెంలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్‌కు, జనసేన చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ మేకా ఈశ్వరయ్యకు మృతుని తల్లిదండ్రులు ఏసు, మరియమ్మ, కేవీపీఎస్ ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.ఫ్రాన్సిస్ వినతి పత్రం అందజేశారు. జె.శ్రీనివాస్, కొమ్ముకూరి సరోజిని, యడ్లపల్లి సాయమ్మ, జుజ్జవరపు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత స్థానాలకు ఎదగాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : విద్యార్థులు ఒక ఉన్నత స్థానానికి ఎదగాలంటే నేర్చుకోవాలనే తపనతో పాటు ఏకాగ్రత, క్రమశిక్షణ అవసరమని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ అన్నారు. స్థానిక ఎస్‌డీఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ ఎమ్మెల్యే రోషన్‌కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రిన్సిపల్ బోడపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రోషన్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబులు విద్యాశాఖకు ఎంతో ప్రాధాన్యతనిస్తున్నారని తెలిపారు. రూ.10 కోట్లు వంతున కాలేజీలకు ఇస్తున్నారంటే ప్రభుత్వం అందించే సౌకర్యాలను వినియోగించుకుని కష్టపడి ఉన్నత విద్యావంతులు కావాలన్నారు. జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి బి.ప్రభాకరరావు మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం జూనియర్ కళాశాలలో 400మంది విద్యార్థులు ఇంటర్ చదువుతూ ప్రథమ స్థానంలో ఉన్నారన్నారు. ధర్మాజీగూడెం జూనియర్ కళాశాల అభివృద్ధికి ఎమ్మెల్యే రోషన్‌కుమార్ అందిస్తున్న సహకారాన్ని అభినందించారు. జంగారెడ్డిగూడెం జూనియర్ కళాశాలలో ఎంసెట్ కోచింగ్ కూడా



రాబోతుందన్నారు. సభలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ, రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి డాక్టర్ శ్యామ్ చంద్రశేషు, కౌన్సిలర్ కరుటూరి రమాదేవి, వలవల తాతాజీ ప్రసంగించారు. ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు అధ్యక్షోపన్యాసంలో కాలేజీ ప్రారంభించి సంవత్సరాలైనా ఈ ఏడాది స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని భావిస్తున్నట్లు తెలిపారు. అధ్యాకుడు వి.సుబ్బారావు స్వాగతం పలికి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కరుటూరి రమాదేవి, ఈ ఏడాది ఇంటర్‌లో ఉత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థిని ఇందూశ్రీకి రూ.1000లు నగదు, ప్రోత్సాహక బహుమతిగా అందజేశారు. టీడీపీ నాయకులు అబ్బిన దత్తాత్రేయ, పగడం సౌభాగ్యవతి, తెలగారపు జ్యోతి, బొబ్బర రాజ్‌పాల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకులకు సముచిత స్థానం కల్పించాలి



భీమవరం జులై 31 ప్రభతవార్త : భీమవరం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులకు నామినేటెడ్ పదవుల నియామకంలో అత్యధిక శాతం సముచిత స్థానం కల్పించాలని మంగళగిరిలోని టిడిపి రాష్ట్ర కార్యాలయంలోని వినతుల స్వీకరణ ఇన్చార్జిలు రాష్ట్రమంత్రి గొలుసు పార్థసారధి టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి లకు భీమవరం,వీరవాసరం మండలాలు మరియు పట్టణ టిడిపి కమిటీల అధ్యక్ష ప్రధాని కార్యదర్శులు వినతిపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా కమిటీ అధ్యక్షులు కొల్లేపర శ్రీనివాస్ ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు రేవు వెంకన్నలు మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గంలోని సుమారు 300 మంది టిడిపి నాయకులు పార్టీ ఆదేశించిన అన్ని కార్యక్రమాలు ఇటీవల జరిగిన ఎన్నికలలో అంకుటిత దీక్షతో ఎన్డీఏ కుటమీ అభ్యర్థుల విజయానికి విశేషకృషి చేయడం జరిగిందని పార్టీ పటిష్టతకు కృషి చేసినటువంటి టిడిపి నాయకులకు అత్యధిక శాతం నామినేటెడ్ పదవులు కేటాయించాలని కోరారు.

## పింఛన్లు పంపిణికి సామాగ్రి ఇవ్వండి - అంగన్వాడీ వర్కర్ల వినతి

చాట్రాయి, జూలై 31, ప్రభాతవార్త : పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని అంగనవాడి సిబ్బందికి కూడా అప్పజెప్పినందున అందరికీ స్మార్ట్ ఫోన్లు డివైజర్లు ఇప్పించాల్సిందిగా చాట్రాయి మండల టి ఎన్ టి యు యూనియన్ అధ్యక్షురాలు కొడాలి హేమలత కోరారు. ఈ మేరకు చాట్రాయి మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి మంగా కుమారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ ఉదయం నాలుగు గంటల నుండి పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టమని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని కానీ దానికి తగినన్ని సామాగ్రి ఇవ్వకపోవటం వల్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆమె అన్నారు. అంతేకాకుండా ఇంట్లో చిన్నపిల్లలు వృద్ధ అత్తమామలు ఉన్నందున ఉదయమే పెన్షన్ పంపిణీ కి వెళితే వారికి ఇబ్బంది ఉంటుందని అందువల్ల ఉదయం ఏడు గంటల వరకు కంపెనీకి అనుమతి ఇవ్వాలని వారు కోరారు.



ఈ విషయమై ఉన్నతాధికారులకు తెలియజేస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల నాయకురాలు విజయ తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ డైనమిక్ ఎమ్మెల్యేలు

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** గత 10 రోజులు క్రితం భారీ వర్షాలు కారణంగా వేలేరుపాడు మండలంలో పెదవాగు తెగి కొన్ని గ్రామాలు ముంపునకు గురైన సంగతి తెలిసిందే. దీంతో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వెంటనే స&ంపదించి వారు చేసిన మేలు మరిచిపోకుండానే ముంపు ప్రాంతాల్లోని గర్భిణీ స్త్రీలను ఆరోగ్యరీత్యా జంగారెడ్డిగూడెంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. దీంతో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజులు ప్రతీ రోజూ గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితి తెలుసుకుంటూ వారికి మెరుగైన వైద్య సౌకర్యం కల్పిస్తున్నారు. వారికి మంచి వైద్యం అందించాలని డాక్టర్లకు ఎమ్మెల్యే ఇరువురు ఆదేశించారు. చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ బుధవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలోఒక కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు వేలేరుపాడు మండలానికి చెందిన వారు మేమంతా మా ఇళ్లకు వెళ్ళిపోతం వెళ్ళడానికి అనుమతి ఇప్పించాలని ఎమ్మెల్యే రోషన్‌కుమార్‌ను కోరారు. దీంతో ఎమ్మెల్యే రోషన్‌కుమార్ అక్కడి నుంచే పోలవరం ఎమ్మెల్యే బాలరాజుతో ఈ మహిళలతో వీడియోకాల్ ద్వారా మాట్లాడించారు. దీంతో ఎమ్మెల్యే బాలరాజు వారితో మాట్లాడుతూ ముందుగా మీరంతా ఆరోగ్యవంతులుగా ఉండాలని, మీకు ఇష్టమైన మీ స్వస్థలాలకు వెళ్ళవచ్చునని తెలిపారు. దీంతో మహిళలు ఎమ్మెల్యేలు రోషన్‌కు, బాలరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

## జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు అందజేస్తా

భీమవరం జులై 31 ప్రభతవార్త : పాత్రికేయులంటే ఎంతో అభిమానం గౌరవమని, భీమవరం నియోజకవర్గంలోని ప్రతి పాత్రికేయుడు సొంత స్థలం కలిగి ఉండాలన్నదే నా ఆశయమని, దానికి నా వంతు పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే అంజిబాబును భీమవరం పాత్రికేయులు కలిసి సమస్యలను తెలియజేశారు. దీనిపై ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ త్వరలోనే ప్రతి జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు అందజేస్తానని, గతంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నానని అన్నారు. త్వరలో తాను తమ మిత్రులు కలిసి ఒక ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆపదలో ఉన్నవారిని నిరుపేదలకు వైద్యం, విద్యకు నోచుకోని వారికి ఈ ట్రస్ట్ ద్వారా సహాయం అందిస్తామని, పాత్రికేయుల స్వయం సహాయ నిధితో భూమిని కొనుగోలు చేసి తమ ట్రస్ట్ పాత్రికేయులకు అందజేయడం జరుగుతుందని అన్నారు. అన్ని అనుమతులతో పట్టణానికి అనుకుని 30 అడుగుల రోడ్లు కలిగిన గల స్థలాన్ని ఎంపిక చేసి పూర్తి ప్రభుత్వ అనుమతి లతోనే పాత్రికేయులకు ఇళ్ల స్థలాలను అందజేస్తానని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. అతి త్వరలో నే జర్నలిస్టులకు వారి పేర్లు మీద అందజేయడం జరుగుతుందని,



జర్నలిస్టు లకు ఏ సమస్య వచ్చిన ఏ సమయంలోనైనా తానూ అందుబాటులోనే ఉంటానని, పాత్రికేయుల అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో భీమవరం పాత్రికేయులు కె ధనరాజ్ (నాని), పత్సమట్ల శ్రీనివాసరాజు, బిట్రా శివకుమార్, గూడూరి నాగరాజు, తాతారావు, కేతా సత్యనారాయణ, కడలి సాయిబాబా, ప్రసాద్, మద్దిరాల రాజేష్, ప్రసన్న, కృష్ణ, అయ్యప్ప, శ్రీనివాస రాజు, తేజారావు, అల్లూరి అరుణ్, జయకుమార్, నిమ్మల అది, వెంకటేష్, బ్రహ్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితుల నోటికాడ కూడు దొంగల పాలు

- సుమారు 2 టన్నుల ఉల్లిపాయ,బంగాళా దుంపల బస్తాలు
- చింతలపూడికి తరలించే యత్నం.
- జనసైనికుల చొరవతో వెలుగులోకొచ్చిన చీకటి కోణం.

వేలేరుపాడు-ప్రభాత వార్త : ఇటీవల వరద భాధితులకు ప్రభుత్వం నుండి నిత్యావసర సరుకులు ప్రజలకు అందిస్తున్న విషయం అందరికి తెలిసిందే.అయితే అర కొర కూరగాయలు ఇచ్చి నిర్వాసితుల పొట్టను కొట్టి అధికారులు దొంగ దారులలో నిర్వాసితుల నోటి కాడ కూడుని అమ్ముకుంటున్నారు.ఈ క్రమంలోనే కొందరు అధికారులు తమ చేతి వాటం చూపించారు.సుమారు 2టన్నుల ఉల్లిపాయ బస్తాలను అక్రమంగా తరలించడానికి ప్రయత్నించారు.ఇంతలోనే విషయం పసిఘట్టిన జనసేన మండల అధ్యక్షులు ఆదినారాయణ మేడేపల్లి గ్రామస్థుల సహకారంతో %ూ్రా 39 ఖజు% 2442 అశోక్ లైలాండ్ వాహనాన్ని అడ్డుకున్నారు.ఇంతలోనే సివిల్ సప్లై డీటీ అక్కడికి వచ్చి నిర్వశితులకే పంపిణీ చేయడానికి తరలిస్తున్నాం అని అన్నారు.వ్యాన్ డ్రైవర్ రాముని గ్రామస్థులు అడుగగా సరుకు వేలేరుపాడులో ఎక్కించి చింతలపూడి లో దించాలని తనకు వ్యాన్ యూనియన్ వారు చెప్పారని కానీ ఎక్కించి కొంతదూరం వచ్చేసరికి ఫోన్ చేసి మేడేపల్లిలోనే సరుకు దించాలని అన్నారని డ్రైవర్ రాము అన్నాడు.జనసైనికులు పట్టుబడ్డ వాహనాన్ని తాహశీల్దార్ కార్యాలయానికి తీసుకురాగా బస్తాలను రికవరీ చేసుకుని కేసు నమోదు చేస్తాం అని తాహశీల్దార్ చిన్నారావు తెలిపారు.దీనిపై విచారణ జరిపి తక్షణమే దీని వెనుక వున్న సివిల్ సప్లై అధికారులపై తక్షణమే చర్యలు చేపట్టాలని జనసేన




మండల అధ్యక్షులు,ఆదినారాయణ బీజేపీ మండల అధ్యక్షులు నర్సింహారావు, క్రాంతి, దేవినేని సుధాకర్ కోరారు.

# సహజీవన కుంపట్లు



ఈ మధ్యకాలంలో వరుసగా వెలుగు చూస్తున్న అకృత్యాలు చూస్తుంటే అవన్నీ మనిషి నైతిక పతనానికి నిదర్శనాలుగా కనిపిస్తున్నాయి. మనిషి పేరులో ఉన్న పవిత్రత జీవితంలో కనిపించడం లేదు. పేరులో ఉన్న తేజస్సు, దివ్యత్వం బతుకులో ఉన్నట్లుగా అనిపించడం లేదు. నేటి సహజీవన విధానం కుటుంబాలను 'కొలిమి'గా మార్చేస్తున్నాయి. ప్రతి సమాజానికి కొన్ని నియమాలు, నిబంధనలు, ఆచారాలు, కట్టుబాట్లు, నీతి నియమాలు ఉంటాయి. సాంస్కృతిక వ్యవస్థలు, సామాజిక, రాజకీయ వ్యవహారాలు ఉంటాయి. వాటికి అనుగుణంగా ప్రజల జీవనం సాగాలి. అప్పుడే ఆ సమాజం సవ్యంగా ముందుకు వెళుతుంది. మన భారతీయ సమాజం విషయానికొస్తే, ఎప్పుడైతే సర్వోన్నత న్యాయస్థానం రకరకాలైన లైంగిక కార్యకలాపాలకు చట్టబద్ధత కల్పించిందో ఇక అప్పటి నుండి అంతవరకు చీకటి ముసుగులో సాగినవి, స్వేచ్ఛా సహజీవనానికి తెరతీసాయి. తద్వారా సంస్కృతి వెర్రితలలు వేయడం వేగవంతమైంది. ఈ సహజీవనం ముసుగులో ఎవరికి ఎంత లాభం ఒరిగిందో, ఒరుగుతుందో బేరీజు వేస్తే, ఏదో తాత్కాలిక శారీరక సుఖం, కొంత ఆర్థిక లాభం తప్ప ఒరిగేది ఏమీ లేదు. 'పవిత్ర జయరాం' సంఘటనలో చివరికి పవిత్ర పిల్లలకు తల్లి, చందు పిల్లలకు తండ్రి లేకుండా పోయారు. ఈ లోటు ఎవ్వరు కూడా పూడ్చలేనిది. ఇక ఆ పసిపిల్లల మానసిక సంఘర్షణ వర్ణనాతీతం, వెరసి ఇవన్నీ సుదీర్ఘకాలంలో సమాజంపై చెడు ప్రభావాన్ని చూపుతాయి అనడం కంటే విషాన్ని వెళ్లగక్కుతాయి అని నిస్సందేహంగా చెప్పొచ్చు. ఆ చీకటి పరిస్థితుల్లో వెలుగు చూసి బాల్య దశ ఏమౌతుంది. ఈ సర్ప పరిష్వంగాన్ని ఆరికట్టకపోతే సమాజంలో మరిన్ని అరాచకాలు, అకృత్యాలను మనమే పెంచి పోషించిన వారమౌతాము. ఈ మధ్య కాలంలో అన్న-చెలి, అక్క-తమ్ముడు, చుట్టాలమ్మాయి- చుట్టాలబ్బాయి, మా కజిన్ అనే పదాల పరదా వెనుక జరిగే వ్యభిచారానికి అంతే లేదు. ఆధునిక అనువాదకులు 'కజిన్' అనే పదానికి అర్థమేమిటో చెప్పండి నాయనా.. బాబూ అంటూ.. ఆంగ్లేజీ వాళ్ల దగ్గర అడిగే పరిస్థితి దాపురించింది. నిజానికి తెలుగు భాషలో బంధుత్వ సర్వనామాలు మెండుగా వున్నాయి. అవి వాడితే దొరికిపోయి, ఇరుక్కుపోతామని భావించే, సహజీవన జంటలు కజిన్ పేరుతో రెచ్చిపోయి, పుచ్చిపోతున్నారు. సభ్య సమాజాన్ని నమ్మబలకడం కోసం కులం, మతం, సమాజోద్ధారకులం, అత్యాధునికులం..

ఇలా రకరకాల ట్యాగ్‌లు వేసుకుని రొచ్చులో బతికేస్తున్నారు. ఈ రకమైన వ్యక్తులు ఆయా సందర్భాలలో పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉండడం శోచనీయం. ఒకవేళ వారి బండారం బయట పడితే, ఇక వాళ్లు ఎదురుదాడిగా, తప్పేంటి? అయితే ఏంటి? అనే మాటలతో అందరి నోరు మూయించేస్తున్నారు. వారు తాము సమాజానికి, భావితరాలకు జవాబుదారులు అనే విషయం విస్మరించడం విస్మయానికి గురిచేస్తుంది. ప్రకృతి ధర్మానికి, సృష్టి క్రమానికి వ్యతిరేకంగా ఏదైనా జరుగుతున్నప్పుడు, సమాజం కచ్చితంగా దానిమీద ఒక కన్నేసి వుంచాల్సి సమయం వచ్చేసింది. మిగిలిన దేశాలతో పోలిస్తే, భారతదేశ కుటుంబ వ్యవస్థ చాలా పటిష్టమైనది. ఇప్పుడు ఈ వ్యవస్థకు రకరకాల పేర్లతో, తూట్లుపొడుస్తున్నారు. దీనికి నివారణ ఒక్కటే మార్గం. దీనికి అందరు ఎంతో కొంత బాధ్యత తీసుకోవాలి. ఇలాంటి సంఘటనలను ఖండించాలి. బాధ్యత కలిగిన పౌరులు, రచయితలు, కవులు, కళాకారులు దీనికి ఒకింత సీరియస్‌గా తీసుకోవలసిన ఘడియ వచ్చేసింది.

- డా.ఉడుము ఝాన్సీ

# తల్లిపాలు శిశువుకు అమృత తుల్యం



**తల్లిపాల వల్ల కల్గే ప్రయోజనాలపై అవగాహన కల్గించాలని మనం ప్రతి సంవత్సరం ఆగస్టు 1-7వరకు 120 దేశల్లో అంతర్జాతీయ వారోత్సవాలు జరుపుకుంటారు. అవగాహన రాహిత్యం వల్ల చాలామంది తల్లులు తల్లి పాల ప్రాముఖ్యతను గుర్తించలేకపోతున్నారు. దీనికి కుటుంబ సభ్యుల సహకారం, డాక్టర్ల సలహాలు, నర్సింగ్ కేర్ అవసరం. గర్భధారణ, ప్రసవ సమయంలో ఎదురయ్యే సమస్యలు రాకుండా ముందే ఆరోగ్య సంరక్షణకు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల, బ్రెస్ట్ ఫీడింగ్‌పైన ఉన్న అపోహల్ని దూరం చేయడమే ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యం.**

సగానికి పైగా తల్లులు పిల్లలకి సరిగా పాలివ్వ లేకపోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 37% శిశువులే ఆరు నెల వరకు పాలు త్రాగుతున్నారని అంచనా. డబ్ల్యుహెచ్ఓ ప్రకారం ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలి. అమెరికాలోని పిడియాట్రిక్స్ అకాడమీ, అమెరికన్ కాలేజ్ ఆఫ్ అబ్స్‌టెన్ట్రిషియన్స్ అండ్ గైనకాలజిస్ట్స్ సంవత్సరం వరకు వీలైతే 2 సంవత్సరాల వరకు పాలు




ఇవ్వడం వల్ల ఆనందకరమైన అనుభూతి తల్లి బిడ్డల మధ్య పెరిగి సెక్యూరిటీ ఫీలింగ్ కల్గుతుందని తెల్పారు. తల్లిపాలను సరిగా ఇవ్వగలిగితే ప్రతి సంవత్సరం 8-10 లక్షల మంది పిల్లల్ని 5 సంవత్సరాల లోపు స్త్రీలలో రొమ్ము కేన్సర్‌తో బాధపడే 20 వేల మందిని మరణించకుండా కాపాడవచ్చు. తల్లి పాలలో బిడ్డ ఎదుగుదలకు అవసరమైన, తేలికగా జీర్ణమయ్యే పోషకాలుండి వారి శారీరక, మానసిక అవసరాలకు తగినట్లుగా మారుతూ ఉంటుంది. బిడ్డకు అవసరమైన తొలి పోషణ, రక్షణ ఇవ్వాల్సిన తల్లి బాధ్యతని గుర్తు చేయడమే అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల ముఖ్య ఉద్దేశం. ఇది సహజంగా జరిగే ప్రక్రియ కాని కొందరిలో కొన్ని సమస్యలు ఎదురవుతాయి. తల్లి బిడ్డకు పాలిచ్చే ప్రక్రియ 1-7 రోజులు పట్టవచ్చు. కంగారు పడనక్కరలేదు. తల్లిలోని ఆక్సిటోసిన్ హార్మోన్స్ వల్ల క్షీర గ్రంథుల్లోని డక్ట్స్ తెరుచుకోవడం వల్ల ప్రొలాక్టిన్ హార్మోన్ వల్ల ప్రతి ఒక్కలిలో పాలు పడతాయి. అందుకే ప్రసవానికి 3 నెలల ముందే పుట్టబోయే శిశువుకు ఏ విధంగా, ఎన్నిసార్లు, ఎలా పాలు పట్టాలి? ఎన్ని సార్లు మల, మూత్ర విసర్జన చేస్తారు? ఎక్కువ సేపు నిద్రపోవడం, ఎలా త్రాగాలో శిశువుకు తెలియకపోవడం, ఎంతసేపు వీలైతే అంతసేపు స్టిమ్యులేషన్ ఇవ్వడం వంటి అనేక సమస్యల్ని ఎలా ఎదుర్కోవాలి అని కౌన్సిలింగ్ సెషన్ తీసుకోవడం అన్ని విధాలా మంచిది. బ్రెస్ట్ ఫీడింగ్ టెక్నిక్స్‌ని ఓర్పు, నేర్పుతో తెలుసుకోవడం చాలా అవసరం. దీని వల్ల తల్లి బిడ్డ అనుబంధం బాగుంటుంది. నార్మల్ డెలివరీ అయిన అరగంట గంట లోపు, సిజెరియన్ అయిన 4 గంటలు లోపు వీలైనంత త్వరగా బిడ్డకు తల్లిపాలని ఇవ్వడం ప్రారంభించాలి. చాలా మందిలో పుట్టిన వెంటనే కొన్ని చుక్కల నుండి 10మి.లీ పసుపుపచ్చవి ముర్రుపాలు పడతాయి. వీటిలో శిశువుకు కావలసిన ఇమ్యూనిటీని పెంపొందించే ఆంటిబాడీస్ ఉంటాయి. కాన్పు అయిన 2 నుంచి 4 రోజులకి 300-400 మి.లీ. 5వ రోజు నుంచి 500-800 మి.లీ పాలు ఉత్పత్తి అయి వేగంగా పెరిగే బిడ్డ శరీర అవసరాలకు తగినట్లుగా ఉండి శక్తిని అందిస్తాయి. వీటిలో లాక్టోజ్, క్రొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. 5-14వ రోజు వరకు వచ్చే పాల్ని ట్రాన్సిషనల్ మిల్క్ అంటారు. కాన్పు అయిన 4 వారాల తర్వాత వచ్చే పాలలో 90% నీరు, పిండి పదార్థాలు, విటమిన్స్, మినరల్స్ 2% ప్రోటీన్స్, 8% క్రొవ్వులు, షుగర్స్, ఎంజైమ్స్, హార్మోన్స్, గ్రోత్ ఫ్యాక్టర్స్ ఉండి బిడ్డ సంపూర్ణ ఎదుగుదలకు సాయం చేస్తాయి. చాలా మంది తల్లులు తమ పిల్లలకు సరిపోయేన్ని పాలు ఇవ్వలేకపోతున్నాయని మథన పడిపోతుంటారు. కారణం అనారోగ్య సమస్యలు, ఒత్తిడి, బాడీ డీ హైడ్రేషన్, ప్రసవం తర్వాత ఎక్కువగా నిద్రపోవడం సరైన ఆహారం తీసుకోకపోవడం, పథ్యం ఉండడం కారణం. తల్లిపాలు పడడానికి మాత్రలు, మందులు మ్రింగడం కంటే ఆరోగ్యకరమైన సమతుల్య ఆహారం తీసుకుంటే చాలు. తల్లిపాలు సమృద్ధిగా పడతాయి. ఒక రొటీన్‌లో పడేంత వరకు ప్రయత్న లోపం లేకుండా నర్సింగ్ డిమాండ్‌ని బట్టి రోజుకి 8-10 సార్లు తల్లిపాలు ఇవ్వవచ్చు. తల్లి పాలు తాజాయైన సమతుల్య ఆహారం తలిపాలు శిశువుకి సురక్షితం. తల్లిపాల ఉత్పత్తి సరఫరా ప్రక్రియను ఇంగ్లీష్‌లో టైలర్ మేడ్ అంటారు. ప్రకృతి సిద్ధమైన పాలని నవజాత శిశువులకు ఎప్పుడు ఏది అవసరమో అది తల్లుల ద్వారా అందించడం చాలా అవసరం. ఇలా చాలా అంశాలపై అవగాహన కల్పించటానికే తల్లి పాల వారోత్సవాల్ని వారం రోజులు (మొదటి వారం చాలా ముఖ్య' ఆరోగ్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, మహిళ సంఘలు కలిసికట్టుగా ప్రపంచవ్యాప్తంగా చేయడయే దీని ముఖ్య ఉద్దేశ్యం. మనం కూడా మన వంతు సాయంగా స్త్రీలలోనే అందరిలో అవగాహన కల్పిద్దాం.

డాక్టర్ కె.ఉమాదేవి

# అందమైన రాజ్వాదీ బ్యాంగిల్స్







మహిళల బీరువాలో నగలెన్ని ఉన్నా.. గాజులపై ఉండే మోజు మాత్రం ప్రత్యేకం. పండుగలూ, వేడుకలు ఉన్నాయంటే చాలు..కట్టే పట్టుచీరల అందాన్ని ఇవి రెట్టింపు చేస్తాయంటారు మహిళలు, అంతేనా, తమ అలంకరణ చేతికి గాజులు వేసుకోవడం అయ్యాకే పూర్తవుతుందని గొప్పగా చెబుతారు. వీటికి ఇంత ప్రాధాన్యం ఉండబట్టే ఎన్నెనో డిజైన్లు ఎప్పటికప్పుడు కొత్తందాలు చుట్టుకుని వచ్చేస్తుంటాయి. మరి ఇప్పుడేంటి అంటారా? అ రాయల్ 'రాజ్వాదీ కడా'లే హాటెస్ట్ ట్రెండ్. రాజస్థానీ హస్తకళా నైపుణ్యాన్ని ఇందులో ఇమిడ్చి చేస్తారు. సంప్రదాయ విధానాలకు ఆధునిక సొబగులు అద్ది వీటిని రూపొందిస్తారు. నక్షీ చిత్రణ, అక్కడక్కడా మెరిసే రాళ్లూ, రత్నాలు, ముత్యాలు, పసిడి పూసలు.. ఒక వైపు మాత్రమే వేలాడుతూ మరింత వైభవంగా కనిపించేలా చేస్తాయి. ఈ రాజ్వాదీ బ్యాంగిల్స్‌ని వేరే వాటితో కలిపి వేసుకున్నా, ఇవొక్కటే ధరించినా ధగధగలాడిపోవడం ఖాయం. వాటినోసారి మీరూ చూసేయండి.











# క్యారెట్ రవ్వ లడ్డు



సాధారణ రవ్వలడ్డు, డ్రై ఫ్రైట్స్ లడ్డు చాలాసార్లే చేస్తుంటాం. ఈ రెంటినీ కలిపి చేస్తే.. అందులో క్యారెట్ కూడా జతచేస్తే.. భలే ఉంటుంది కదా అనిపించింది. ఎప్పుడూ పాతవే కాకుండా..కొంచెం ప్రయోగాలు చేసేనత ఇంట్లో అంతా ఇష్టంగా తింటారు. అందుకే ఇలా ప్రయత్నించాను. ఇంతకీ దీనెననలా చేయాలంటే.. ముందుగా అర కప్పు జీడిపప్పు, ఇంకో అర కప్పు బాదం పప్పులను నేతిలో వేయించి పొడి చేయాలి. కడాయిలో తగినంత నెయ్యి వేసి ఒక కప్పు రవ్వను వేయించి, అందులో కప్పు క్యారెట్ తురుము వేసి వేయించాలి. పచ్చివాసన పోయాక.. అర కప్పు కొబ్బరి, ఒకటిన్నర కప్పు పంచార, అర చెంచా యాలకుల పొడి, గ్రైండ్ చేసిన జీడిపప్పు, బాదం పొడి, పిస్తా కిస్‌మిస్‌లు వేయాలి. బాగా కలిపి, పావు కప్పు కాచి చల్లార్చిన పాలు పోయాలి. మధ్య మధ్యలో కలియ తిప్పుతూ సన్నసెగ మీద ఉడికించాలి. ఈ మిశ్రమం కొంచెం వెచ్చగా ఉండగానే నిమ్మకాయంత పరిమాణంలో ఉండలు చుట్టుకోవాలి. అంతే పావు గంటలో డ్రై ఫ్రైట్స్ క్యారెట్ రవ్వ లడ్డు సిద్ధం. ఇది బలమూ, రుచేకాదు.. పిల్లలకు ఆకర్షణీయంగానూ కనిపిస్తుంది.

## చెలి చిట్కా

కొందరికి నోటికి ఇరు వైపులా చర్మం పగిలి ముడుతలుపడి అసహ్యంగా వుంటుంది. ప్రతిరోజూ ఉదయం సాయంత్రం రెండు వేళలా కొద్దిగా వెన్న లేకనెయ్యి ముఖానికి రాసి నెమ్మదిగా ఒత్తుతూ మర్ధించి కొంత సేపయ్యాక సున్నిపిండితో స్నానం చేయాలి.

# వాదన మాని ప్రేమను పంచండి



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

ప్రశ్న: తరాలు మారినా ఆడవారి తలరాత మారలేదు అనిపిస్తోంది. డాలర్లు సంపాదించే భార్య అయినా భర్త కంటికి దాసీలాగా కనిపిస్తుంది. పురుషాహంకారం మహిళలకు శాపంగా మారుతున్నది. ఇది అందరికీ కాకున్నా కొందరి విషయంలో నిజమనిపిస్తుంది. అలాంటి దురదృష్టికర భార్యల్లో నేను ఒక దానిని. నేను బిటెక్ చదివాను. బెంగళూరులోని ఒక బహుళ జాతీయ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న సమయంలో పెళ్లి చేసుకున్నాను. మా పెళ్లయి పదేళ్ళు కావస్తున్నది. నా భర్త కూడ ఒక పెద్ద కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగ చేస్తున్నారు. నెలకు రెండు లక్షలకు పైగా జీతం వస్తున్నది. నేను కూడ నెలకు లక్షకుపైగా జీతం సంపాదించేదానిని పెళ్లయిన ఏడాదికే ఒక పాప పుట్టింది. ఆమె కోసం ఉద్యోగం మానేశాను. మరో రెండేళ్ల తరవాత బాబు పుట్టాడు. దీనితో వారి పెంపకమే ప్రధానంగా భావించి ఇంటికే పరిమితం అయ్యాను. కొంత మంది పిల్లలను అత్త మామలు లేదా అమ్మ నాన్నలకు అప్పగించి ఉద్యోగం సాగిస్తుంటారు. అయితే నాకు ఆ అవకాశం లేదు. మా అమ్మ నాన్నలకు పొలం పనులు, ఆవుల పెంపకంతో సరిపోతుంది. మా అత్త గారికి నన్ను చూస్తేనే పడదు. అందరం ఒకే ఇంటిలో ఉంటే మాటా, మాటా అనుకోవడం వాదనలకు దిగడం తప్పడం లేదు. అందుకని స్వంతంగా ఒక ఇల్లు కొనుకుని ప్రత్యేకంగా కాపురం పెట్టాము. నేను ఎంత త్యాగం చేసినా నా భర్త దృష్టిలో పని పాట చేతకాని దానిని. ప్రతి చిన్న విషయానికి విమర్శించడం ఆయనకు అలవాటు ఒక వేళ నేను జవాబు చెప్పడానిక ప్రయత్నం చేస్తే అది వాదనకు దారితీస్తుంది. ఒక్కోసారి ఆయన చేతిలో దెబ్బలు తిని మూలకూర్చుని ఏడవవలసి వస్తోంది. ఆయన ఒత్తిడి నాపై చూపుతుంటారు. గత ఏడాది కాలంగా మా మధ్య శారీరక సంబంధాలు కూడ తగ్గిపోయాయి. ప్రేమ, అనురాగం, సుఖం, శాంతిని వెతుకుంటూ నిరాశ నిస్పృహ మధ్య బ్రతుకుతున్నాను. ఈ దశలో నా భర్తను మార్చుకునే మార్గం చెప్పండి. - ఒక సోదరి, నెల్లూరు.



జబాబు : అమ్మా మీ సమస్య అర్థం చేసుకున్నాను. మీరు ఇద్దరు కొంత ఆవేశపరులు అనిపిస్తోంది. మీ మధ్య సఖ్యత కొరవడినట్టు భావించాలి. ఆయన ఒత్తిడి మీ మీద చూపుతున్నారు. మీరు మీ అసహనాన్ని ఆయనపై చూపుతున్నారు సహనం, ఓర్పు వహించడం కంటే వాదించి, మాట నెగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నారు అనిపిస్తోంది వాదనలో గెలిస్తే ఎదుటి వారిని కోల్పోతాము. అలా కాకుండా ఒకరిని ఒకరు అర్థం చేసుకుని చర్చించుకుంటే సఖ్యత పెరుగుతుంది. కాబట్టి వాదించడం మానండి. ఆయనలో మార్పు కోరుకోవడం కంటే ముందు మీరు మారండి. ఇద్దరు పిల్లలు ఉన్నారు కాబట్టి వారిపై దృష్టిపెట్టండి మీ వారు ఒత్తిడికి గురయ్యే అంశాలను గుర్తించండి. వాటి నుంచి ఉపశమనం కల్పించే మార్గాలు చూడండి. ఆయన నుంచి మీరు కోరుకునే ప్రేమ అనురాగం ప్రదర్శించండి. ఓర్పుతో నేర్పుగా ఆయన మనసు గెలవండి. ఇంటిని స్వర్గంగా మార్చుకోండి. ముందు ఆయన ప్రవర్తన, లక్ష్యాలు, దృక్పథం పట్ల అవగాహన పెంచుకోండి. ఆయన కోసం సమయం కేటాయించండి. సఖ్యతగా మాట్లాడండి. ఆదరించి అక్కున చేర్చుకోండి. ఆయన పిల్లలతో కలిసి గుళ్ళు, గోపురాలు, సినిమాలు, షికార్లుకు వెళ్ళడానికి ప్రయత్నించండి. ఆయనలో సరైనా లోపాలు ఉంటే క్షమించి, సహించండి. ఆయనలో తప్పక మార్పు వస్తుంది. అవిసరమైతే ఇద్దరు కలిసి కౌన్సెలింగ్ తీసుకోండి.

వ్యధ

# ఇల్లు మారుతున్నారా జాగ్రత్త !




ఉద్యోగం కోసమో, పిల్లలను మంచి స్కూల్లో వేయాలనో కారణాలేమైనా ఉన్న ఇంటిని వదిలేసి కొత ఇంట్లోకి మారే తల్లిదండ్రులు చాలామందే ఉన్నారు. అయితే, ఆ ఆలోచన మన పిల్లల మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందని తెలుసా! పిల్లల బాల్యంలో కనుక.. తరచూ ఇళ్లు మారుతోంటే పెద్దయ్యాక వాళ్లు కుంగుబాటు బారినపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తాజాగా యూనివర్సిటీ ఆఫ్ ప్లైమౌత్ చేసిన పరిశోధనలు చెబుతున్నాయి. ఇందులో భాగంగా డెన్మార్క్‌లో 1981 నుంచి 2001 వరకూ జన్మించిన పదిలక్షల మందిని ఎంపికచేసుకుని వారి మొదటి 15 ఏళ్ల జీవితాన్ని పరిశీలించారు. వారికే పెద్దయ్యాక తిరిగి పరీక్షిస్తే, అందులో 35వేల మందికి పైగా డిప్రెషన్ బారిన పడినట్లు గుర్తించారు. ముఖ్యంగా 10 నుంచి 15 ఏళ్ల మధ్యలో ఒక్కసారి నివాసం మారిన వారిలో 41 శాతం కుంగుబాటుకు గురవగా, రెండు లేదా అంతకంటే ఎక్కువసార్లు మారిన వారిలో ఆ రిస్‌న 61 శాతానికి పెరిగిదట. ఇది దుర్భర జీవన పరిస్థితులు ఎదుర్కొనే పిల్లల్లో ఉన్న కుంగుబాటు శాతం కంటే అధికమట. ఇక వృత్తిరీత్యా అనేక ప్రాంతాలు మారాల్సి వచ్చే మిలిటరీ తల్లిదండ్రులూ పిల్లల మీద అత్యంత శ్రద్ధ చూపించాలంటున్నారు పరిశోధకులు. నిజానికి మానసిక అనారోగ్యాలకు కారణాలు అనేకం ఉన్నప్పటికీ, పెరిగే వయసులో పదేపదే వాతావరణాన్ని మార్చడమూ ఒక కారణమవుతుందంటున్నారు పరిశోధకులు. ఆటలూ, రకరకాల యాక్టివిటీలతో అప్పుడప్పుడే స్కూల్లో తోటి విద్యార్థులతో స్నేహ బంధాలు ఏర్పరచుకోవడంతో పాటు చుట్టూ ఉండే వాతావణానికి అలవాటు పడుతుంటారు. ఇలాంటప్పుడు మన తరచూ నివాస ప్రాంతాన్ని మారుస్తుంటే వాళ్ల ఎదుగుదలకు అంతరాయం కలుగుతుంటుంది. కాబట్టి, పిల్లలకు చిన్నతనంలో స్థిరమైన బాల్యాన్ని అందించాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు పరిశోధకులు.

# ఇంటింటికి సాయి



**సాయి సచ్చరిత్ర** పారాయణంతోనే సాయి సాహిత్యం సంపూర్ణం కాదు. సాయిపై భక్తి భావాన్ని అంకురింప చేయాలని, విస్తరింప చేయాలని, ఏకత్వాన్ని గ్రహించాలని అనేక ప్రక్రియలు ముందుకు వచ్చాయి. అందులో ఒకటి 'సాయి లీల' పత్రిక. ఇది అనేక విధాలుగా సాయి భక్తిని పెంపొందింపచేసింది. అలనాటి నుండి ఎందరో సంపాదకులు ఆ పత్రికను నడిపారు. అయితే మరాఠీ వారికే గాక ఇతరులకు అంటే ఆంగ్లము వచ్చిన వారి కోసం కూడా ఆ పత్రికను ప్రత్యేకంగా నడిపించి విశ్వ విఖ్యాతిని తెచ్చిన సంపాదకుడు శ్రీ డి.డి. పరుచూరి. ఏప్రిల్ 1973 నుండి ఆంగ్ల, హిందీ సాయిలీలను ప్రచురించారు ఆయన విశేష శీర్షికలతో. వృత్తి రీత్యా ఆయన గణిత శాస్త్రంలో ఆచార్యుడు. ప్రవృత్తి రీత్యా అధ్యాత్మికుడు, సాయి భక్తుడు. అనేక భజన గీతాలను సాయిపై వ్రాసి విఖ్యాతుడైనాడు. వయసు వచ్చిన వారికి, వయోవృద్ధులకు మాత్రమే కాదు. చిన్న పిల్లల సైతం సాయి లీలా మహత్యాన్ని గ్రహించి ముగ్ధులవ్వాలని ఆయన తపన. అందుకే ఆయన మరాఠీలో మూలాంచే సాయిబాబా అనే గ్రంథాన్ని తన మాతృ భాషలో రచించటమే కాక, ఆంగ్లములో 'చిల్డ్రన్స్ సాయిబాబా' రచించారు. ఇది అనేక భాషలలో (తెలుగులో సైతం)నికి అనువాదమైంది. సాయిబాబాను ఈయన తనదైన అరుదైన కోణం నుండి చూపారు.




**ఉదాహరణ:** రామదాసు, మార్పుల బోధలు శివాజీ, లెనిన్‌లను ప్రభావితం చేశాయి. తద్వారా ప్రజల జీవిత విధానాల్లో ఎన్నో మార్పులు వచ్చాయి. ఒక విధంగా బాబా కూడా ప్రజలలో చైతన్యం తెచ్చిన వారే. ఎన్నో పూర్వపు తత్వాల సజీవరూపంగా బాబా అవతరించారు. అంటే తమ జీవితం ద్వారాకొన్ని ధర్మాలకు ఆయన దారి చూపారు. ఎవరికి వారుతమ ఆలోచనలను అటువైపు మళ్ళించి సాయి తత్వ బోధను మరింత విస్తృతం చేతురు గాక. సాయి బాబా ఎన్నడూ ఎవరికి బోధింప ప్రయత్నించలేదు. నీతులు, నియమాలు చెప్పలేదు. వేల పుస్తకాల్లోని తత్వం కన్నా బాబా జీవిత విధానం ఎందరెందరినో ప్రభావితం చేసిందని చెప్పవచ్చునని పరుచూరి గారి అభిప్రాయం. ఆయన జూన్1, 1973న సాయిలో ఐక్యం అయ్యారు. ఆ సంపాదకునికి వందనాలు.

- యం.పి.సాయినాథ్

ఆధ్యాత్మికం

# ఒలింపిక్స్‌లో భారత్ జోరు



## పతకానికి అడుగు దూరంలో బాక్సర్ లవ్లీనా
## బ్యాడ్మింటన్‌లో ప్రీక్వార్టర్స్‌కు సింధు, లక్ష్యసేన్
## టేబుల్ టెన్నిస్‌లో శ్రీజ సంచలనం
## ఎయిర్ రైఫిల్‌లో ఫైనల్‌కు స్వప్నిల్

**ఢిల్లీ:** ప్యారిస్ ఒలింపిక్స్-2024లో భారత్ అథ్లెట్లు విజృంభిస్తున్నారు. వివిధ విభాగాల్లో తమ సత్తా చాటుతూ ఒక్కో మెట్టు ఎక్కుతూ పతకాల సాధన దిశగా ముందుకు దూసుకు వెళుతున్నారు. ఒలింపిక్స్ 5వ రోజు బుధవారం నాడు వివిధ విభాగాల్లో జరిగిన పోటీల్లో భారత్ క్రీడాకారులు అదరగొట్టారు. ఇందులో భాగంగా భారత్ మహిళా బాక్సర్ లవ్లీనా బొర్గొహెయిన్ ప్రత్యర్థులను పంచ్‌లతో మట్టి కరిపిస్తోంది. మహిళల 75 కేజీల విభాగంలో తన నార్వేకు చెందిన ప్రత్యర్థిని ముష్టిఘాతాలతో ఉక్కిరిబిక్కిరి చేసి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. దీంతో రెండో విభాగంలో ఒలింపిక్ పతకానికి అడుగు దూరంలో నిలిచింది. రౌండ్ ఆఫ్‌లో భాగంగా బుధవారం నాటి మ్యాచ్‌లో లవ్లీనా నార్వే బాక్సర్ సునివ హక్షప్సా టడ్‌తో తలపడింది. ఆది నుండి ప్రత్యర్థిపై పంచుల వర్షం కురిపించింది. ఐదు రౌండ్లలోనూ 10 కి 9 పాయింట్లు చొప్పున సంపాదించింది.

ఈ క్రమంలో 5-0తో సునివను చిత్తు చేసి క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. తదుపరి బౌట్‌లో లవ్లీనా చైనాకు చెందిన లీ కియాన్‌తో అగస్టు 4వ తేదీన పోటీ పడనుంది. ఇక ఈ బౌట్‌లో గెలిస్తే సెమీ ఫైనల్స్‌కు చేరుకుంటుంది. అయితే నిబంధనల ప్రకారం సెమీస్ చేరుకోవాలంటే చాలు లవ్లీనా కనీసం కాంస్య పతకం ఖాయమవుతుంది. సెమీస్ చేరిన ఇద్దరు బాక్సర్లకు మరో మ్యాచ్ ఫలితంతో సంబంధం లేకుండా పతకం ఖాయమవుతుంది. బాక్సింగ్‌లో మూడో స్థానం కోసం పోటీ పడితే ప్రాణాల మీదకు వచ్చే అవకాశం ఉందని భావించిన ఒలింపిక్స్ నిర్వహకులు ఆ పోటీని రద్దు చేసి సెమీస్ చేరిన ఇద్దరికి కాంస్యాలు ఇస్తారు. దీంతో లవ్లీనా క్వార్టర్ ఫైనల్స్‌లో గెలిస్తే పతకం సాధించిన బాక్సర్‌గా రికార్డు సృష్టిస్తుంది.

**బ్యాడ్మింటన్‌లో భారత్ అథ్లెట్ల దూకుడు**

బ్యాడ్మింటన్‌లో భారత్ అథ్లెట్లు దూకుడు ప్రదర్శిస్తున్నారు. బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్‌లో పివీ సింధు ప్రీక్వార్టర్స్‌కు చేరగా, పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్ సైతం రౌండ్ ఆఫ్ 16కు అర్హత సాధించాడు. బుధవారం నాటి మ్యాచ్‌లో మహిళల సింగిల్స్ విభాగంలో గ్రూప్ ఎమ్ టాపర్‌గా రౌండ్ ఆఫ్ 16లో అడుగుపెట్టింది. గ్రూప్ దశలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఎస్టోనియాకు చెందిన షట్లర్ క్రిస్టిన్ కౌటాను 21-5, 21-10తో ఓడించి ప్రీక్వార్టర్స్‌కు అర్హత సాధించింది. తొలి నుండీ ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచుతూ ఆడుతూ పాడుతూ సింధు గెలుపొందింది ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్ కేవలం 34 నిముషాల్లోనే ముగిసిపోవడం విశేషం. ఈ ప్రీక్వార్టర్స్‌లో గురువారం సింధు గ్రూప్ ఎన్ టాపర్, చైనాకు చెందిన హి బింగో జియావోను ఎదుర్కోనుంది. ఇక పురుషుల సింగిల్స్‌లో ఇండోనేషియా షట్లర్, మూడో సీడ్ జొనాథన్ క్రిస్టిని 21-18, 21-12తో ఓడించి లక్ష్యసేన్ ప్రీక్వార్టర్స్‌లో అడుగు పెట్టాడు. ఆరంభంలో క్రిస్టీ ఆధిపత్యం కనపరచినా, రెండో సెట్‌లో అన్‌సీడెడ్ లక్ష్యసేన్ ఊహించని రీతిలో తిరిగి పుంజుకున్నాడు. వరల్డ్ నంబర్ 3 క్రిస్టీపై పై చేయి సాధించిన 22 ఏళ్ల లక్ష్యసేన్‌కు ఇవే తొలి ఒలింపిక్స్ కావడం గమనార్హం.

**టేబుల్ టెన్నిస్‌లో చాటుతున్న శ్రీజ**

మరోవైపు ఉమెన్స్ టేబుల్ టెన్నిస్ సింగిల్స్ తెలుగు అమ్మాయి ఆకుల శ్రీజ సంచలనాలకు కేంద్ర బిందువు అవుతోంది. టేబుల్ టెన్నిస్ సింగిల్స్‌లో ప్రత్యర్థిని ముప్పుతిప్పలు పెట్టి రౌండ్ ఆఫ్ 16లోకి అడగుపెట్టింది. విశ్వక్రీడల్లో పాల్గొన్న తొలి ప్రయత్నంలోనే ప్రీక్వార్టర్స్ చేరిన ప్లేయర్‌గా నిలిచింది. బుధవారం నాటి మ్యాచ్‌లో వరల్డ్ నంబర్ 16 శ్రీజ సింగపూర్‌కు చెందిన జియాన్ జెంగ్‌తో తలపడింది. తొలి గేమ్‌లో శ్రీజ వెనుకబడినా, ఆ తర్వాత అదరగొట్టింది ప్రత్యర్థిని 9-11, 12-10, 11-4, 11-5, 10-12,12-10తో ఓడించి ప్రీక్వార్టర్స్ ఫైనల్‌కు దూసుకువెళ్లింది ఇక భారత్ నుండి మరో టేబుల్ టెన్నిస్ ప్లేయర్ మనికా బత్రా ఇప్పటికే ప్రీక్వార్టర్స్‌కు చేరుకున్న విషయం తెలిసిందే.

**రైఫిల్‌లో ఫైనల్‌కు స్వప్నిల్**

ఎయిర్ రైఫిల్ పోటీల్లో భారత్ షూటర్ స్వప్నిల్ కుసాలే పతకం సాధించే పట్టుదలతో వ్యూహాత్మకంగా ముందుకు దూసుకెళుతున్నాడు. ఈ నేపథ్యంలోనే 50 మీటర్ల ఎయిర్ రైఫిల్ 3 పొజిషన్స్‌లో స్వప్నిల్ ఫైనల్‌కు చేరుకున్నాడు. టాప్-8లో స్థానం సంపాదించాడు. మొత్తంగా 590 పాయింట్లు స్కోరు చేసి ఏడో స్థానంలో నిలిచాడు. తద్వారా మెడల్ ఈవెంటకు అర్హత సాధించాడు. ఇదే ఈవెంట్లో మరో భారత్ షూటర్ ఐశ్వరీ ప్రతాప్ సింగ్ మాత్రం ఈ అడ్డంకిని అధిగమించలేక ఫైనల్ రేసు నుంది నిష్క్రమించాడు.

**వివిధ విభాగాల్లో ముందంజలో భారత్ అథ్లెట్లు**

కాగా హాకీ క్రీడల్లో భారత పురుషుల జట్టు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరింది. బెల్జియంపై ఆస్ట్రేలియా విజయంతో భారత్ బెర్తు ఖరారు చేసుకుంది. ఇక ట్రాప్ షూటింగ్‌లో రాజేశ్వరీ కుమారి, శ్రేయాన్షి సింగ్ భారత్‌ను నిరాశ పరిచారు. సింగిల్స్ విభాగంలో క్వాలిఫికేషన్‌లో షూటర్లు విఫలం అయ్యారు. రాజేశ్వరీ 22వ స్థానానికి, శ్రేయాన్షి 23వ స్థానానికి పరిమితం అయ్యారు. అలాగే ఆర్చరీలో దిపికా కుమారికి వరుసగా రెండో విజయం దక్కింది. అర్చరీ సింగిల్స్‌లో రౌండ్ 16కు దూసుకెళ్లింది. రౌండ్ 32లో క్వింటీరోషిన్‌పై 6-2తో విజయం సాధించింది. దీపిక అగస్టు 3వ తేదీన రౌండ్ 16 ఆడనుంది.



# విక్టరీ ప్లేయర్లకు నో ఔట్
## బెంగళూరు టీమ్‌లో 5 గురు రిటైనర్లు
## వీరిపైనే రాయల్ ఛాలెంజర్స్ గురి

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు సంబంధించి త్వరలో వేలం జరిపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇదే సమయంలో ఫ్రాంచైజీలు తమ టీమ్‌లో ఎవరిని వదులు కోవాలా లేక ఉంచుకోవాలనే దానిపై దృష్టిసారించాయి. మొదటి సీజను నుండి రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంచైజీ ఇండియన్ ప్రీమియర్ మెగా లీగ్‌లో భాగంగా ఉంది. కానీ ఇప్పటి వరకూ రాయల్ ఛాలెంజర్స్ జట్టు ఐపీఎల్ ట్రోఫీని మాత్రం సాధించ లేకపోయింది. అయినప్పటికీ ఈ జట్టుకు బలమై అభిమానుల సంఖ్య ఉంది. రానున్న ఐపీఎల్ 18వ సీజనుకు గాను మెగా వేలానికి సంబంధించి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కీలక నిర్ణయాలు తీసుకోనుంది. ఇందుకు అనుగుణంగానే ఈ వేలానికి ముందే ఫ్రాంచైజీలు తమ తమ జట్లలోని ఐదుగురు ప్లేయర్లను అంటిపెట్టుకునే ఛాన్స్ రానుంది. ఇందులో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ ఫ్రాంచైజీ తమ టీమ్‌లోని కీలక ప్లేయర్లను రిటైన్ (ఉంచుకోవడం) చేసేందుకు ఆలోచన చేస్తోంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంచైజీ తమ అత్యంత ముఖ్యమైన ఆటగాళ్లను నిలబెట్టుకునేందుకే ప్రాధాన్యతన నిస్తోంది. వీరిలో వెటరన్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ ఐపీఎల్ మొదటి సీజన్ నుండి రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుతో అనుబంధం కలిగి ఉన్నాడు. ఐపీఎల్-2025 మెగా వేలానికి ముందుకు అతనిని వదులుకునేందుకు ఏ మాత్రం ఇష్టపడడం లేదు. అతను ఐపీఎల్ చరిత్రలో పెద్ద ఆటగాళ్లలో ఒకడిగా పేరుగాంచాడు. అత్యధిక పరుగులు చేసిన పరంగా కూడా మొదటి స్థానంలో ఉన్నాడు. అలాగే ఈ జాబితాలో రెండో పేరు యువ తుఫాన్ బ్యాట్స్‌మ్యేన్ రజత్ పాటిదార్. ఐపీఎల్ చివరి సీజన్‌లో అతడు అదరగొట్టే ప్రదర్శన చేశాడు. రజత్ 15మ్యాచ్‌ల్లో 30.38 సగటుతో 395 పరుగులు చేశాడు. ఇందులో ఐదు అర్థ సెంచరీ ఇన్నింగ్స్‌లు ఉన్నాయి. రాబోయే సీజన్‌లో పాటిదార్ జట్టుకు ఉపయోగకరమైన బ్యాట్స్‌మెన్ పాత్రను పోషిస్తాడనే బలమైన నమ్మకంతో ఈ ఫ్రాంచైజీ ఉంది. ఇక మహ్మద్ సిరాజ్ 2018 నుండి రాయల్ ఛాలెంజర్స్ ఫ్రాంచైజీలో భాగమైన కీలక ఆటగాళ్లలో ఒకడిగా ఉన్నాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో సిరాజ్ తన జట్టు తరపున ఎక్కువ వికెట్లు తీయలేకపోయినప్పటికీ, అతని సామర్థ్యంపై ఫ్రాంచైజీ పూర్తి నమ్మకంతో ఉంది. దీంతో సిరాజ్ జట్టులోనే ఉంచాలని భావిస్తోంది. కాగా స్టార్ ఆల్ రౌండర్ విల్ జాక్వెస్ గత సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ తరపున ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు. అతను తన అద్భుతమైన ఆల రౌండ్ ప్రదర్శన ద్వారా అందరి నమ్మకాలను నిలబెట్టాడు. బెంగుళూరు జట్టు ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించడంలోనూ జాక్వెస్ ముఖ్యమైన పాత్ర పోషించాడు. ఆర్సీబీ రిటైన్ చేసిన ఆటగాళ్ల జాబతాలో కచ్చితంగా జాక్వెస్ కూడా చేరనున్నాడు. ఇక ఆస్ట్రేలియాకు చెందిన ప్రముఖ ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్‌ను వదులు కునే విషయంలో రాయల్ ఛాలెంజర్స్ తప్పు చేయదు. ఐపీఎల్ 2024 ప్రారంభానికి ముందు, ఫ్రాంచైజీ అతనిని ముంబై ఇండియన్స్‌కు భారీ మొత్తాన్ని ట్రేడ్ చేసింది. దీంతో అతడిని కూడా జట్టులో ఉంచుకునేందుకు రాయల్ ఛాలెంజర్స్ ఫ్రాంచైజీ ఆసక్తి కనపరుస్తోంది.

## టాప్ ర్యాంకింగ్స్‌లో దీప్తి, స్మృతి



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20కి సంబంధించిన బౌలర్ ర్యాంకింగ్స్‌లో దీప్తి శర్మ మూడో స్థానాన్ని నిలుపుకోగా, రేణుకా సింగ్ 722 పాయింట్లుతో నాలుగు స్థానాలు ఎగబాకి ఐదో స్థానానికి చేరుకుంది. ఈ జాబితాలో ఇంగ్లీష్ స్పిన్నర్ సోఫీ ఎక్లెస్టోన్ 772 పాయింట్లతో అగ్ర స్థానంలో ఉంది. ఇక టీ 20 టోర్నీ బ్యాటర్ ర్యాంకింగ్స్‌లో భారత్ మహిళా బ్యటర్ స్మృతి మంధాన టాప్‌లోకి దూసుకొచ్చింది. ర్యాంకింగ్స్ జాబతాలో టాప్-4లోకి చేరుకుంది. ఇటీవల జరిగిన మ్యాచ్‌ల్లో అద్భుత ప్రతిభను కనపరచినందుకు గాను బ్యాటర్స్ ర్యాంకింగ్స్ జాబితాలో 743 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో ఆస్ట్రేలియా బ్యాటర్ బెత్ మూనీ 769 పాయింట్లతో అగ్ర స్థానంలో ఉండగా, అదే దేశానికి చెందిన తహ్లియా మెక్ గ్రాత్ 762 పాయింట్లతో రెండో స్థానంలోను, వెస్టిండీస్ బ్యాటర్ హేలీ మాథ్యూస్ 746 పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతున్నారు. కాగా ఇటీవల ముగిసిన మహిళల ఆసియా కప్‌లో టీమిండియా టైటిల్ పోరులో పరాజయం పాలైనా, పలువురు తమ సత్తా చూపించారు. వీరిలో ఒకరైన మంధాన అద్భుతంగా రాణించింది. టోర్నీ మొత్తం 5 ఇన్నింగ్స్‌లలో 57.67 సగటు, 137.3 స్ట్రైట్ రేట్‌తో 173 పరుగులు చేసింది. తద్వారా ఒక స్థానం మెరుగు పరుచుకుని నాల్గవ స్థానానికి ఎగబాకింది. మరోవైపు వన్డే ర్యాంకింగ్స్‌లోనూ మంధాన నాలుగో స్థానంలో కొనసాగుతోంది.

# వాణిజ్యం

# జీవిత, వైద్య బీమాలపై జిఎస్‌టిని ఎత్తివేయండి: గడ్కరీ

**న్యూఢిల్లీ, జులై 31:** జీవిత, వైద్య బీమా ప్రీమియంలపై 18 శాతం వస్తు సేవల పన్ను (జిఎస్‌టి)ని ఉపసంహరించుకోవాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కోరారు. నాగ్‌పూర్ డివిజనల్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ నుంచి గడ్కరీకి జిఎస్‌టికి సంబంధించి విజ్ఞప్తులు వచ్చాయి. కుటుంబానికి కొంత రక్షణ కల్పించడానికి ఉద్దేశించిన జీవిత బీమా ప్రీమియంలపై పన్ను విధించకూడదని యూనియన్ గడ్కరీని కోరింది. అదేవిధంగా వైద్య బీమా ప్రీమియంపై 18శాతం జిఎస్‌టి సామాజికంగా అవసరమైన ఈ విభాగం వ్యాపార వృద్ధికి ప్రతిబంధకంగా ఉంటుందని వారు అన్నారు. దీంతో ఈ సమస్యలను ప్రస్తావిస్తూ, నితిన్ గడ్కరీ ఆర్థిక మంత్రికి లేఖ రాశారు. తనను కలిసిన యూనియన్ నాయకులు సీనియర్ సిటిజన్లకు ఇబ్బందికరంగా మారిన కొన్ని నిబంధనలను కూడా మార్చాలని కోరినట్లు ఆయన తెలిపారు. జీవిత, వైద్య బీమా ప్రీమియంపై జిఎస్‌టి చెల్లించడం సీనియర్ సిటిజన్లకు సవాలుతో కూడుకున్నదని, జీవిత బీమా ద్వారా సేవింగ్స్‌కు డిఫరెన్షియల్ ట్రీట్‌మెంట్, హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం కోసం ఐటి మినహాయింపును తిరిగి ప్రవేశపెట్టడంతో పాటు ప్రభుత్వ రంగ సాధారణ బీమా కంపెనీల ఏకీకరణ అంశాన్ని కూడా యూనియన్ లేవనెత్తిందని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. అయితే ఆరోగ్య బీమా ప్రీమియంలపై జిఎస్‌టిని పునఃపరిశీలించాలని నిర్మలా సీతారామన్‌ను అభ్యర్థించడం ఇదే మొదటిసారి కాదు. వ్యక్తిగత ఆరోగ్య పాలసీలపై జిఎస్‌టిని 18శాతం నుంచి 5శాతానికి తగ్గించాలని ఈ యేడాది జూన్‌లో కాన్ఫెడరేషన్ ఆఫ్ జనరల్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. కానీ తాజాగా ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఎలాంటి ఉపశమనం లభించ లేదు.



# మంగళం ఇన్‌ఫ్రా లిస్టింగ్ జోష్

**ముంబై, జులై 31:** దేశీయ స్టాక్‌మార్కెట్లో మంగళం ఇన్‌ఫ్రా అండ్ ఇంజినీరింగ్ కంపెనీ ఐపిఓ ఇన్వెస్టర్ల ఆదరణతో బంపర్ లిస్టింగ్ నమోదు చేసింది. వాస్తవానికి చిన్న కంపెనీ అయినప్పటికీ, మార్కెట్లో బుధవారం గొప్ప లిస్టింగ్ నమోదు చేసింది. మంగళం ఇన్‌ఫ్రా అండ్ ఇంజినీరింగ్ షేర్లు 90శాతం ప్రీమియంతో రూ.106.40 వద్ద జాబితా అయ్యాయి. వాస్తవానికి కంపెనీ షేర్లను ఇష్యూసమయంలో ఒక్కోటి రూ.56 వద్ద లిస్టింగ్ చేసింది. రిటైల్ ఇన్వెస్టర్లు దరఖాస్తు చేసుకునేందుకు జులై 24, 2024 నుంచి తెరుచుకున్న ఐపిఓ జులై 26 వరకు సబ్‌స్క్రిప్షన్ కోసం తెరిచి ఉంది. మంగళంఇన్‌ఫ్రా అండ్ ఇంజినీరింగ్ పబ్లిక్ ఇష్యూ ప్రస్తుత ఐపిఓ ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.27.62 కోట్లను విజయవంతంగా సమీకరించింది. లిస్టింగ్ తర్వాత కంపెనీ షేర్లు 5శాతం అప్పర్ సర్క్యూట్ తాకడంతో షేర్లు రూ.111.70 ధరను అందుకున్నాయి. దీంతో ఇన్వెస్టర్ల సొమ్ము తొలిరోజే రెండింతలు అయింది. వాస్తవానికి 2010లో స్థాపించబడిన కంపెనీ దేశంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్‌లను నిర్వహించడానికి కంపెనీ సహాయం చేస్తుంది. అలాగే కంపెనీ డిజైన్, ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, నిర్మాణం అండ్ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ సేవలను అందిస్తోంది. మంగళం ఇన్‌ఫ్రా అండ్ ఇంజినీరింగ్ ఐపిఓ మొత్తం 394.42 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఈ క్రమంలో



రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 371.72, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ విభాగంలో 756.73 సార్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారుల కోటా 163.04 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ప్రస్తుతం కంపెనీకి యోగేంద్ర కుమార్ సింగ్, అజయ్ వర్మ, నిషా సింగ్, సీమా వర్మ ప్రమోటర్లుగా కొనసాగుతున్నారు. కంపెనీ తాజా ఐపిఓ నుంచి సేకరించిన నిధులను వర్కింగ్ కేపిటల్ అవసరాలతో పాటు సాధారణ కార్పొరేట్ ప్రయోజనాలకు వినియోగించాలని నిర్ణయించింది.

# వివో వాటా విక్రయానికి బ్రేక్!

**ముంబై, జులై 31:** దేశీయంగా తన వాటాను టాటా గ్రూపునకు విక్రయించాలని భావించిన చైనా మొబైల్ తయారీ కంపెనీ వివో ఆశలపై ఆపిల్ నీళ్లు చల్లింది. వాటాలు కొనుగోలుకు టాటా గ్రూప్ సుముఖత వ్యక్తం చేసినప్పటికీ, ఆ సంస్థ వ్యాపార భాగస్వామి ఆపిల్ మాత్రం సానుకూలంగా లేదు. దీంతో ఈ డీల్ నిలిచిపోయిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. దేశీయ కార్యకలాపాలను టాటాలకు అప్పగించి ప్రభుత్వ ఒత్తిళ్ల నుంచి బయటపడదామని భావించిన వివోకు ఆశాభంగం ఎదురైంది. చాలా యేళ్లుగా దేశీయంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వివో, వీటిల్లో 51శాతం వాటాను టాటా గ్రూప్‌నకు విక్రయించాలని నిర్ణయించింది. తద్వారా తన కార్యకలాపాలకు దేశీ టచ్ ఇవ్వాలని భావించింది. ఇందులో భాగంగా టాటాగ్రూప్‌తో చర్చలు జరిపింది. ప్రస్తుతం ఐఫోన్లను తయారు చేస్తున్న టాటా గ్రూప్‌నకు ఆపిల్ వ్యాపార భాగస్వామిగా ఉంది. ఈ డీల్ పట్ల ఆ సంస్థ సానుకూలంగా లేకపోవడంతో టాటా గ్రూప్‌నకు తన ప్రయత్నాలను విరమించుకుందని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ ఓ కథనం వెలువడింది. స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో ఆపిల్‌కు వివో కూడా ఓ పోటీదారుగా ఉండడమే దీనికి కారణమని తెలుస్తోంది. ఇప్పటికైతే ఈ డీల్ ముందుకెళ్లే సూచనలేవీ కనిపించడం లేదని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. చైనా నుంచి వచ్చే పెట్టుబడులపై కేంద్రం నుంచి ఆంక్షలు ఉన్నాయి. భారత్‌లో కార్యకలాపాలు నిర్వహణలో నిర్వహించడంలో ఆ దేశ కంపెనీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. నియంత్రణ సంస్థల నుంచి విచారణల రూపంలో ఒత్తిళ్లు ఎదురవుతున్నాయి. దీంతో ఆయా కంపెనీలు దేశీయ సంస్థలకు తమ వాటాలను విక్రయించే యోచనలో ఉన్నాయి. తద్వారా 'మేకిన్ ఇండియా'లో భాగస్వామ్యం అవ్వడమే కాకుండా ఫండింగ్, వీసాలు పొందడమూ సులువు అవుతుంది. ఈ క్రమంలోనే ఎంజీ మోటార్ మాతృసంస్థ సియాక్ మోటార్ మెజారిటీ వాటాలను జెఎస్‌డబ్ల్యూ గ్రూపునకు విక్రయించాలని నిర్ణయించింది. వివో కూడా అదే తరహా ప్లాన్ చేసినప్పటికీ, ఆపిల్ రూపంలో బ్రేక్ పడింది. మరోవైపు తైవాన్‌కు చెందిన విస్ట్రన్ ఫ్యాక్టరీలను కొనుగోలు చేయడం ద్వారా దేశీయంగా ఐఫోన్ల తయారీతో పాటు ఆ ఫోన్లను విదేశాలకూ టాటా గ్రూప్ ఎగుమతి చేస్తోంది.



# శాంసంగ్ నికర లాభం 15% జంప్


**సియోల్, జులై 31:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వేగంగా దూసుకొస్తుండడమే కాదు, ఆయా కంపెనీలకు కాసుల వర్షం కురిపిస్తోంది. అమెరికా చిప్ తయారీ కంపెనీ అయిన ఎన్విడియా దీనివల్ల భారీగా లబ్ధిపొందగా, ఇప్పుడు శాంసంగ్ వంతు వచ్చింది. దక్షిణ కొరియాకు చెందిన ఈ ఎలక్ట్రానిక్ దిగ్గజం ఈ యేదాది రెండో త్రైమాసికంలో ఏకంగా 15 రెట్ల (1500శాతం) లాభాన్ని నమోదు చేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ అంతకంతకూ విస్తరిస్తున్న నేపథ్యంలో మెమొరీ చిప్‌లకు ఏర్పడిన డిమాండే ఇందుకు కారణం. స్మార్ట్‌ఫోన్ తయారీతో పాటు సెమీకండక్టర్ తయారీ దిగ్గజమైన శాంసంగ్ ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి 10.4 లక్షల కోట్ల వోన్ల (దక్షిణ కొరియా కరెన్సీ) ఆపరేటింగ్ లాభాలను ప్రకటించింది. అమెరికా కరెన్సీలో 7.5 బిలియన్ డాలర్లు, మన దేశీయ కరెన్సీ విలువ ప్రకారం సుమారు 62 వేల కోట్ల రూపాయలు అన్నమాట. ఇక కంపెనీ ఏకీకృత ఆదాయం



23శాతం వృద్ధితో 74 లక్షల కోట్ల వోన్లకు పెరిగి నట్లు కంపెనీ పేర్కొంది. అనుకూల మార్కెట్ పరిస్థితులు, ఓఎల్ఇడి ప్యానెల్స్ విక్రయాలు భారీ లాభాల ప్రకటనకు కారణమని శాంసంగ్ పేర్కొంది. దీంతోపాటు ఏఐ మీద పెట్టుబడులు పెరుగుతుండడంతో హై బ్యాండ్‌విడ్త్ మెమొరీ, సాలిడ్ స్టేట్ డ్రైవ్స్‌కు మంచి డిమాండ్ కూడా మెరుగైన త్రైమాసిక ఫలితాలకు కారణమని శాంసంగ్ తెలిపింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 31:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. మారుతి సుజుకి, భారతీఎయిర్‌టెల్ వంటి షేర్ల అండతో సరికొత్త గరిష్టాల వద్ద స్థిరపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలూ కలిసొచ్చాయి. బ్యాంకు ఆఫ్ జపాన్ వడ్డీరేట్లను పెంచగా, అమెరికా ఫెడ్ నిర్ణయాలు వెలువడనున్నాయి. సెన్సెక్స్ ఉదయం 81,655.90 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై రోజంతా లాభాల్లోనే కొనసాగింది.



ఇంట్రాడేలో 81,828. 04 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరిన సూచి చివరికి 285.94 పాయింట్లు పెరిగి 81,741.34 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 93.85 పాయింట్లు పుంజుకొని 24,951.15 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.76గా ఉంది.

ఎన్ఎస్ఇలో మారుతి సుజుకి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, ఏసియన్ పెయింట్స్, ఎన్‌టిపిసి, ఎస్‌బిఐ లైఫ్, హిండాల్కో, అదానీ పోర్ట్స్, భారతీఎయిర్‌టెల్, హీరోమోటార్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, అదానీ ఎంటర్‌ప్రైజెస్, బజాజ్ ఆటో, ఐటిసి, సిప్లా, సన్‌ఫార్మా, టెక్ మహీంద్రా, ఒఎన్‌జిసి, టాటా స్టీల్, బిపిసిఎల్ వంటి కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. బ్రిటానియా, డాక్టర్ రెడ్డీస్, అపోలో హాస్పిటల్స్, టాటా కన్జూమర్, రిలయన్స్ ఇండ స్ట్రీస్, గ్రాసిమ్‌ఇండియా, మహీంద్రాఅండ్‌మహీంద్రా, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌టిఐఎమ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, విప్రో, టైటాన్ కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి.


## ధర సవరింపు ప్రకటన

బీడీల ఉత్పత్తి వ్యయం గణనీయంగా పెరగడం కారణంగా 01-08-2024 నుండి బీడీల రేట్లు సవరించక తప్పలేదని ఇందుమూలముగా తెలియజేస్తున్నాము. ఈ క్రింది విధంగా ఉంటాయి.

| బ్యాగ్ రేటు (46,000 బీడీలు) (23 బీడీలు X 20 = 460) (460 X 100 = 46,000) | రూ.50,000/- | |
|---|---|---|
| పరిమాణం | 920 బీడీలు | 460 బీడీలు |
| టోకు అమ్మకం రేటు | రూ.900/-* | రూ.450/-* |
| చిల్లర రేటు | రూ.1,000/-* | రూ.500/-* |
| 23 బీడీల కట్ట రేటు | రూ.25/-* | |

*28% GST కలుపుకొని

మంగళూరు గణేష్ బీడీ వర్క్స్
ప్రధాన కార్యాలయం, వినోబా రోడ్, మైసూర్ - 570 005
ఫోన్: 0821-2420241, 2427172
ఇ-మెయిల్: customercare@mgbw501.com


Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.